




www.aksharamtelugudaily.com

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

గురువారం 15 ఆగస్టు 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 148 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


### జూడాల ఆందోళనలకు సీతక్క

## సంఘీభావం



## ఏపీతో కాదు.. నా పోటీ ప్రపంచంతో..

### సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 14 (అక్షరం న్యూస్)**
తన పోటీ ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలతో కాదని తన పోటీ ప్రపంచంతో అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఏపీలో ప్రభుత్వం మారగానే తెలంగాణకు ఆంధ్రప్రదేశ్ నుంచి పోటీ ఉంటుందని, హైదరాబాద్ నుంచి పెట్టుబడులు తరలిపోతున్నాయని మాట్లాడారని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అయితే తమ పోటీ. రాష్ట్రాలతో కాదని తన పోటీ ప్రపంచంతో అన్నారు.
హైదరాబాద్‌లోని కోకాపేటలో కాగ్నిజెంట్ సంస్థ కొత్త క్యాంపస్‌ను మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి వ్తులు మాట్లాడుతూతన వద్ద హైదరాబాద్ నగరమే ఉందన్నారు
తమ విదేశీ పర్యటన ద్వారా తెలంగాణకు రూ.31,500 కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. తాము పక్షం రోజుల పాటు అమెరికా, దక్షిణ కొరియాలలో పర్యటించామన్నారు.
.హైదరాబాద్ రెండో రింగ్ రోడ్డు ప్రాంతంలో మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌ను ఏర్పాటు చేస్తామని చెప్పారు. రీజినల్ రింగ్ రోడ్డు ద్వారా సెమీ అర్బన్ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు.
నిజాంలు హైదరాబాద్ నగరాన్ని నిర్మిస్తే, బ్రిటిషర్స్ కాలంలో సికింద్రాబాద్‌ను నిర్మించారన్నారు. 1992లో నేదురుపల్లి జనార్దన్ రెడ్డి ఐటీ సెక్టార్ కోసం పునాదిరాయి వేశారని, ఆ తర్వాత ఆ కార్యక్రమం ఆగిపోతే చంద్రబాబు వచ్చాక హైటెక్ సిటీని నిర్మించారన్నారు. హైటెక్ సిటీ నిర్మాణంతో హైదరాబాద్ నగరానికి పెద్ద ఎత్తున



### సుంకిశాల ఘటనలో సిజిఎం, జిఎంతో సహా

## పలువురు సస్పెండ్

**హైదరాబాద్, ఆగస్టు 14 (అక్షరం న్యూస్)**
సంకిశాలలో నిర్మాణంలో ఉన్న సేఫ్టీ వాల్ కూలిన ఘటనలో ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది.. ఈ ఘటనకు భాధ్యులైన వారిపై సస్పెండ్ వేటు వేసింది..ఇక ప్రాజెక్ట్ డైరెక్టర్ పై బదిలీ వేటు వేసింది.. ఈ మేరకు పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్ ఉత్వర్వులు జారీ చేశారు.. ఇది ఇలా ఉండగా ప్రమాదంపై దర్యాప్తు కోసం లమండలి ఉన్నత స్థాయి అధికారులతో కమిటిని ప్రభుత్వం ఏర్పాటు చేసింది.. నేడు ఆ కమిటీ రిపోర్ట్ ప్రభుత్వానికి సమర్పించింది.. విధులలో ఉన్న అధికారులు నిర్లక్ష్యం వహించడంతోనే ప్రమాదం జరిగిందని నివేదిక తేల్చింది.. దీంతో ప్రాజెక్టు డైరెక్టరు సుదర్శన్ పై బదిలీ వేటు వేసింది. ఆయననునాన్ ఫోకల్ పోస్టుకు బదిలీ చేశారు.. ఇక ప్రాజెక్టు కన్స్ట్రక్షన్ సర్కిల్ %-% 3 (సుంకిశాల) సీజీఎం కిరణ్ కుమార్, జీఎం మరియా రాజ్, డీజీఎం ప్రశాంత్, మేనేజర్ హరీష్ లు సస్పెండ్ చేసింది.. అలాగే నిర్మాణ సంస్థకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు దానం కిషోర్.



### కొత్తగా దరఖాస్తు చేసుకున్నవారికీ

## గృహజ్యోతి వర్తింపు

**-విద్యుత్ ఉత్పత్తికి అన్ని జాగ్రత్తలు తీసుకోండి -జెన్ కోలో టెక్నికల్ కమిటీ వేయండి**
**విద్యుత్ సమీక్షలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి**

**హైదరాబాద్, ఆగస్టు 14 (అక్షరం న్యూస్)**
విద్యుత్ ఉత్పత్తి విషయంలో ఎలాంటి సాంకేతిక సమస్య లు తలెత్తకుండా ఎప్పట ికప్పుడు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ శాఖ ఉన్నతాధికారులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్ర మార్క ఆదేశించారు. మహా త్మ జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో ట్రాన్స్ కో, జెన్ కో, ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీ ఎల్ ఆధ్వర్యంలో జరుగు తున్న అభివృద్ధి పనుల గురించి అధికారులతో ఉప ముఖ్యమంత్రి సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా జెన్ కో నిర్వహించే



## తెలంగాణలో కొత్త పంచాయతీలు

- -మున్సిపాల్టీగా ములుగు
- -రాష్ట్రంలో కొత్తగా 223 పంచాయతీల ఏర్పాటు
- -గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసిన ప్రభుత్వం
- -12,991కి చేరిన మొత్తం పంచాయతీల సంఖ్య
- -గత ప్రభుత్వంలోనే ప్రతిపాదనలు
- -అప్పట్లో బిల్లును ఆమోదించన గవర్నర్ తమిళిసై
- -ఆ తర్వాత వచ్చిన గవర్నర్ ఆమోదంతో ముందుకు
- -పంచాయతీల పెంపుపై జీవో జారీన రేవంత్ సర్కారు

**హైదరాబాద్, ఆగస్టు 14 (అక్షరం న్యూస్)**
రాష్ట్రంలో కొత్తగా 223 గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్ విడుదలైంది. కొత్త పంచాయతీల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిల్లాల అధికారులకు ఆదేశించింది. స్థానిక సంస్థల ఎన్నికలతోపాటు కొత్త పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించనున్నారు.
12,991కు చేరిన పంచాయతీల సంఖ్య
కొత్త పంచాయతీల ఏర్పాటుతో తెలంగాణలో పంచాయతీల సంఖ్య 12,991కు చేరింది. ఇప్పటి వరకు 12,769 గ్రామ పంచాయతీలు ఉండేవి. కొత్తగా 223 పంచాయతీలను ఏర్పాటు




## జ్వరాలపై అప్రమత్తంగా ఉండండి : సీఎస్



**హైదరాబాద్, ఆగస్టు 14 (అక్షరం న్యూస్)**
రాష్ట్రంలో ప్రబలుతున్న జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్లను ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతికుమారి ఆదేశించారు. సీజనల్ వ్యాధులు, స్వచ్ఛదనం-పచ్చదనం

### 8 నెలల్లో రూ.76 వేల కోట్ల

## పెట్టుబడులు

- -అమెరికా, కొరియా నుంచి రూ.36 వేల కోట్లు..
- -జనవరి పర్యటనలో రూ.40 వేల కోట్లు
- -రాష్ట్రానికి వచ్చేందుకు విదేశీ కంపెనీల ఆసక్తి
- -రికార్డుస్థాయిలో ఒప్పందాలు: సీఎంవో



## ప్రతి ఒక్కరూ జాతీయ జెండాను ఎగురవేయండి


### కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 14 (అక్షరం న్యూస్)**
ప్రధానమంత్రి నరేంద్రమోడీ పిలుపు మేరకు ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై మువ్వన్నెల జెండాను ఎగురవేయాలని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి కోరారు. 'హర్ ఘర్ తిరంగా'



### తెలంగాణ నుంచి రాజ్యసభకు

## అభిషేక్ మను సింఘ్వి



**హైదరాబాద్, ఆగస్టు 14 (అక్షరం న్యూస్)**
తెలంగాణ నుంచి రాజ్యసభకు కాంగ్రెస్ పార్టీ తరపున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి పోటీ చేయనున్నారు. ఈ మేరకు ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ అధికారికంగా ప్రకటించారు. ఇటీవల రాజీనామా చేసిన కే కేశవరావు స్థానంలో అభిషేక్ మను సింఘ్వికి అవకాశం కల్పిస్తూ కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకుంది.

## 8 నెలల్లో రూ.76 వేల కోట్ల
# పెట్టుబడులు

హైదరాబాద్, ఆగస్టు 14 (అక్షరం న్యూస్)

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎనిమిది నెలల్లో రూ.76,232 కోట్ల పెట్టుబడులను సాధించిందని ముఖ్యమంత్రి కార్యాలయం ప్రకటించింది. సీఎం రేవంత్ తాజాగా నిర్వహించిన అమెరికా పర్యటన ద్వారా రూ.31,502 కోట్లు, దక్షిణా కొరియా పర్యటన ద్వారా రూ.4,500 కోట్ల పెట్టుబడులు వచ్చాయని, మొత్తం 25 కంపెనీలతో ఒప్పందాలు చేసుకున్నారని పేర్కొంది. వీటి ఫలితంగా తెలంగాణలో వేలాది మంది యువతకు కొత్త ఉద్యోగాలు అందుబాటులోకి వస్తాయని సీఎంవో ఓ ప్రకటనలో తెలిపింది.

ఈ ఏడాది జనవరిలో దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక సంస్థ వార్షిక సదస్సులో పాల్గొనేందుకు వెళ్లిన సమయంలో సీఎం రేవంత్ రూ.40,232 కోట్ల పెట్టుబడులను సమీకరించారని పేర్కొంది. అధికారంలోకి వచ్చిన 8 నెలల్లోనే మొత్తం రూ.76,232 కోట్ల పెట్టుబడులను సాధించడం ఒక రికార్డు అని తెలిపింది. దక్షిణ కొరియాలో రెండు రోజుల పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ బృందం ఆటోమోటివ్, ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్, ఇంధన స్టోరేజీ, టెక్స్ టైల్ రంగాలపై దృష్టి సారించింది.

పెట్టుబడులకు ముందుకొచ్చే కంపెనీలకు ఇబ్బందులు ఎదురుకాకుండా సహకారం అందిస్తామని సీఎం భరోసా ఇచ్చారు. దీంతో అమెరికన్ కంపెనీల తరహాలోనే కొరియన్ కంపెనీల నుంచి మంచి స్పందన లభించింది. హ్యుందాయ్ మోటార్స్ తెలంగాణలో మెగా ఆటోమోటివ్ పరీక్షా కేంద్రం ఏర్పాటుకు ఒప్పందం చేసుకుంది. వరంగల్ మెగా టెక్స్‌టైల్ పార్క్‌లో పెట్టుబడులు పెట్టేందుకు యంగ్‌వన్ కంపెనీ ముందుకు వచ్చింది. తెలంగాణలో కాస్మటిక్ తయారీకి ఉన్న అవకాశాలను, సాధ్యాసాధ్యాలను అన్వేషించాలని కొరియన్ బ్యూటీ ఇండస్ట్రీ ట్రేడ్ అసోసియేషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానించింది.

ఫార్మా కంపెనీ డాంగ్‌బ్యాంగ్ రూ.200 కోట్లతో ఒక తయారీ కేంద్రాన్ని, జేఐ టెక్ కంపెనీ ఎల్ఈడీ మెటీరియల్ తయారీ ప్లాంట్‌తోపాటు ఆర్ అండ్ డీ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు రూ.వంద కోట్ల పెట్టుబడితో ముందుకు వచ్చింది. హైదరాబాద్‌లో ఈవీ ఛార్జింగ్ ఇన్ ఫ్రాని తయారుచేయడానికి సిద్ధంగా ఉన్నట్లు చావి అనే కంపెనీ తెలిపింది. ఎల్ఎస్ గ్రూప్, పోస్కో, ఎల్జీ, సామ్‌సంగ్, క్రాఫ్టన్, యూయూ ఫార్మా, జీఎస్ కాల్టెక్స్ కంపెనీల ప్రతినిధులతోనూ సీఎం బృందం చర్చలు జరిపింది. కొరియన్ స్పోర్ట్స్ యూనివర్సిటీ తరహాలో రాష్ట్రంలోనూ స్పోర్ట్స్ వర్సిటీని ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ భావిస్తున్నట్లు సీఎంవో వివరించింది.

## జూడాల ఆందోళనలకు సీతక్క
# సంఘీభావం

### మహిళల రక్షణ తమ బాధ్యత
### డాక్టర్ కు ప్రభుత్వం అండగా ఉంటుంది..

హైదరాబాద్, ఆగస్టు 14 (అక్షరం న్యూస్)

కోల్‌కతాలో జూనియర్ డాక్టర్ మీద హత్యాచార ఘటనపై తెలంగాణ మంత్రి సీతక్క స్పందించారు. ఇది చాలా దారుణమైన విషయమన్నారు. మహిళల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఇందుకోసం తమ ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. డాక్టర్లకు తమ ప్రభుత్వం అండగా నిలబడుతుందన్నారు. డ్రగ్స్ నియంత్రణకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

కోల్‌కతాలో జరిగిన హత్యాచార ఘటనను నిరసిస్తూ తెలంగాణవ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రులలో ఓపీలను నిలిపివేశారు. హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో వైద్యులు ఆసుపత్రి ఎదుట నిరసన తెలిపారు. అదే సమయంలో ఓ రోగిని పరామర్శించేందుకు మంత్రి సీతక్క అక్కడకు వచ్చారు. నిరసన తెలుపుతున్న డాక్టర్లకు ఆమె సంఘీభావం తెలిపారు. ఇటువంటి సంఘటను జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

రాష్ట్రవ్యాప్తంగా నిరసన

కోల్‌కతాలో డాక్టర్‌పై దారుణానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డాక్టర్లు, జూనియర్ డాక్టర్లు డిమాండ్ చేశారు. ఈ హత్యాచార ఘటనపై తెలంగాణవ్యాప్తంగా వైద్య సిబ్బంది నిరసన వ్యక్తం చేసింది. ఓపీ సేవలను నిలిపివేశారు. హైదరాబాద్‌లోని గాంధీ, కోఠి ఈఎన్టీ, నిమ్స్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది విధులను బహిష్కరించింది. నిందితులను కఠినంగా శిక్షించాలని%ా% బాధితురాలి కుటుంబానికి న్యాయం చేయాలని ప్లకార్డులు ప్రదర్శించారు.

# మరో బంగ్లాదేశ్ చేస్తారా..?

### పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ

కోల్ కతా: ప్రతిపక్షాలపై పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ఒంటికాలిపై లేశారు. ఆర్జీ కర్ ఆస్పత్రిలో ట్రైనీ డాక్టర్ మృతి అంశాన్ని రాజకీయం చేయడంపై ధ్వజమెత్తారు. సీపీఎం, బీజేపీ నేతలు చౌకబారు రాజకీయాలు చేస్తున్నాయని మండిపడ్డారు. బెంగాల్‌ను మరో బంగ్లాదేశ్‌లా మారుస్తారా ఏంటీ అని విరుచుకుపడ్డారు. నేను మీకో విషయం చెప్పదలుచుకున్నాను.. అధికారం కోసం నాకు అత్యాశ ఎంతమాత్రం లేదని తేల్చి చెప్పారు.

ఏం చేయలేదు..

'వైద్యురాలి మృతికి సంబంధించి తమ ప్రభుత్వం ఏ చర్యలు తీసుకోలేదు. ఆ రోజు రాత్రి కేసు ఎప్పటికప్పుడు పర్యవేక్షించా. కేసు గురించి నాకు పోలీస్ కమిషనర్ ఫోన్ చేసి వివరించారు. మృతురాలి తల్లిదండ్రులతో నేను మాట్లాడాను. తప్పు చేసిన వారికి శిక్ష పడుతుందని వారితో చెప్పా. నిందితుడిని ఉరితీస్తామని స్పష్టం చేశా. హత్య కేసులో మా ప్రభుత్వం ఇంకా ఏం చేయలేదు. మేం ఎలాంటి చర్యలు తీసుకోలేదు అని' మమతా బెనర్జీ స్పష్టం చేశారు.

రాత్రంతా ఫోన్ మాట్లాడా

'ఘటన జరిగిన రోజు రాత్రంతా కేసు గురించి అధికారులతో మాట్లాడా. మృతురాలి అంత్యక్రియలు జరిగే వరకు కేసు గురించి అధికారులు నాకు ఫోన్ చేశారు. మృతురాలి కుటుంబానికి పోలీసులు భద్రత కల్పించారు. 12 గంటల్లో నిందితుడిని అరెస్ట్ చేశారని వెల్లడించారు. త్వరగా నిందితుడిని పట్టుకోవడంతో కోల్ కతా పోలీసులను అభినందించా. సీసీటీవీ ఫుటేజీ పరిశీలించడం, డీఎన్ఏ సేకరించడం లాంటి కఠినమైన సవాళ్లను పోలీసులు ఎదుర్కొన్నారు. త్వరగా నిందితుడిని పట్టుకున్నారు. కేసు విషయంలో కోల్ కతా హైకోర్టు జోక్యం చేసుకుంది. కేసును సీబీఐకి బదిలీ చేయాలని హైకోర్టు ఆదేశించింది. దాంతో కేసును సీబీఐ అధికారులకు అప్పగిస్తున్నాం అని' మమతా బెనర్జీ స్పష్టం చేశారు.



ఫాస్ట్ ట్రాక్ కోర్టు

వైద్యురాలి ఘటనకు సంబంధించి ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేస్తామని మమతా బెనర్జీ వివరించారు. హత్యకు సంబంధించి నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు స్పష్టం చేశారు. ఆదివారం లోపు ఛార్జీ షీట్ దాఖలు చేయకుంటే కేసును సీబీఐ అధికారులకు అప్పగిస్తామని వెల్లడించారు. ఇంతలో హైకోర్టు జోక్యం చేసుకోవడంతో సీబీఐకి అప్పగిస్తున్నామని ప్రకటించారు.

# నేడు సీతారామ ఎత్తిపోతల గలగల

### ప్రారంభించనున్న సీఎం రేవంత్
### బీఆర్ఎస్ చిల్లర రాజకీయాలను పట్టించుకోబోం: తుమ్మల

ఖమ్మం, వైరా, ఆగస్టు 14 : ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గురువారం సీఎం రేవంత్ రెడ్డి పర్యటించనున్నారు. సీతారామ ఎత్తిపోతల పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన 3 పంప్‌హౌసలను ప్రారంభించనున్నారు. సీఎం రేవంత్ గురువారం ఉదయం 11:45 గంటలకు బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ములకలపల్లి మండలం పూసుగూడెం గ్రామానికి మధ్యాహ్నం 12–50గంటలకు చేరుకుంటారు. అక్కడ ఏర్పాటు చేసిన పంప్‌హౌస–2ను ప్రారంభించి.. గోదావరి జలాలను విడుదల చేస్తారు.


అనంతరం మధ్యాహ్నం 2–45 గంటలకు వైరా బయలుదేరుతారు. అక్కడ నిర్వహించే బహిరంగసభలో చివరి విడత రూ.2 లక్షల రైతు రుణమాఫీ నిధులను అర్హులైన రైతుల ఖాతాల్లో జమ చేస్తారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పూసుగూడెం, వైరా పర్యటన ఏర్పాట్లను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మి దినెలలు పూర్తికాకముందే రైతు రుణమాఫీ పూర్తి చేస్తున్నామన్నారు. కనీసం బిడ్డ పుట్టడానికైనా తొమ్మిదినెలల సమయం పడుతుందని, అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు కూడా కాకముందే బీఆర్ఎస్ నాయకులు చిల్లర రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ఇలాంటి చిల్లర రాజకీయాలను తాము పట్టించుకోబోమన్నారు.



శంషాబాద్ రూరల్ : అమెరికా, దక్షిణ కొరియా దేశాల్లో పర్యటించి తిరిగి రాష్ట్రానికి చేరుకున్న సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబులకు శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఘన స్వాగతం లభించింది. విదేశాలకు వెళ్లి వచ్చిన సీఎం రేవంత్‌కు ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు ప్రకాశ్ గౌడ్, మల్‌రెడ్డి రంగారెడ్డి, కాలె యాదయ్యల బుధవారం శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలు కప్పి స్వాగతం పలికారు. ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో ఉదయం 11 గంటలకు ఎయిర్‌పోర్టుకు చేరుకున్న రేవంత్.. అక్కడి నుంచి భారీ కాన్వాయ్‌లో వెళ్లారు.

## జమ్మూకశ్మీర్‌లో భద్రతా పరిస్థితులపై రాజ్‌నాథ్ కీలక సమావేశం

న్యూఢిల్లీ: కేంద్ర పాలిత ప్రాంతమైన జమ్మూకశ్మీర్ లో ఇటీవల కాలంలో పెరుగుతున్న ఉగ్రవాద సంబంధిత ఘటనలపై రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ బుధవారంనాడు కీలక సమావేశం ఏర్పాటు చేశారు. రక్షణ శాఖ కార్యదర్శి గిరిధర్ అరమనె, జాతీయ భద్రతా సలహాదారులు అజిత్ ధోవల్, ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, మిలటరీ ఆపరేషన్స్ డైరెక్టర్ జనరల్ లెఫ్టినెంట్ జనరల్ ప్రతీక్ శర్మ, భద్రతా సంస్థల అధిపతులు సౌత్ బ్లాక్‌లో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం జరుగనున్న తరుణంలో ఈ సమావేశం ప్రాధాన్యతను సంతరించుకుంది.



## ఈడీ కొత్త డైరెక్టర్‌గా రాహుల్ నవీన్

న్యూఢిల్లీ: ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కొత్త డైరెక్టర్‌గా రాహుల్ నవీన్ బుధవారం నియమితులయ్యారు. ఆయన నియామకాన్ని క్యాబినెట్ నియామకాల కమిటీ ధ్రువీకరించింది. పదవీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి రెండు సంవత్సరాల పాటు, లేదా తదుపరి ఉత్తర్వులు జారీ చేసే వరకూ ఈడీ డైరెక్టర్‌గా ఆయన కొనసాగుతారని తెలిపింది.

యూఎన్‌లో శాశ్వత ప్రతినిధిగా హరీశ్ పర్వతనేని నియామకం

ఏభై ఏడేళ్ల రాహుల్ నవీన్ 2019 నవంబర్‌లో ఈడీ స్పెషల్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. 1993 ఐఆర్ఎస్ ఆఫీసర్ బ్యాచ్‌కు చెందిన ఆయన గత ఏడాది సెప్టెంబర్‌లో ఈడీ యాక్టింగ్ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఇన్‌టర్మ్ ఈడీగా ఆయన హయాంలోనే వేర్వేరు మనీలాండరింగ్ కేసుల్లో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, జారా?ండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ అరెస్టయ్యారు. ఈడీ డైరెక్టర్‌గా సంజయ్ కుమార్ మిశ్రా పదవీకాలాన్ని తరచు పొడిగించడం సరికాదంటూ సుప్రీంకోర్టు అప్పట్లో స్పష్టం చేయడంతో రాహుల్ నవీన్‌ను ఈడీ యాక్టింగ్ చీఫ్‌గా కేంద్రం నియమించింది.



# ఏపీతో కాదు.. నా పోటీ ప్రపంచంతో..

పెట్టుబడులు వచ్చాయన్నారు. చంద్రబాబు, వైఎస్ సైబరాబాద్‌ను మూడో నగరంగా నిర్మించారన్నారు. ఈరోజు హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ మూడు నగరాలు ఉన్నాయన్నారు.

కులీకుతుబ్ షా మొదలు చంద్రబాబు వరకు ప్రతి ఒక్కరు హైదరాబాద్ నగర అభివృద్ధి విషయంలో రాజీపడలేదన్నారు. సిద్ధాంతపరంగా, రాజకీయంగా విభేదాలు, భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ హైదరాబాద్‌పై ఆ ప్రభావం పడకుండా చూశారన్నారు. అలాంటి విధానాలు కొనసాగించాలని తాము భావిస్తున్నామన్నారు.ఇప్పుడు అంతర్జాతీయ విమానాశ్రయానికి కూతవేటు దూరంలో తమ ప్రభుత్వం నాలుగో నగరాన్ని నిర్మించాలని నిర్ణయించిందన్నారు. అమెరికా, సౌత్ కొరియా సహా విదేశాలు పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నాయని, వాటికి ఈ నాలుగో నగరం వేదిక అవుతుందన్నారు. ఈ నగరం అభివృద్ధి చెందాలంటే అలాగే నిరుద్యోగ సమస్యకు పరిష్కారం కావాలంటే ప్రభుత్వం పారదర్శకంగా ఉండాలన్నారు.

దేశంలోనే అత్యధిక ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే కాగ్నిజెంట్ వంటి సంస్థలు ఉన్నాయన్నారు.తాము పక్క రాష్ట్రాలతో పోటీ పడే ఆలోచనను పక్కన పెట్టి ప్రపంచంతో పోటీ పడే విధానంతో ముందుకు సాగుతున్నామన్నారు. పక్క రాష్ట్రాలతో తమకు పోటీ లేదన్నారు. పక్క రాష్ట్రాల వద్ద హైదరాబాద్ వంటి నగరం లేదన్నారు. అన్నింటికంటే ఇక్కడున్న సానుకూల పరిస్థితులు ఎక్కడా లేవన్నారు. తమ వద్ద అన్ని మౌలిక సదుపాయాలు ఉన్నాయన్నారు.

## జ్వరాలపై అప్రమత్తంగా ఉండండి : సీఎస్

కార్యక్రమ ప్రగతిపై ఆమె జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. డెంగీ, చికున్‌గున్యా, ఇతర సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు కలెక్టర్లు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

కలెక్టర్లతోపాటు జిల్లాలోని ఇతర ఉన్నతాధికారులు హాస్టళ్లు, పాఠశాలల్లో ఆహార పదార్థాలు, పారిశు ద్ధ్యాన్ని తనిఖీ చేయాలని, అలాగే అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆస్పత్రులను సందర్శించి నాణ్యమైన వైద్య సేవలు అందేలా చూడాలని సూచించారు. ప్రైవేటు ఆస్పత్రుల్లో మందుల ధరలు, చికిత్సల చార్జీలపై నిఘా పెట్టాలని, ఈ నెల 5వ తేది నుంచి 9వ తేది వరకు నిర్వహించిన స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమంలో మిగిలిపోయిన ప్లాంటేషన్‌ను పూర్తి చేయాలని ఆదేశించారు.

## కొత్తగా దరఖాస్తు చేసుకున్నవారికీ
# గృహజ్యోతి వర్తింపు

విద్యుత్తు ఉత్పత్తి రంగ సంస్థల్లో ఏర్పడే సాంకేతిక సమస్యలను పరిష్కరించడానికి త్రిసభ్య కమిటీ వేయాలని సూచించారు. విద్యుత్ ఉత్పత్తి రంగ సంస్థల్లో ఏర్పడే సాంకేతిక సమస్యలను ఈ కమిటీ క్షేత్రస్థాయికి వెళ్లి అధ్యయనం చేసి పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి నివేదిక ఇవ్వాలని చెప్పారు. వారిచ్చిన నివేదిక ఆధారంగా జెన్ కో సీఎండీ నిర్ణయం తీసుకుని విద్యుత్తు ఉత్పత్తికి అంతరాయం రాకుండా చూడాల్సిందిగా ఆదేశించారు.

భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ యూనిట్ –1లో జనరేటర్ ట్రాన్స్ ఫార్మార్ మరమ్మతులు చేయాలా? %ా%లేక కొత్తది కొనుగోలు చేయాలా? అనే అంశాన్ని టెక్నికల్ కమిటీకి పరిశీలిస్తోందని అన్నారు. డిసెంబర్ 2023కు ముందు గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల అమలుకు సంబంధించి తప్పనిసరిగా ఈ ప్రభుత్వానికి నివేదించాలని ఈ సందర్భంగా అధికారులకు భట్టి విక్రమార్క ఆదేశాలు జారీ చేశారు. నిర్ణయాలను అమలు చేసే సమయంలో సీఎండీలు తప్పనిసరిగా ఎనర్జీ సెక్రెటరీని సంప్రదించాలని సూచించారు.

జల విద్యుత్ కేంద్రాల్లో సాంకేతిక సమస్యలు ఎదురైతే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, ఇందులో ఎలాంటి ఆలసత్వం వహించవద్దని ఉప ముఖ్యమంత్రి చెప్పారు. ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న గృహజ్యోతి పథకం గురించి ఆరా తీశారు. గృహజ్యోతి పథకానికి అర్హులై ఉండి గతంలో దరఖాస్తు చేసుకోని వారికి తిరిగి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించి గృహ జ్యోతి పథకాన్ని వారికి వర్తింపచేయాలని అధికారులను ఆదేశించారు. ఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో 227 సబ్ స్టేషన్ల నిర్మాణానికి ప్రక్రియ మొదలైందని చెప్పారు, అందులో 113 సబ్ స్టేషన్లకు స్థల సమస్య లేదని మిగతా వాటికి స్థలాలు కలెక్టర్లు కేటాయించాల్సి ఉందని చెప్పారు.

కాళేశ్వరం, ఇతర లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఎన్ని మెగావాట్ల విద్యుత్ ను ఉపయోగిస్తున్నారు? అందుకు ఎంత మేర ఖర్చు అవుతోందో మొత్తం వివరాలతో నివేదిక ఇవ్వాలని అధికారులకు స్పష్టంగా చెప్పారు.

ఈ సమస్య సమావేశంలో ఎనర్జీ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ అలీ, ఎన్పీడీసీఎల్ సిఎండి వరుణ్ రెడ్డి, ట్రాన్స్ కో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ నుంచి రాజ్యసభకు
# అభిషేక్ మను సింఘ్వి

రాజ్యసభలో ఖాళీ అయిన 12 స్థానాలకు ఉప ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన సంగతి తెలిసిందే. 9 రాష్ట్రాల్లో 12 స్థానాలకు సెప్టెంబర్ 3న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుంది. అదే రోజు సాయంత్రం 5 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. అస్సాం, బీహార్, హర్యానా, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్, త్రిపుర రాష్ట్రాల నుంచి 10 మంది సభ్యులు లోక్‌సభకు ఎన్నిక అయ్యారు. ఇక తెలంగాణ, ఒడిశా నుంచి ఒక్కొక్కరు తమ రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేయడంతో ఉప ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం సిద్ధమైంది. కే కేశవరావు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన తర్వాత తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే.

ఈ ఉప ఎన్నికలకు సంబంధించి ఆగస్టు 14న నోటిఫికేషన్ విడుదలైంది. నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ ఆగస్టు 21. అస్సాం, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, త్రిపుర రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులు ఈ నెల 26వ తేదీలోపు, బీహార్, హర్యానా, రాజస్థాన్, ఒడిశా తెలంగాణ రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులు 27వ తేదీలోపు నామినేషన్లను ఉపసంహరించుకోవచ్చు.

# తెలంగాణలో కొత్త పంచాయతీలు

చేశారు. అలాగే ఒక పంచాయతీని మున్సిపాల్టీగా ఏర్పాటు చేశారు. దీంతో పంచాయతీల సంఖ్య 12,991కు చేరింది.మున్సిపాలిటీగా ములుగు

ములుగు మేజర్ గ్రామ పంచాయతీని మున్సిపాల్టీగా అప్‌గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కొత్త పంచాయతీల ఏర్పాటుతోపాటు జిల్లా కేంద్రమైన ములుగును కూడా మున్సిపాల్టీగా ఏర్పాటు చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ఉత్తర్వుల్లో వివరాలున్నాయి.

గత ప్రభుత్వ హయాంలో

గత ప్రభుత్వ హయాంలో కొత్తగా 223 గ్రామ పంచాయతీలను చేయాలని ప్రతిపాదిస్తూ అసెంబ్లీ, మండలి బిల్లును ఆమోదించాయి. ఆ బిల్లును అప్పటి గవర్నర్ తమిళిసై పెండింగ్‌లో పెట్టారు. ఆ తర్వాత వచ్చిన గవర్నర్ ఈ బిల్లుకు ఆమోదం తెలపడంతో కొత్త పంచాయతీలపై రేవంత్ సర్కారు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది.

## ప్రతి ఒక్కరూ జాతీయ జెండాను ఎగురవేయండి

కార్యక్రమంలో భాగంగా.. నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ నేడు జరిగిన జాతీయ గీతాలాపన కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పాల్గొన్నారు. తమ ఇంటిపై మువ్వన్నెల జెండాను కేంద్ర మంత్రి ఎగురవేశారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు ప్రజలందరి భాగస్వామ్యంతో ఘనంగా జరుగుతున్నాయని కిషన్ రెడ్డి అన్నారు.75 ఏళ్ల స్వతంత్ర్య పండుగ సందర్భంగా 25 కోట్ల మంది భారతీయులు తమ ఇళ్లపై జాతీయ పతాకాన్ని ఎగురవేశారని, రేపటి స్వాతంత్ర్య దినోత్సవం వరకు ఈ స్ఫూర్తిని కొనసాగించడాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని ఆయన సూచించారు. స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థి సంఘాలు తిరంగా ర్యాలీలు నిర్వహించి.. ప్రజల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాలన్నారు. దేశ సమైక్యతను కాపాడుకునే ఈ ఉత్సవంలో ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పాలుపంచుకోవాలని కిషన్ రెడ్డి కోరారు.

# సంక్షోభంలో... దేశావలి వంట నూనెల సాగు!!

### ఆందోళన వ్యక్తం చేసిన నూనె ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు

జ్యోతి నగర్ ఆగస్టు 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

పోషకాలు అధికంగా ఉన్న దేశావలి వంటనూనెల సాగు దినదినం తగ్గుతున్నందున నువ్వులు, వేరుశనగ, ప్రొద్దుతిరుగుడు, ఆవాలు, అవిశలు ,కుసుమలు, కొబ్బరి కట్టెగానుగల నూనెలకు కొరత ఏర్పడిందని అంతేకాక దేశవాళీ వంటల నూనె సాగు సంక్షేమములో పడిందని తెలంగాణ రాష్ట్ర గాండ్ల కుల వృత్తి లోనే ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు జక్క మారుతి ఆందోళన వ్యక్తం చేశారు. మంచి నూనె అధిక ధరలతో అందుబాటులో లేనందున నాణ్యతలేని కల్తీ వంట నూనెలు అని తెలిసినప్పటికీ వీటినే అందరు వినియోగిస్తున్నారు. దీని వలన అనారోగ్యానికి గురి అవుతున్నారని తెలంగాణ రాష్ట్ర గాండ్ల కుల వృత్తి నూనె ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు జక్క మారుతి అన్నారు. ఈ సందర్భంగా ఆయన అక్షరంతో మాట్లాడుతూ పలు అంశాలు వెల్లడించారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందు చూపు లేక అవగాహన లోపాలతో దేశావలి వంటనూనెల సాగు విస్తీర్ణం పెంచడంలో ఆసక్తి కనబరచకపోవడం, పెరుగుతున్న జనాభా అవసరాలకు సరిపడే విధంగా వంట నూనెల పంటల విస్తీర్ణం పెరగలేదు కాగా తగ్గిపోతున్నవి.

వంటనూనెల దిగుమతులపై ఆధారపడి వలసి రావడంతో దేశావలి వంటనూనెలకు తీవ్ర కొరత ఏర్పడినందున దేశావలి వంటనూనెల సాగుకు అత్యధికంగా నిధులు కేటాయించాలని జక్కం మారుతి ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ  కోరారు.

లక్షలాది ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగుకు  కోట్లాది రూపాయల రాయితీలు ప్రకటించి రైతులను ఆయిల్ ఫామ్ పంటలు పండించుటకు మళ్లించడం వలన దేశావలి వంటనూనెలు పండించే రైతులు తగ్గిపోతున్నారు. గిట్టుబాటు ధర లేకున్నా  ఆరోగ్యకరమైన పోషకాలు అధికంగా ఉన్న దేశవాలి పంటలు నువ్వులు వేరుశనగ పొద్దు తిరుగుడు ఆవాలు కుసుమ పండించే రైతులు ఆయిల్ ఫామ్ పంటల సాగుకు ముందుకు వస్తున్నందున దేశావలి వంట నూనెల పంట తగ్గి నూనె ఉత్పత్తులకు తీవ్ర కొరత ఏర్పడి కుటీర పరిశ్రమ దారులు అయిన గాండ్ల కుల వృత్తిదారులే కాకుండా ఇతర సామాజిక వర్గాల వారు కూడా చిన్న మధ్య తరహా నూనె మిల్లుల తో నూనె తీసి జీవనాధారం పొందుతున్న వారిపై తీవ్ర ప్రభావం తొ మూతపడి జీవనోపాధి కోల్పోవడం జరుగుతున్నది అంతేకాకుండా నువ్వులు వేరుశనగ విత్తనాలతో తినుబండారాలైన లడ్డూలు చెక్కిలు తయారు చేసే పరిశ్రమ దారులు, వంటింటి కుటీర పరిశ్రమ తయారిదారులు వేలాది మంది జీవనోపాధి కోల్పోయి వీదిన పడనున్నారు . విదేశీ మారకద్రవ్యం తగ్గించుటకు ఆయిల్ ఫామ్ ఇక్కడి విత్తనాలు కావు ఇక్కడ మొలకేత్తవు అయినా  సాగుకు ప్రైవేట్ కంపెనీలకు అప్పగించడం వలన వంట నూనెల వ్యాపారం ప్రైవేట్ కంపెనీ చేతుల్లోకి వెళ్ళనున్నది



తెలంగాణ రాష్ట్రంలో నీటి సౌకర్యాలు అధికంగా ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగు చేయు రైతులకు ఎకరానికి సుమారు 5000 రూపాయల వరకు నాలుగు సంవత్సరాల పాటు రాయితీలను ప్రకటించింది. దశలవారీగా లక్షలాది ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు చేయుటకు సంకల్పించి ఇందుకోసం రాష్ట్ర బడ్జెట్లో వేల కోట్ల రూపాయల కేటాయించింది. సభలు సమావేశాల ద్వారా జిల్లా కలెక్టర్లు, వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ వారిచె వివరిగా ప్రచారం చేయిస్తూ రైతులను లాభాల ఆశలతో మునుముందుకు తోస్తున్నారు. ఈ మేరకు ఆయిల్ ఫామ్ ఉత్పత్తి చేయు 15 ప్రైవేట్ కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకొని వారికి నూనె ఉత్పత్తి చేయు పరిశ్రమల స్థాపనకు భూములను కూడా కేటాయించింది.

విదేశీ ఆయిల్ ఫామ్ నూనెల కన్నా పోషకాలు అధికంగా ఉన్న దేశావలివంట నూనెలు శ్రేష్టమైనవి.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆయిల్ ఫామ్ సాగు రైతులకు ఇస్తున్న రాయితీలను దేశావలి వంటనూనె సాగు రైతులకు కూడా ఇవ్వడం వలన వంటనూనెల సాగు పెరిగి  ఆరోగ్యకరమైన కట్టె గానుగ నూనెలు అందించే కుటీర పరిశ్రమ దారులు, తినుబండారాల పరిశ్రమ దారులు వీధిన పడకుండా ఆదుకోవాలని అధ్యక్షులు జక్కం మారుతి, వివిధ రైతు సంక్షేమ సంఘాల వారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ కు విజ్ఞప్తి చేశారు.

# భద్రాద్రి జిల్లాకు నీటి కేటాయింపులో మంత్రులు ద్రోహం....సరైంది కాదు

**సీతారామ ప్రాజెక్టుపై మాట్లాడేందుకు రైతు సంఘాలకు అవకాశం ఇవ్వాలి....**
**జిల్లాకు నీటి కేటాయింపు పై ముఖ్యమంత్రి స్పష్టమైన హామీ ఇవ్వాలి...**
**రైతు సంఘాల డిమాండ్...**
**జిల్లా రైతు సంఘాలతో చర్చలు జరపాలి..లేకుంటే మేమే ముఖ్యమంత్రి వద్దకు వస్తాం**
**విలేకరుల సమావేశంలో సంయుక్త కిసాన్ మోర్చా నాయకుల హెచ్చరిక.....**



భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ ఆగస్టు.14/ అక్షరం న్యూస్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్మిస్తున్న సీతారామ ప్రాజెక్టు ద్వారా ఈ జిల్లాకు రావాల్సిన నీటి వాటాను రేపు ముఖ్యమంత్రి స్పష్టమైన హామీ ప్రకటించాలని, ఎప్పటి వరకు నీరు అందించేది తెలియజేయాలని సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు డిమాండ్ చేసారు. ప్రాజెక్టుపై మాట్లాడటానికి రైతు సంఘాలకు అవకాశం ఇవ్వాలని లేనియెడల రైతు సంఘాల నాయకులే ముఖ్యమంత్రి దగ్గరకి వస్తారని సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు కాసాని ఐలయ్య, ముత్యాల విశ్వనాథం, జాటోత్ కృష్ణ ,నాగేశ్వరరావు, ఉక్లా నాయక్ , హెచ్చరించారు. బుధవారం స్థానిక మంచి కంటి భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 18,600 కోట్లతో నిర్మితమవుతున్న సీతారామ ప్రాజెక్టు ప్రభుత్వం చెప్పిన లెక్కల ప్రకారం 8,600 కోట్లు మాత్రమే ఇప్పటికి ఖర్చయ్యాయని, ఇంకా పదివేల కోట్లు ఖర్చు పెట్టాల్సిన అవసరం ఉందని, అటువంటి దశలో హడావుడిగా ప్రాజెక్టుని ప్రాంభించు కోవాల్సిన అవసరం ఏమి వచ్చిందని వారు ప్రశ్నించారు. నేడు ఉమ్మడి జిల్లా మంత్రులుగా ఉన్న తుమ్మల నాగేశ్వరరావు, బట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు తమ స్వార్ధ ప్రయోజనం కోసం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు రావాల్సిన నీటి వాటాలను పక్కనపెట్టి, గోదావరి నీటిని సాగర్ కు లింక్ చేసి తరలించటం ఈ జిల్లాని మోసం చేయడం కాదా అని వారు ప్రశ్నించారు. ఈ జిల్లా నుండి పుట్టి పెరిగిన రాజకీయంగా ఎదిగినా తుమ్మల నాగేశ్వరరావు ఈ జిల్లాకె ద్రోహం చేయడం సరైనది కాదని వారు హితవుపలికారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా నీరు ఇవ్వాలంటే సీతమ్మ సాగర్ పూర్తి కాకుండా ఇవ్వడం సాధ్యం కాదని , సీతమ్మ సాగర్ కూడా నిర్మాణదశలోనే  ఉందని అది పూర్తి కావడానికి కనీసం రెండు సంవత్సరాలు సమయం పడుతుందని, దీనితోపాటు 280 మెగావాట్ల విద్యుత్ తయ్యారి కూడా జరగాల్సి ఉందని, కరెంటుఉత్పత్తి కేంద్రం, సీతమ్మ సాగర్ నిర్మాణం పూర్తి కాకుండా, సీతారామ ప్రాజెక్టు నీళ్లు తరలించే అవకాశం లేదని, అటువంటి దశలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుని నేడు ప్రారంభించాల్సిన అవసరం ఏమి వచ్చిందని వారు ప్రశ్నించారు. ఈ జిల్లా నుండి ఎనిమిది మండలాల నుండి ప్రవహిస్తున్న ప్రధాన కెనాల్ కు మేజర్ సబ్ బ్రాంచ్ కెనాల్ ఏర్పాటు చేయాల్సిన లాకులు, తూములు ఏర్పాటు చేయలేదని, అలాంటప్పుడు ఈ జిల్లా కు నీరు ఎలా ఇస్తారని వారు అన్నారు. దీనిపై ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పాత డిజైన్ ను మార్చి ఈ జిల్లాకి తీవ్ర అన్యాయం చేశారని, పాత డిజైన్ ప్రకారం ఈ జిల్లాలో మూడున్నర లక్షల ఎకరాలు సాగునీటికి సేద్యంలోకి రావడానికి అవకాశం ఉందని ,అటువంటిది ప్రస్తుత డిజైన్ ప్రకారం కోల్పోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ జిల్లా అభివృద్ధికి , పాత డిజైన్ ని అమలు చేసి ,20 మండలాలకు సీతారామ ప్రాజెక్టు కెనాల్ ను అనుసంధానం చేసి నీరు అందించాలని వారు డిమాండ్ చేశారు. దీనిపై రేపు ముఖ్యమంత్రి రైతు సంఘాల నాయకులతో మాట్లాడాలని, జిల్లా అధికారులు మాట్లాడించాలని వారు డిమాండ్ చేశారు. ఒకవేళ ముఖ్యమంత్రి సమయం కేటాయించకపోతే ప్రారంభోత్సవం దగ్గరికి మేమే వచ్చి మాట్లాడుతామని తెలియజేశారు. ఆ సందర్భంగా ఎటువంటి ఘటన జరిగిన ప్రభుత్వమే బాధ్యత వహించాలని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు అన్నవరపు సత్యనారాయణ, చంద్రా నరేంద్ర కుమార్, చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్ ,పి సతీష్, రాంచందర్, చంద్రశేఖర్, మల్లికార్జునరావు, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి..

**అగ్రిగోల్డ్ ఆస్తులను వేలం వేసి బాధితులకు డబ్బులు చెల్లించాలి..**
**అగ్రిగోల్డ్ బాధితుల సంఘం వైరా నియోజకవర్గ ఇంచార్జి యర్రా బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గుడిమెట్ల రజిత.**





ఖమ్మం/ వైరా ఆగస్టు 14 (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్రంలోని అగ్రిగోల్డ్ ఆస్తులనువేలం వేసి బాధితులకు డబ్బులు చెల్లించి న్యాయం చేస్తామని ఎన్నికల సమయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని అగ్రిగోల్డ్ బాధితుల సంఘం వైరా నియోజకవర్గం ఇంచార్జి  యర్రా బాబు, తెలంగాణ అగ్రిగోల్డ్ బాధితుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గుడిమెట్ల రజిత డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో అగ్రిగోల్డ్ బాధితుల సంఘం వైరా అధ్యక్షులు యామాల గోపాలరావు  అధ్యక్షతన జరిగిన అగ్రిగోల్డ్ బాదితులు, ఏజెంట్ల సమావేశంలో యర్రా బాబు, గుడిమెట్ల రజిత మాట్లాడుతూ 1995లో ప్రారంభించబడిన అగ్రిగోల్డ్ కంపెనీలో డిపాజిట్ చేస్తే ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రంలో దాదాపు 5000 కోట్ల రూపాయిల డిపాజిట్లు వసూలు చేశారని అన్నారు. 2015లో డిపాజిట్ దారులకు డబ్బులు తిరిగి ఇవ్వావలసి వచ్చినప్పుడు అగ్రిగోల్డ్ మేనేజ్మెంట్ చేతులెత్తేసిందని, మేనేజ్మెంట్ ను అరెస్టు చేసి గత ప్రభుత్వాలు చేతులు దులుపుకున్నాయన్నారు. తమ కష్టార్జితాన్ని నష్టపోయామని, మోసపోయామని అనుకున్న కొంతమంది డిపాజిట్ దారులు ఆత్మహత్యలు చేసుకున్నారని, మరి కొంతమంది డిపాజిట్ దారులు వారిని చేర్పించిన ఏజెంట్ల ఇండ్ల మీద దాడులు చేసి కొట్టారని అన్నారు. డిపాజిట్ దారులు ఒత్తిడితో రాష్ట్ర ప్రభుత్వాలు అగ్రిగోల్డ్ ఆస్తులను జప్తు చేసి బాధితులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కానీ ఆచరణలో ఒక ఆంధ్రప్రదేశ్లో తప్ప ఎక్కడ డిపాజిట్ దారులకు డబ్బులు రాలేదు. తెలంగాణ రాష్ట్రంలో అగ్రిగోల్డ్ బాధితులు దాదాపు 5 లక్షల మంది ఉన్నారు. వారి మొత్తం డిపాజిట్లు 500 కోట్ల రూపాయల వరకు ఉంటాయి. తెలంగాణలో  అగ్రిగోల్డ్ ఆస్తులు 1000 కోట్లకు పైగా ఉన్నాయి. అగ్రిగోల్డ్ కంపెనీ మూతబడి తోమ్మిది సంవత్సరాలు గడిచినా సమస్య పరిష్కారం కాలేదు. ఎన్నికల సమయంలో అగ్రిగోల్డ్ బాధితులు రేవంత్ రెడ్డిని కలిసినప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మిట్టపల్లి రాఘవరావు, గారపాటి అశోక్, కోండా, ముత్యాల రాజు, కోండా రామకృష్ణ, దాసరి హారీష్, ఇజ్జగాని నాగేశ్వరరావు, వేణు, సైదులు, పద్మ, రాజు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి నియోజకవర్గ కన్వీనర్‌గా గోగుల రాఘవ ఏకగ్రీవంగా ఎన్నిక..

ఖమ్మం /తల్లాడ 14 ఆగస్టు  (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గం సమాచార హక్కు సంరక్షణ సమితి కన్వీనర్ గా గోగుల రాఘవ కు నియామక పత్రాన్ని అందించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ఆలస్యం విరన్. ఈ సందర్భంగా విరణ్ మాట్లాడుతూ మనదేశంలో విద్యా, వైద్యం ఉచితంగా ఇవ్వాలని, ఇన్ని ప్రభుత్వాలు మారినా సరే ఒక ప్రభుత్వం కూడా విద్య వైద్యం అనేది ఉచితంగా అందించే ప్రయత్నం చేయలేదు. విద్య ఉచితంగా రావడం వలన మన దేశంలో చదువుతున్న నిరుపేద కుటుంబాలలో పుట్టిన పిల్లలు ఉన్నత చదువులు చదివి ఒక స్థాయిలో ఉండగలరని, అదేవిధంగా వైద్యం ప్రతి ఒక్క కార్పొరేట్ ట్ హాస్పిటల్ లలో కూడా ఉచితంగా అందించడం వలన హాస్పటల్ కి సంబంధించిన మేనేజ్మెంట్ డబ్బు కోసం ఆలోచించదు, అందువలన ప్రతి ఒక్కరికి కూడా మెరుగైన వైద్యం అందించే దిశగా వారు ప్రయత్నం చేస్తారని ఆయన మాట్లాడారు. రాఘవ మాట్లాడుతూ నన్ను నమ్మి నాపై ఇంత పెద్ద బాధ్యత ఇచ్చిన నా యొక్క మిత్రుడు ఆలస్యం కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. జాతీయ అధ్యక్షులు వైద్యం వెంకటేశ్వర్లు, రాష్ట్ర అధ్యక్షులు బండమీది అంజయ్య, ఏపూరి సతీష్ కుమార్, గద్దల రమేష్, ఆర్ఎంపి సుభాని,  జిల్లా సెక్రటరీ కందుల నాగభూషణం, ఉమ్మడి ఖమ్మం జిల్లా జనరల్ సెక్రటరీ పూస శ్రీను, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్ రాంబాబు, సెక్రటరీ కృష్ణ,  ఐ ఎఫ్ ఎల్ కంపెనీ సుధాకర్, బి రమేష్ , మల్లికార్జున చారి, బి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ గీతాలాపన లో రామగుండం నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ శ్రేణులు





జ్యోతి నగర్ ఆగస్టు 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

స్థానిక అడ్డగుంటపల్లి అబ్దుల్ కలాం విగ్రహం వద్ద జాతీయ అధ్యక్షులు నడ్డా సూచన మేరకు రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు రామగుండం నియోజకవర్గంలోని  పార్టీ శ్రేణులు బుధవారం జాతీయ గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా భారతీయ జనతా పార్టీ ఎస్సి రాష్ట్ర అధ్యక్షులు  కొండేటి శ్రీధర్ ఎక్స్ ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయులను తలుచుకుంటూ జాతీయ జెండా చేత పట్టుకొని వారిని స్మరించుకుంటూ బావి భారత తరాలకు వారిని స్ఫూర్తి అందించాలని సంకల్పంతో అరగదీయంగానే కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి భారతీయుడు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రతి ఇంటిపైన జెండా ఎగరవేయాలని వారు సూచించారు60 సంవత్సరాలు పరిపాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం స్వాతంత్ర సమరయోధులను మర్చిపోయిందని వారి గుర్తులు లేకుండా చేసిందని భారతీయ జనతా పార్టీ వారిని స్మరించే కార్యక్రమం మొదలు పెట్టిందని ప్రతి భారతీయుడు వారి స్ఫూర్తికి అనుగుణంగా వారి అడుగుజాడల్లో నడుస్తూ ఈ దేశాన్ని ముందుకు తీసుకుపోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు సునీల్ రెడ్డి  భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివాజీ  మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సోమవారం లావణ్య అరుణ్ కుమార్ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు జక్కుల నరహరి, పెద్దపల్లి రవీందర్, సులువ లక్ష్మీ నరసయ్య, మూకిరి రాజు, మాదాసు సుధాకర్, పిడుగు కృష్ణ, సునీల్, సురేందర్, ఎత్తిరాజు సురేష్, అందే రాజ్ కుమార్, గోపగాని నవీన్ గౌడ్, మహేష్, సులువ పద్మ, డాక్టర్ లక్ష్మీవాని, కుమ్మస్వామి, జనగామ శివరాం, గుర్రం సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యాహక్కు చట్టంను పటిష్ఠంగా అమలు చేయాలి

**నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలోనే యూనిఫామ్స్, బుక్స్ అమ్ముతున్నారు...**
**దివ్యాంగులకు ఉచితంగా 25 శాతం సీట్లను కేటాయించాలి**
**బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి :యెర్రా కామేష్**



భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ ఆగస్టు.14/ అక్షరం న్యూస్

విద్యాహక్కు చట్టం-2009 ను పటిష్ఠంగా అమలు చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జరిగిన నియోజకవర్గ సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ విద్యను ఒక వ్యాపారంగా మార్చేస్తూ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలోనే యూనిఫామ్స్, బుక్స్ అమ్ముతున్నా,విచ్చల విడిగా ఫీజులు వసూలు చేస్తున్నా విద్యాశాఖ అదికారులు ప్రైవేట్ పాఠశాలల వారు ఇచ్చే మామూళ్లకు అలవాటు పడి చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఇది సరైంది కాదన్నారు. మార్పు కోసం అధికారంలోకి వచ్చామని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లాలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో విద్యాహక్కు చట్టం 2009ని పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. ప్రతీ ప్రైవేట్ పాఠశాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులకు ఉచితంగా 25 శాతం సీట్లను కేటాయించాలనే నిభందన ఉన్నపటికీ ఏ ఒక్క ప్రైవేట్ పాఠశాలలో ఈ చట్టాన్ని అమలు చేయడం లేదని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యాహక్కు చట్టం అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతీ మండలంలో పర్యటించి విద్యాహక్కు చట్టం కమిటీలు వేసి భవిష్యత్తులో పెద్దయెత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు, కాంపాటి నరేష్, మాలోత్ వీరు నాయక్, తడికమల్ల దిలీప్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# వైరా లో జరిగే రైతు సదస్సుసీఎం సభ ను విజయవంతం చేయాలి..

**వైరా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటా  మహిళలకు బొట్టుపెట్టి  ప్రచారం..**



ఖమ్మం/వైరా ఆగస్టు 14 (అక్షరంన్యూస్)

వైరా మండలం  రెబ్బవరం గ్రామంలో  వైరా లో జరిగే వ్యవసాయ రైతు సదస్సు సీఎం సభ ను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటా  మహిళలకు బొట్టుపెట్టి  ప్రచారం నిర్వహించారు. ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి, కిసాన్ కేత్ రాష్ట్ర కన్వీనర్ దాసరి డానియల్,  మండల కాంగ్రెస్ నాయకులు,  మాజీ సర్పంచ్ సాదం రామారావు, కళావతి, అంజయ్య, దాసు, ఆనందరావు, సిద్దు,గుత్తా రామారావు, రామకృష్ణ, గుత్త కొండలరావు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



# చిన్నారి కిడ్నీలో రాళ్ళను అరుదైన చికిత్స ద్వారా తొలగింపు

**జహీరాబాద్ ప్రాంతంలో జరిగిన అరుదైన చికిత్స**



**జహీరాబాద్ ఆగస్టు 14 (అక్షరం న్యూస్)**

సాధారణంగా కిడ్నీలో చిన్నపాటి రాళ్లు ఏర్పడితే మందుల ద్వారా చికిత్స చేసి తగిస్తారు.అదే పెద్ద సైజులో రాళ్లు ఏర్పడితే సర్జరీ చేయాల్సిందే.అయితే జహీరాబాద్ పట్టణానికి చెందిన 5ఏళ్ళ హేజెల్ అనే 5ఏళ్ళ చిన్నారి కిడ్నీలో రాళ్లు ఏర్పడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఏకంగా 9ఎంఎం సైజులో రాయి ఉండటం,ఆ రాయిని తొలగించాలంటే కిడ్నీని ఓపెన్ సర్జరీ చేసి ఆ రాయి ని తొలగించెందుకు పెద్ద ఆపరేషన్ చేయాల్సి ఉంటుంది.ఇది అరుదైన కేసు కావడం,5ఏళ్ళ చిన్నారికి కిడ్నీ ఓపెన్ సర్జరీ చేయడం కొంత కష్టమైన విషయం.ఈ పరిస్థితుల్లో జహీరాబాద్ పట్టణంలో ఇటీవల నెలకొల్పిన ఎస్ 3అస్పత్రిలో కిడ్నీ చికిత్స వైద్య నిపుణుల ఆధ్వర్యంలో లేజర్ చికిత్స ద్వారా చికిత్స చేసి కిడ్నీ లో రాళ్ళను చిన్న,చిన్న ముక్కలు గా పగులగొట్టి,పొడిగా మార్చి తొలగించారు.చిన్నారి కి ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా ఈ లేజర్ ఆపరేషన్ ను విజయవంతం గా పూర్తి చేయడం విశేషం. అయితే లేజర్ చికిత్స కొంత ఆర్థికంగా ఎక్కువ ఖర్చు అయినా, చికిత్స అనంతరం ఏలాంటి ఇన్ఫెక్షన్ లు,సైడ్ ఎఫెక్ట్ లు ఉండకపోవడం ప్రత్యేకమని ఆసుపత్రి వర్గాలు తెలిపారు.ప్రస్తుతం ఆ చిన్నారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉండి,అస్పత్రి లో చికిత్స ను అందిస్తున్నామని,చికిత్స నిర్వహించిన 24గంటల్లోనే డిశ్చార్జ్ చేస్తామని వారు తెలిపారు.ఇక జహీరాబాద్ పట్టణంలోనే,హైదరాబాద్ లాంటి మహా నగరాల్లో అత్యంత వ్యయం తో ఆయా రోగాలకు అందించే సూపర్ స్పెషలిటీ చికిత్స లను,తమ అస్పత్రిలోనే అందరికి అందుబాటులో ఉండే విధంగా అందిస్తున్నామని అస్పత్రి యాజమాన్యం డాక్టర్ రాజశేఖర్ షెడంకర్,డాక్టర్ సురేష్ వాగ్ మోరే,డాక్టర్ జోసెఫ్ స్టాలిన్ లు తెలిపారు.

# దోమల మందుకూ నిధుల్లేవ్?! ఇదేనా ప్రజా పాలన

**పారిశుధ్యం, డ్రైనేజీ నిర్వహణ లేదు**
**గ్రామాలన్నీ కంపుకొడుతున్నయ్?**
**జన జీవనం దినదిన గండంలా మారింది**
**మలేరియా, డెంగీ వ్యాధులు విజృంభిస్తున్నయ్**
**ఉపాధి హామీ, హెల్త్ మిషన్ ఫండ్స్ డైవర్ట్ చేశారు**
**ఆ ?2100 కోట్లు ఏమయ్యాయో చెప్పాలి**
**రేవంత్ సర్కారు తీరుపై కేటీఆర్ విమర్శలు**



కాంగ్రెస్ పాలనలో.. పల్లెలు, పట్టణాలు కంపు కొడుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఓవైపు తెలంగాణ పల్లెల్లో పాలన పూర్తిగా పడకేసింది.. మరోవైపు పట్టణాల్లో పరిస్థితి అధ్వానం మారింది.. ప్రజా పాలన అంటే ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటమేనా? అని కాంగ్రెస్ ప్రభుత్వం తీరును ప్రశ్నించారు.

ఫండ్స్ లేక సంక్షోభంలో పంచాయతీలు..

అటు కేంద్రం నుంచి, ఇటు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు నిలిచిపోవడంతో పంచాయతీలు తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయని కేటీఆర్ అన్నారు. పాత పనులకు ఎనిమిది నెలలైనా బిల్లులు చెల్లించకపోవడంతో అప్పుల ఊబిలో కూరుకుపోయిన తాజా మాజీ సర్పంచ్‌ల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు. పారిశుధ్యం, డ్రైనేజీ నిర్వహణ అధ్వానంగా మారడంతో.. పల్లెల్లో ప్రజల జీవనం దినదిన గండంలా మారిందన్నారు. దోమల మందుకు కూడా నిధులు లేకపోవడంతో పంచాయతీల్లో డెంగీ, మలేరియా వంటి వ్యాధులు విజృంభిస్తున్నాయని పేర్కొన్నారు. పంచాయతీలకు నిధులివ్వకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటమేనా.. మీ ప్రజాపాలన అంటే?? అని కేటీఆర్ నిలదీశారు.

1800 మాజీ సర్పంచ్‌లపై నిర్బంధాలు.. అక్రమ అరెస్టులు

నాడు.. బీఆర్ఎస్ పాలనలో ప్రతి నెలా పంచాయితీలకు టంచన్‌గా ?275 కోట్లు విడుదల చేశామని, నేడు.. పెండింగ్ బిల్లులు చెల్లించాలని అడిగిన పాపానికి 1800 మంది మాజీ సర్పంచ్‌లపై నిర్బంధాలు.. అక్రమ అరెస్టులు చేశారని కేటీఆర్? మండిపడ్డారు. 15వ ఆర్థిక సంఘం నుంచి అందిన ?500 కోట్ల నిధులను గ్రామపంచాయతీలకు ఇంకెప్పుడు ఇస్తారని నిలదీశారు. ఉపాధి హామీ పథకం, హెల్త్ మిషన్ నుంచి వచ్చిన ?2100 కోట్ల కేంద్ర నిధులను ఎందుకు దారి మళ్లించారన్నారు. 12,769 పంచాయితీల్లో పేరుకుపోయిన విద్యుత్ బకాయిలే ?4305 కోట్లుగా ఉంటాయని అంచనా ఉందన్నారు. మరి వాటి పరిస్థితి ఏంటని కేటీఆర్ ప్రశ్నించారు.

## ఇక రాజ్యసభ ఎన్నికలకు నామినేషన్ లు షురూ

**21 వరకు నామినేషన్లు స్వీకరణ కెకె రాజీనామాతో ఉప ఎన్నిక సెప్టెంబర్ మూడున పోలింగ్**




తెలంగాణ నుంచి రాజ్యసభ ఒకే ఒక స్థానానికి జరగనున్న ఉప ఎన్నికకు నేడు నోటిఫికేషన్ విడుదల చేసింది కేంద్ర ఎన్నికల సంఘం. దీంతో నేటి నుంచి ఈ నెల 21 వరకు నామినేషన్లను స్వీకరిస్తారు. బీఆర్ఎస్ సభ్యుడు కే కేశవరావు రాజీనామాతో ఏర్పడిన ఖాళీ ఏర్పడింది. ఈ స్థానానికి ఎన్నికయ్యే వారు 2026 ఏప్రిల్ 9 వరకు కొనసాగనున్నట్టు కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన షెడ్యూల్ పేర్కొన్నది. పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాను ఆగస్టు 27న ప్రకటిస్తారు. ఒకవేళ ఎన్నిక అవసరమైతే.. సెప్టెంబర్ 3న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనున్నది. సాయంత్రం 5 గంటల నుంచి ఓట్లను లెక్కిస్తారు.

# జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ఆగస్టు 14 (అక్షరం న్యూస్)**

నాగర్ కర్నూల్ లోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో గురువారం జరగనున్న స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లను కలెక్టర్ బాదావత్ సంతోష్ బుధవారం పరిశీలించారు. సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజాప్రతినిధులు, వివిధ వర్గాల ప్రజలకు, మీడియాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సీట్ల కేటాయింపుతోపాటు వేడుకలను తిలకించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జెండా ఆవిష్కరణతోపాటు ముఖ్యఅతిథి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించే ఏర్పాట్లను పరిశీలించి, చర్చించారు.

శకటాల ప్రదర్శన, స్టాల్స్ ఏర్పాటుకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవానికి అన్ని ఏర్పాట్లు బుధవారం సాయంత్రంలోగా పూర్తి చేయనున్నట్లు తెలిపారు 78వ భారత స్వాతంత్ర్య దినోత్సవము, పోలీస్ పరేడ్ మైదానం లో వేడుకలు, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవవందనం స్వీకరించనున్న, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా 78 వ స్వాతంత్ర్య దినోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు అందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేసామని జిల్లా కలెక్టర్ బాదావాత్ సంతోష్ తెలిపారు. ఈనెల 15న స్వాతంత్ర దినోత్సవ సంబరాలను పోలీస్ పరేడ్ మైదానం, పతాక ఆవిష్కరణ వందన స్వీకార కార్యక్రమము ఘనంగా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవమైన గురువారం కలెక్టరేట్లో ఉదయం నుంచి వేడుకలు ప్రారంభమవుతాయని తెలిపారు.ఈ సందర్భంగా ఉదయం 9-45 కు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, ఆగమనము, 9-50 కు జిల్లా కలెక్టర్ ఆగమనం అనంతరం 9-55 కు జి. చిన్నారెడ్డి ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు ముఖ్య అతిథి ఆగమనము, ఈ కార్యక్రమానికి 10 గంటలకు ముఖ్య అతిథి గారిచే జాతీయ పతాకావిష్కరణ, 10-05 కు పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరిస్తారని , 10-15 కు ముఖ్య అతిథి సందేశం ఉంటుందని కలెక్టర్ బాదావాత్ సంతోష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా. ఉదయం 10-45 కు జిల్లాలోని ఆయా పాఠశాలల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారని కలెక్టర్ తెలిపారు.11-05 కు శకటాల ప్రదర్శన,



11-20 కు స్వాతంత్ర్య సమరయోధులకు సన్మానము, 11-25 కు స్టాల్స్ సందర్శన, అనంతరం 11-40 కు జిల్లా వ్యాప్తంగా ఆయా శాఖల్లో ప్రతిభ చూపిన అధికారులు, సిబ్బందికి అవార్డుల ప్రధానోత్సవం చేసిన తర్వాత 12-30 కు వందన సమర్పణ ఉంటుందని కలెక్టర్ బాదావాత్ సంతోష్ వివరించారు. జిల్లా పోలీస్ పరేడ్ మైదానం లో అలాగే ప్రముఖులు, వీఐపీలు, స్వాతంత్ర్య సమరయోధులు, వారి కుటుంబాలు పాల్గొంటారు అని కలెక్టర్ తెలిపారు .కలెక్టర్ వెంట నాగర్ కర్నూల్ ఆర్డిఓ , తాహసిల్దార్ తదితరులు ఉన్నారు.

# సీజనల్ వ్యాధులు స్వచ్ఛదనం - పచ్చదనం పురోగతిపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సి. ఎస్. శాంతి కుమారి

**-వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులు**
**-జిల్లాలో సీజనల్ వ్యాధులు డెంగ్యూ చికెన్ గున్యా ప్రబలకుండా జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉన్నాం**
**- జిల్లా కలెక్టర్ బాదావాత్ సంతోష్**



**నాగర్‌కర్నూల్ ఆగస్టు 14 (అక్షరం న్యూస్)**

బుధవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి జిల్లాల కలెక్టర్లతో ఆరోగ్యం - సీజనల్ వ్యాధులు- సంసిద్ధత, హాస్టల్స్ , రెసిడెన్షియల్ స్కూల్స్ పరిస్థితులు,స్వచ్ఛదనం - పచ్చదనం పురోగతి లపై వీడియో కాన్ఫరెన్స్ సమావేశ నిర్వహించారు. నాగర్ కర్నూల్ నుంచి ఆయా శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా స్వచ్ఛదానం - పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వర్తించిన జిల్లాల కలెక్టర్లు, అధికారులను ఆమె అభినందించారు.జిల్లాలో సీజన్ వ్యాధుల పట్ల జిల్లాలో ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సంక్షేమ హాస్టళ్లు, పాఠశాలల్లో పారిశుధ్యం ముఖ్యమని, కిచెన్, టాయిలెట్స్ పరిశుభ్రంగా ఉండాలని, నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, డెంగీ, మలేరియా, అతిసారా వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. పీహెచ్‌సీ డాక్టర్లు, ఆశా, ఎఎన్ఎం, సిబ్బంది క్షేత్రస్థాయిలో క్రియాశీలకంగా ఉండాలని, ఆరోగ్య కేంద్రాల్లో మందులు అందుబాటులో ఉండాలన్నారు. జిల్లాల కలెక్టర్లు ప్రతిరోజు క్షేత్రస్థాయిలో పాఠశాలలు, ప్రభుత్వ ఆసుపత్రులను తనిఖీ చేసి వసతులను మెరుగుపరచాలని సూచించారు.

వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వర్తించామని తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రులు, స్కూళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలలను అదనపు కలెక్టర్ తో కలిసి రోజు పర్యవేక్షణ చేస్తున్నామని, విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించేందుకు తగిన ఆదేశాలు జారీ చేశామన్నారు.జిల్లాలో స్వచ్ఛదనం పచ్చదనం ద్వారా మొక్కలు పెంపకంతో పాటు ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేస్తూ ప్రభుత్వ ఆదేశాలు, సూచించిన విధంగా జిల్లాలో అన్ని రకాల చర్యలు తీసుకుంటామని వీడియో కాన్ఫరెన్స్లో కలెక్టర్ బాదావత్ సంతోష్ వివరించారు. పేద విద్యార్థుల కోసం ఏర్పాటైన రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో, అధికారులు పూర్తిగా ద్రుష్టి సారించాము,విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా అధికారులతో రోజు సమీక్షిస్తున్నామని తెలిపినారు.విద్యశాఖ అధికారులు గురుకుల హాస్టళ్లను బాధ్యతగా సందర్శించి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలని ఆదేశించామన్నారు. అన్ని గురుకులాల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేందుకు స్థానిక నిధులతో ప్లాంటేషన్ పనులను పూర్తిచేయాలని ఆదేశించినట్లు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, కి జిల్లా కలెక్టర్ వివరించినారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ అధికారులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి జిల్లా స్థాయి అధికారి హాస్టల్, పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలను విధిగా తనిఖీ చేసి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి పాఠశాలలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు చేపట్టాలని ముఖ్యంగా దోమలు రాకుండా జాగ్రత్తలు చేపట్టేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలకు రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థుల కలిగించే బియ్యాన్ని నాణ్యత ప్రమాణాలు పెంచి నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేసేలా సివిల్ సప్లై అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని అదనపు కలెక్టర్ కు సూచించారు. ప్రతి ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులను తనిఖీ చేసి సీజన్లో వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ మెరుగైన చికిత్సను అందించేలా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు.. అంటూ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలని వైరల్ ఫీవర్, డెంగు, మలేరియా లాంటివి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. గురుకుల పాఠశాలలో కళాశాలలో సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించాలన్నారు. సీజనల్ వ్యాధుల పరీక్షల ఫలితాలు త్వరగా అందించాలన్నారు. నాగర్ కర్నూల్ నుండి వీడియో కాన్ఫరెన్స్లో అదనపు కలెక్టర్ సీతారామారావు, జిల్లా అటవిశాఖ అధికారి రోహిత్ గోపిడి, డిఎంహెచ్ఓ స్వరాజ్యలక్ష్మి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు పెట్టుకొని అంకిత భావంతో చదవాలి.





## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి.

**వనపర్తి ఆగస్టు 14 (అక్షరం న్యూస్)**

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు పెట్టుకొని అంకిత భావంతో చదవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. బుధవారం ఉదయం చిట్యాల వద్ద ఉన్న పి.జి కళాశాలలో నిర్వహిస్తున్న జె.ఎన్.టి.యు అనుబంధ ఇంజనీరింగ్ కళాశాలను, మర్రికుంటలోని కస్తూర్బాగాంధి బాలికల విద్యాలయాన్ని సందర్శించారు. ఇంజనీరింగ్ కళాశాల తరగతి గదులు, లైబ్రరీ, ఇతర సౌకర్యాలు పరిశీలించారు. ఇంజనీరింగ్ కళాశాల తరగతి గదుల నిర్మాణ పనులు, వసతి గృహ టెండర్ ఆగిపోవడానికి గల కారణాలను కళాశాల ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు. పూర్తి వివరాలతో నివేదిక ఇవ్వాలని, జిల్లా యంత్రాంగం తరపున అన్ని సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు.

**ఇంటర్మీడియట్ ఎంపీసీ విద్యార్థులకు గణితం బోధించిన జిల్లా కలక్టర్**

కస్తూర్బా గాంధి బాలికల విద్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడారు. వసతులు ఎలా ఉన్నాయి? ఉపాధ్యాయులు సమయానికి వస్తున్నారా? భోజనం ఎలా ఉంటుంది మెనూ తెలుసా మీకు, గుడ్లు, మాసం ఎప్పుడెప్పుడు పెడతారు తదితర విషయాలను విద్యార్థుల వద్ద కూపి లాగారు. వసతులు బాగున్నాయి, భోజనం సైతం బాగుంది అని విద్యార్థులు సమాధానం చెప్పారు. అనంతరం ఇంటర్మీడియట్ ఎంపీసీ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు బోర్డు పై లెక్క వేసి పరిష్కరించాల్సిందిగా కోరారు. ఒక అమ్మాయి సమస్యను పరిష్కరించడం తో కలెక్టర్ అభినందించారు. నోట్ పుస్తకాలు బహుకరించారు. అనంతరం కలెక్టర్ గణితంలో కొన్ని లెక్కలు సులువుగా ఎలా పరిష్కరించాలో బోధించారు. అనంతరం ఆహార సరకులు వాటి నాణ్యతను పరిశీలించారు. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎన్.వి.ఎస్. రాజు, జి.సి. డి. ఈ. ఒ శుభలక్ష్మి, కస్తూర్బా గాంధీ ఎస్. ఒ. రోహిత, బి.సి.సంక్షేమ శాఖ అధికారి సుబ్బా రెడ్డి, అధ్యాపకులు తదితరులు కలక్టర్ వెంట ఉన్నారు.

# ఇక డైరెక్ట్ గా గోవాకు రైలు

**సికింద్రాబాద్ నుంచి వారానికి రెండు సార్లు**
**అందుబాటు ధరలో టిక్కెట్**

తెలుగు రాష్ట్రాల నుంచి గోవాకు వెళ్లాలనుకొనే వారికి రైల్వే శాఖ శుభవార్త చెప్పింది. సికింద్రాబాద్ నుంచి నేరుగా గోవాకు వెళ్లేలా సికింద్రాబాద్ వాస్కోడిగామా రైలు సర్వీసు వారం రోజుల్లో అందుబాటులోకి రానుంది. ఈ విషయాన్ని దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. ఇప్పటివరకు సికింద్రాబాద్ స్టేషన్ నుంచి వీక్లీ సర్వీసు, కాచిగూడ నుంచి సాధారణ, ఏసీ, స్లీపర్ సర్వీసు గుంతకల్ వద్ద గోవా రైలుతో అనుసంధానంతో కొనసాగుతున్నాయి. అయితే, గోవాకు నేరుగా రైలు సర్వీసు కేటాయించాలని పలువురు రైల్వే శాఖను కోరారు.

దీంతో, వచ్చే వారం నుంచి సికింద్రాబాద్ నుంచి గోవాకు రైలు అందుబాటులోకి రానుంది. ప్రతి ఏటా దాదాపు గోవాను సందర్శిస్తున్న 80 లక్షల మందిలో 20 శాతం తెలుగు రాష్ట్రాల నుంచే వెళ్తున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని బుధ, శుక్ర వారాల్లో సికింద్రాబాద్ నుంచి వాస్కోడిగామకు, గురు, శనివారాల్లో గోవా నుంచి సికింద్రాబాద్‌కు సర్వీసులను అందుబాటులోకి తెస్తున్నారు. రైలు ప్రయాణ సమాయాలతో పాటుగా స్టేషన్లు, టికెట్ ధరల పైన అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఒకటి, రెండు రోజుల్లోనే అధికారికంగా వీటి పైన ప్రకటన చేస్తామని దక్షిణ మధ్య రైల్వే అధికారులు వెల్లడించారు.



## ప్రజా సమస్యల పై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఆగస్టు 14/ అక్షరం న్యూస్ : ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అశోక్ నగర్ కొత్త కాలనీ నుంచి ప్రజలు తమ సమస్యలు పై ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ని కలిసి వారి సమస్యలను తెలిపారు.

గోదావరి పట్టి తగ్గిన తర్వాత బ్లీచింగ్ చేయలేదు మరియు విపరీతమైన దోమలు, విషపురుగులు తిరుగుతున్నాయని ఎమ్మెల్యే కి తెలుపగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారు సంబంధిత అధికారులతో మాట్లాడి ఇమీడియట్లీగా అక్కడ బ్లీచింగ్ చెల్లి,దోమల మందు స్ప్రే చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు కొండిశెట్టి కృష్ణమూర్తి, రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్, రత్నం రజనీకాంత్, అరికెల తిరుపతిరావు, నర్రా రాము, భీమవరపు వెంకటరెడ్డి, చెగొండి శ్రీనివాస్, యూత్ నాయకులు గాడి విజయ్, ఆకుల వెంకట్, పుల్లగిరి నాగేంద్ర, దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు...

## కోయ భాష పరిరక్షణకు అందరూ సహకరించాలి



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఆగస్టు 14 /అక్షర్సన్ న్యూస్ : కోయ భాషా పరిరక్షణ కోసం మరియు నేటితరం గిరిజన యువతి యువకులకు, రాబోయే తరానికి కోయ భాష యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడానికి కోయ భాషా ప్రణాళిక కార్యాచరణ శిక్షణ కార్యక్రమానికి ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ని ఆహ్వానించారు ఇండి జీనేస్ , కల్చర్ అండ్ ఎడ్యుకేషన్ డెవలప్మెంట్ ఆర్గనైజర్ కమిటీ సభ్యులు రాజేంద్ర కుమార్ అన్నారు. బుధవారం నాడు ఐటీడీఏ కార్యాలయం ఆవరణలో ఐ టి డి ఏ పి ఓ కు గిరిజన సాంప్రదాయ ప్రకారము ఆహ్వాన పత్రికను అందించిన అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ నేటి తరానికి మరియు రాబోయే తరం గిరిజన యువతి యువకులకు మరియు పిల్లలకు సాంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, కోయ భాష యొక్క ప్రాముఖ్యత గురించి ఈనెల 18న బూర్గంపాడు మండలం కోయగూడెం గ్రామంలోని రైతు వేదిక నందు ఉదయం 10 గంటలకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినందున, ఇట్టి కార్యక్రమానికి ఐటీడీఏ పీవోను ఆహ్వానించామని కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇండి జీనేస్ కల్చర్ అండ్ ఎడ్యుకేషన్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ కమిటీ సభ్యులు శ్రీమతి తిరుపతమ్మ, రమాదేవి, కుమారి, భారతి తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ మండలాన్ని వెంటనే హెల్త్ ఎమర్జెన్సీగా ప్రకటించాలి ... మాచర్ల భారతి



ఖమ్మం/తల్లాడ ఆగస్టు 14 (అక్షరంన్యూస్)

తల్లాడ స్థానిక సీపీఎం ఆఫీసులో సేలం పకీరమ్మ అధ్యక్షతన పార్టీ మండల కమిటీ సమావేశం జరిగింది ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు మాచర్ల భారతి మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాల్లో విష జ్వరాలు డెంగ్యూ చికెన్ గున్యా టైఫాయిడ్ జ్వరాలు ఎక్కువగా ఉన్నాయి... గవర్నమెంట్ హాస్పిటల్ లో తగిన సిబ్బంది లేకపోవడం సరైన మందులు అందుబాటులో లేకపోవడం

రక్త పరీక్షల నిర్ధారించే ఆధునిక పరికరాలు అందుబాటులో లేకపోవడం పేదలు ప్రైవేటు వైద్యం చేయించుకోలేక అనేకమంది ఇబ్బందులు గ్రామాల్లో ప్రజాప్రతినిధుల పదవీకాలం ముగియడంతో పాలనా వ్యవస్థ కుంటుపడింది కాలనీ నివాసాల్లో మురుగునీరు నిలిచే ప్రాంతాల్లో ఈ వ్యాధులు ప్రబలుతున్నాయి... గ్రామపంచాయతీలో నిధులు లేని పేరుతో చెత్త సేకరణ ఆగిపోయింది. గడ్డి జాతి మొక్కలు ఎక్కువగా పెరిగి దోమలకు నివారణ మందులు స్ప్రే చేయకపోవడం మురికి కాలువలో పేరుకుపోయిన చెత్త తొలగించకపోవడం తదితర కారణాల వలన వ్యాధులు ఎక్కువయ్యాయని వెంటనే జిల్లా అధికారులు స్పందించి మండలంలోని అన్ని గ్రామాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మాదినేని రమేష్, మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు, సేలం సత్యనారాయణ రెడ్డి, నల్లమోతు మోహన్ రావు, షేక్ మస్తాన్, సత్తెనపల్లి నరేష్, కళ్యాణ కృష్ణయ్య, పులి కృష్ణయ్య,పాల్గొన్నారు.

## నేడు సీఎం సభకు తరలిరండి..



పాలేరు నియోజకవర్గ రైతుసోదరులకు మంత్రి పొంగులేటి పిలుపు..

ఖమ్మం/తల్లాడ ఆగస్టు 14 (అక్షరంన్యూస్)

ఖమ్మం : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు రుణమాఫీ కార్యక్రమంలో భాగంగా ఈనెల 15న రెండు లక్షల వరకు రుణం తీసుకున్న రైతు సోదరుల రుణమాఫీ ప్రక్రియ మొదలు కానుంది. వైరా నియోజకవర్గం వేదికగా జరిగే ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో సీఎం సభకు పాలేరు నియోజకవర్గానికి చెందిన రైతు సోదరులందరూ అధిక సంఖ్యలో తరలిరావాలని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. రైతు సోదరులతో పాటు నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని మంత్రి కోరారు.

## సమన్వయంతో పనిచేసి స్వతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఆగస్టు 14/ అక్షరం న్యూస్ : 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని భద్రాచలం ఐటీడీఏ కార్యాలయం ఆవరణలో నిర్వహించే వేడుకలను సంబంధిత అధికారులు వారికి అప్పగించిన పనులను ప్రత్యేక శ్రద్ధతో నిర్వహించి విజయవంతం అయ్యేలా చూడాలని ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం నాడు తన చాంబర్లో ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ ఆదేశాల మేరకు సంబంధిత యూనిట్ అధికారులతో కలిసి, ఈనెల 15న నిర్వహించే 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో చేయవలసిన పనుల గురించి ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం నడుస్తున్నందున జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి వచ్చే అధికారులకు, విద్యార్థినీ విద్యార్థులకు, ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏ అధికారికి ఎటువంటి బాధ్యతలు అప్పగించారో వారు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఎటువంటి పొరపాట్లు దొరలకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని అన్నారు. అతిథులను స్వాగతం పలికే దగ్గర నుండి కార్యక్రమం అయిపోయే వరకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా అతిధులకు, అధికారులకు విద్యార్థిని, విద్యార్థులకు కూర్చోవడానికి సరైన సీట్లు ఏర్పాటు చేయాలని, స్టేజ్ డెకరేషన్, మంచినీటి సౌకర్యం తో పాటు పత్రికా విలేకరులకు ప్రత్యేక మైన సీటింగ్ అరేంజ్మెంట్, అదేవిధంగా పరిసరాలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండే విధంగా వారికి అప్పగించిన పనులను సంబంధిత అధికారులు మీయొక్క సిబ్బందితో చేయించి, జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమం విజయవంతం అయ్యేలా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్, టి ఏ శ్రీనివాస్, అకౌంటెంట్ కరీం, మేనేజర్ ఆదినారాయణ, స్కౌట్ మాస్టర్ చలపతి, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నచ

## స్వతంత్ర దినోత్సవ వేడుకలలో విద్యార్థుల ప్రత్యేక నృత్య ప్రదర్శనలు



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ ఆగస్టు 14/ అక్షరం న్యూస్ : 78వ స్వాతంత్ర్య దినోత్సవం కార్యక్రమంలో భాగంగా ఈనెల 15వ తారీఖు నాడు ఉదయం ఐటిడిఏ కార్యాలయం నందు జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో వివిధ పాఠశాలల నుండి వచ్చిన గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు మార్చ్ ఫాస్ట్ రిహార్సల్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ అన్నారు. బుధవారం నాడు ఐటిడిఏ ఆవరణలో వివిధ పాఠశాల నుండి వచ్చిన 280 మంది గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు ఈనెల 15వ తారీఖు నాడు ఉదయం జాతీయ జెండా ఆవిష్కరణకు ముందు నిర్వహించవలసిన మార్చ్ ఫాస్ట్ కార్యక్రమం పై ఆమె విద్యార్థినీ విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు ఇస్తూ పిల్లల చేత వివిధ రకాల విన్యాసాలు చేయించారు. ముఖ్యంగా ఐటీడీఏ పీవో కి గౌరవ వందనం ఏ విధంగా చేయాలో, దానికి సంబంధించిన మెలకువలు విద్యార్థిని విద్యార్థులకు స్వయంగా చూపించారు. అదేవిధంగా గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ గురుకుల పాఠశాలల విద్యార్థులె కాక వివిధ పాఠశాల నుండి వచ్చిన పిల్లల చేత స్కౌట్ మాస్టర్ చలపతి, ఎన్సీసీ శిక్షకుడు తారా చంద్ సారాజ్యంలో పలు రకాల మార్చ్ ఫాస్ట్ రిహార్సల్స్ చేయించారు.ఈ కార్యక్రమంలో పీడీలు నాగులు, నాగేశ్వరరావు, పార్వతి విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన ప్రిన్సిపాల్ గా డాక్టర్ ఇ. లక్ష్మీ నారాయణ



కామారెడ్డి జిల్లా /ఎల్లారెడ్డి/ఆగసస్ట 14/అక్షరంన్యూస్:ఎల్లారెడ్డి ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల నూతన ప్రిన్సిపాల్ గా డాక్టర్ ఈ లక్ష్మీ నారాయణ బుధ వారం పదవి బాధ్య తలు స్వీకరించారు నిజామాబాదులోని గి రిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ గా భాద్యతలు నిర్వహించిన ఆ యన ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా ఎల్లారెడ్డి లోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలకు ప్రభుత్వ పాలనా శాస్త్ర స హాయ ఆచార్యులుగా బదిలీపై వచ్చారు ఆయనతో పాటు చరిత్ర విభాగంలో డాక్టర్ ఎం చంద్రకాంత్, తెలుగులో సహాయ ఆచా ర్యులు డాక్టర్ వి శంకరయ్య కామర్స్ సహా య ఆచార్యులు జె శివ కుమార్ కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలనుండిబదిలీపైవచ్చా రనీ అన్నారు బాధ్యతలు స్వీకరించిన ఆ యనకు కళాశాల బోధన బోధనేతర సిబ్బం ది శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. అనంతరం బోధనేతర సిబ్బందితో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఎల్లారెడ్డి ప్రాం త విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడాని కి కళాశాలను మరింత అభివృద్ధి పరచడా నికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాల న్నారుఈ కార్యక్రమంలో కళాశాలవైస్ ప్రి న్సిపాల్ డాక్టర్ ఎం చంద్రకాంత్ అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ వి శంకరయ్య కామర్స్ విభాగాధిపతి జె శివకుమార్ అధ్యాపకులు అమరేశం ప్రభాకర్ రావు అరుణ్ కుమార్ గంగారెడ్డి సిద్ధురాజ్ కృష్ణ ప్రసాద్ వినయ్ కుమార్ శశిధర్ సంతోష్ రాణి చంద్రకాంత్, గోదావరి, కార్యాలయ సూపరింటెండెంట్ వసంత లక్ష్మి రవీందర్ తదితరులు పాల్గొ న్నారు.

## బార్బర్ దారుణ హత్య

బంధువుల మధ్య తగాదా నేపథ్యంలో ఓ బార్బర్ హత్య

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 14/ అక్షరం న్యూస్ : బంధువుల మధ్య తగాదా ఓ నిండు ప్రాణం బలితీసుకుంది. నారస్ఇంగి మున్సిపాలిటీ పరిధిలోని నార్సింగి కుమ్మరిబస్తీకి చెందిన రాజు(47) బార్బర్ పని చేస్తూ కుటుంబంతో కలిసి జీవనం సాగిస్తున్నాడు. కాగా రాజు అతని బంధువుల ప్రవీణ్ల మధ్య గత కొంత కాలంగా వివాదాలు తలెత్తాయి. ఈ నేపథ్యంలో రాజును మంగళవారం రాత్రి రాజు గొంతు కోసి అతి కిరాతకంగా హత్య చేశారు. ఈ విషయాన్ని బుధవారం ఉదయం స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకొని రాజు మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా రాజు, ప్రవీణ్ల మధ్య వివాదాలు కొనసాగుతున్నట్లు రాజు భార్య తెలుపడంతో పోలీసులు విచారణను ఆ కోణంలో నిర్వహించారు. ఈ నేపథ్యంలో నిందితుడు పోలీస్ స్టేషన్ లో లొంగిపోయినట్లు తెలుస్తుంది.

## మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన రావులకోళ్ల నాగరాజు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 14/ అక్షరం న్యూస్ : ప్రజలు ఇప్పటికీ బీఆర్ ఎస్ పార్టీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని ఆ పార్టీ సీనియర్ నాయకులు రావులకోళ్ల నాగరాజు అన్నారు. బుధవారం మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ బీఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్రెడ్డిలను రావులకోళ్ల నాగరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రికి రావులకోళ్ల నాగరాజు పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం కార్తీక్రెడ్డి మాట్లాడుతూ.. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ లో టిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి అందరినీ కలుపుకొని పని చేయాలని సూచించారు. బీఆర్ ఎస్ పార్టీలో కష్టపడి పని చేసిన వారికి తప్పక భవిష్యత్తు ఉంటుందని వివరించారు. అనంతరం నాగరాజు మాట్లాడుతూ.. బీఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన పథకాలనే నేటికీ అమలు చేస్తున్నట్లు వివరించారు. ఈ విషయాన్ని ప్రజలకు స్పష్టంగా అర్థం అయ్యేలా చేస్తూ పార్టీని బలోపేతం చేస్తామన్నారు.

## గోల్డెన్ టెంపల్ కూడలిలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకున్న వీఆర్ ఫర్ యూ సహయోగ్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 14/ అక్షరం న్యూస్ :

మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని సెక్రటేరియట్ కాలనీ తిరుమల హిల్స్ గోల్డెన్ టెంపుల్ కూడలిలో ప్రతి బుదవారం చిరు వ్యాపారులు రోడ్డులో చిరువ్యాపారుల కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతుండటంతో సమస్య పరిష్కారానికి వీఆర్ ఫర్ యూ సహయోగ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం చొరవ తీసుకున్నారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని నార్సింగి నార్సింగి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ను కలిసి సమస్యను వివరించారు. ఈ మేరకు ఇన్స్పెక్టర్ సానుకూలంగా స్పందించి ట్రాఫిక్ కానిస్టేబుల్ను పంపి మున్సిపల్, తాయి బజార్ నిర్వాహకులతో మాట్లాడించారు. కూడలి వద్ద ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని వారితో మాట్లాడినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్రావు మాట్లాడుతూ.. ప్రజలు రాక పోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తకుండా చొరవ తీసుకున్న తాయి బజార్ నిర్వాహకులు, మునిసిపల్ అధికారులకు, ప్రత్యేకముగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్, వారి సిబ్బందికి మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్ రావు ధన్యవాదాలు తెలిపారు.

## నేడు మంత్రి పొంగులేటి ఖమ్మం, కూసుమంచి క్యాంపు కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..

**ఖమ్మం, పాలేరు నియోజకవర్గ నాయకులకు ఆహ్వానం..**

**ఖమ్మం క్యాంపు కార్యాలయంలో జెండా ఎగురవేయనున్న ఎంపీ ఆర్ఆర్ఆర్**



ఖమ్మం/తల్లాడ ఆగస్టు 14 (అక్షరంన్యూస్)

ఖమ్మం :ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం, కూసుమంచి క్యాంపు కార్యాలయాల్లో వేడుకలను నిర్వహిస్తున్నట్లు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఉదయం ఎనిమిది గంటలకు జెండా వందనం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఖమ్మం క్యాంపు కార్యాలయంలో జరిగే వేడుకల్లో ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి జెండా ఎగురవేస్తారని తెలిపారు. కావున ఖమ్మం, పాలేరు నియోజకవర్గాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని దయాకర్ రెడ్డి పిలుపునిచ్చారు.

## చొప్పదండి పట్టణ బంద్ ను విజయవంతం చేద్దాం




-హిందూ సంఘాల ఐక్య వేదిక

చొప్పదండి/ కరీంనగర్,ఆగస్టు 14 (అక్షరం న్యూస్ )

బంగ్లాదేశ్ లో హిందువుల పై, హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ హిందువులకు మద్దతుగా చొప్పదండి పట్టణంలో బంద్ పాంటించాలని విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు పడకంటి క్రిష్ణ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా బంగ్లాదేశ్ లో హిందువుల పై, హిందూ దేవాలయాల పై దాడులు జరుగుతుండటం చాలా బాధాకరమని ఆ దాడులకు నిరసనగా, హిందువులకు మద్దతుగా ఆగస్టు పదహారవ తేదీ శుక్రవారం రోజున చొప్పదండి పట్టణ బంద్ కు హిందూ సంఘాల ఐక్య వేదిక పిలుపును ఇచ్చారు. ఈ బంద్ లో స్వచ్ఛందంగా అన్ని వాణిజ్య, వ్యాపార సంస్థలు, విద్యా సంస్థలు, హెూటల్స్, షాపింగ్ మాల్స్, చిరు వ్యాపారులు, అన్ని వర్గాల ప్రజలు శాంతీయుతంగా బంద్ పాటించాలని కోరారు.

## బంగ్లాదేశ్ లోని హిందువులకి కొవ్వొత్తు లతో సంఘీభావం తెలిపిన రామకృష్ణ సేవా సమితి



చొప్పదండి/ కరీంనగర్,ఆగస్టు 14 (అక్షరం న్యూస్ )

భగవాన్ శ్రీ రామకృష్ణ పరమహంస దివ్య ఆశీస్సులతో స్వామి వివేకానంద స్ఫూర్తి ప్రేరణచే రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో చొప్పదండి మున్సిపాలిటీ ఎన్టీఆర్ చౌక్ కూడలిలో దుకాణదారులతో, హిందూ బంధువులు సంఘటితమై బంగ్లాదేశ్ లో సాధు జనులైనటువంటి హిందువులపై జరుగుతున్నటువంటి మారణహెూమం అమానవీయ హింసకాండ సౌభాగ్య, అభాగ్య యువతులపై ముక్కు పచ్చలారనటువంటి బాలికలపై అత్యాచారకాండకు ధమనకాండకు నిరసన తెలియజేస్తూ బంగ్లాదేశీ హిందువులకు కొవ్వొత్తు లతో సంఘీభావం తెలియజేస్తూ, ఉగ్రవాద తొత్తులైన మతోన్మాదులను హెచ్చరించినారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు కొక్కుల కనకయ్య , కోశాధికారి బొద్దుల వెంకటేశం , ప్రధాన సలహాదారులు కొల్లూరి ఆనందం, సేవా సమితి సభ్యులు దూస రామస్వామి,దాసరి మునీందర్, మహేశుని మల్లేశం ,చెట్ల రామకృష్ణ గారు,చీకట్ల లచ్చయ్య, చొప్పదండి పట్టణ హిందూ బంధువులు పాల్గొన్నారు.

## ఆర్నకొండ పీఏసీఎస్ సెక్రెటరీ కుమార స్వామి ని పరామర్శించిన ఎమ్మెల్యే

**పరామర్శించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం**



చొప్పదండి/ కరీంనగర్,ఆగస్టు 14 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం ఆర్నకొండ పీఏసీఎస్ సెక్రెటరీ కుమార స్వామి ని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం పరామర్శించారు.గత కొద్ది రోజుల క్రితం చీకటి మొండయ్య హార్ట్ ఎటాక్ తో మరణించాడు.బుధవారం రోజున చొప్పదండి పట్టణం లోని వారి ఇంటికి వెల్లి వారి కుమారుడు అయిన చీకటి కుమారస్వామి ని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్, కాంగ్రెస్ నాయకులు, వున్నారు.

## జాతీయ బిసిసంక్షేమ సంఘం రాష్ట్ర కార్య వర్గ సమావేశానికి సకాలంలో హాజరు కావాలి

జిల్లా అధ్యక్షుడు: చింతల శంకర్



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి /ఆగస్టు 14/అక్ష రంన్యూస్:ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని వికె వి ఫంక్షన్ హాల్ లో జరిగే జాతీయ బీసీ సం క్షేమ సంఘం కార్యవర్గం సమావేశానికి స కాలంలో హాజరై విజయవంతం చేయాలని బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చిం తల శంకర్ తెలిపారు ఈసమావేశానికిము ఖ్య అతిథులుగా రాష్ట్ర బిసి సంఘం అధ్య క్ష ఉపాధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ కా ముని సుదర్శన్ హాజరవుతున్నట్లుఆయన తెలిపారు.ఇట్టి సమావేశానికి జిల్లా కార్యవ ర్గసభ్యులుమహిళా కార్యవర్గ సభ్యులు జి ల్లా విద్యార్థి కార్యవర్గ సభ్యులు యువజన కార్యవర్గ సభ్యులుమండలఅధ్యక్షులుమం డల కార్యవర్గ సభ్యులు ఎల్లారెడ్డి నియోజ కవర్గ బీసీ నాయకులు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతంచేయాలని ఆ యన పిలుపునిచ్చారు

## మధ్యంతర బడ్జెట్ ను ప్రవేశపెట్టాల్సిందే..



జన జాగరణలో అఖిలపక్ష కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకుల డిమాండ్..

ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 14 (అక్షరంన్యూస్)

బడ్జెట్ కేటాయింపుల్లో కార్మిక, రైతు, వ్యవసాయ కార్మికులకు జరిగిన నష్టాన్ని పూడ్చడానికి పార్లమెంట్లో మద్యంతర బడ్జెట్ ను ప్రవేశపెట్టాల్సిందేనని అఖిలపక్ష కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జాతీయ ఐక్య కార్యచరణ కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు ఖమ్మం పాత బస్టాండ్ సెంటర్ నందు కార్మిక సంఘాల నాయకులు నరాల నరేష్, గాదె లక్ష్మీనారాయణ, తుమ్మ విష్ణువర్ధన్, కే శ్రీనివాస్ ల అధ్యక్షతన జరిగిన అఖిలపక్ష కార్మిక రైతు వ్యవసాయ కార్మిక సంఘాల జన జాగరణ కార్యక్రమానికి ఏఐకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు భాగం హేమంతరావు, ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సీతారాములు,అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, ప్రగతిశీల రైతు కూలి సంఘం రాష్ట్ర నాయకులు గోకినపల్లి వెంకటేశ్వరరావు, లు ముఖ్యఅతిథిలుగా హాజరై మాట్లాడుతూ భారతదేశ జిడిపిలో వ్యవసాయరంగం వాటా 18 నుండి 20% మధ్యలో ఉందని కానీ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ లో వ్యవసాయ రంగానికి కేవలం ఒక లక్ష 58 వేల కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. మొత్తం బడ్జెట్ తో పోల్చుకుంటే ఇది కేవలం 0.72 శాతం మాత్రమే అని వారు తెలియజేశారు. కార్మికుల హక్కుల కొరకు కార్మికుల పోరాడి సాధించుకున్న 44 చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో లేబర్ కోడ్ లను తీసుకురావాల్సిన అవసరం ఏముందో మోడీ ప్రభుత్వం ప్రజలకు జవాబు చెప్పాలన్నారు. వాస్తవానికి కార్మికులపై మోడీకి ప్రేమే ఉంటే ఆ చట్టాలను పటిష్టంగా అమలు చేసేవారని కానీ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మార్చడానికి చట్టాలను రద్దు చేసి కోడులను తీసుకొచ్చారని వారు విమర్శించారు. 1962-63 సంవత్సరంలో మొరార్జీ దేశాయ్ మొట్టమొదటిసారి కేంద్రంలో మధ్యంతర బడ్జెట్ ను ప్రవేశపెట్టి ప్రజల అవసరాలకు అనుకూలంగా కేటాయింపులు చేశారని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. 1997- 98 సంవత్సరంలో కూడా మధ్యంతర బడ్జెట్ ను ప్రవేశపెట్టారని, 2019 - 20వ సంవత్సరంలో ఎన్నికలకు ముందు మోడీ ప్రభుత్వం కూడా మధ్యంతర బడ్జెట్ ను ప్రవేశపెట్టి కేటాయింపులు చేసుకున్న విషయాన్ని వారి ఈ సందర్భంగా తెలియజేశారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న, దేశానికి సంపదను సృష్టించే కార్మికులు, వ్యవసాయ కార్మికుల సంక్షేమం కొరకు బడ్జెట్లో కనీసం 20 నుండి 25% వరకు కేటాయింపులు చేయాల్సి ఉండగా కేవలం ఒక్క శాతం మాత్రమే కేటాయింపులు చేశారని వారు మండిపడ్డారు. కనుక మోడీ ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి నాలుగు లేబర్ కోడు లను రద్దు చేయడంతో మధ్యంతర బడ్జెట్ ను ప్రవేశపెట్టి కార్మికులు రైతులు వ్యవసాయ కార్మికుల సంక్షేమం కోసం కేటాయింపులు చేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి సింగు నరసింహారావు, సిఐటియు రాష్ట్ర నాయకులు ఎర్ర శ్రీకాంత్, ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు ఆవుల, అశోక్ ఎర్ర శ్రీను, పగిడిపల్లి ఏసు, ఎం సత్యనారాయణ, తిమ్మిడి హనుమంతరావు, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు ఎండి వై పాషా, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు, ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి జె రామయ్య, ఏ ఐ కె ఎస్ జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, ప్రధాన కార్యదర్శి కొండపర్తి గోవిందరావు, ఏఐకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాదినేని రమేష్, ఏఐపీకే ఎమ్మెస్

జిల్లా అధ్యక్షులు మలీదు నాగేశ్వరరావు, కార్యదర్శి ఆవుల వెంకటేశ్వరరావు, శ్రామిక మహిళ నాయకురాలు పి. రమ్య, ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రావి శివరామకృష్ణ, ఐఎన్టీయూసీ జిల్లా కార్యదర్శి జి. సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నృత్య కళాకారుని వైష్ణవికి అభినందనల వెల్లువ



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఆగస్టు 14/ అక్షరం న్యూస్ : ఇటీవల వారణాసి మరియు అయోధ్యాలో జరిగిన జాతీయస్థాయి కూచిపూడి నృత్య పోటీలు వాగ్దేవి వాయిద్య సంగీత నృత్య కళాక్షేత్రం వారి ఆధ్వర్యంలో వారణాశి మరియు అయోధ్య నందు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలో భద్రాచలం త్రివేణి స్కూల్ కి చెందిన వైష్ణవి వారణాసి శివగంగా మరియు అయోధ్య బలరామ అవార్డులను గెలుచుకోవడం జరిగింది. అంతేగాక ఈ బాలిక అనేక రాష్ట్రస్థాయి నృత్య పోటీలలో పాల్గొని అనేకమార్లు బహుమతులు గెలుసుకోవడం కూడా జరిగింది. చిన్ననాటి నుంచి నృత్యం పట్ల తనకున్న ఆసక్తిని గమనించి తల్లిదండ్రులు ఆమని ప్రోత్సహించడం జరిగిందని తెలియజేశారు. ఆమె గురువుగారు ప్రముఖ భద్రాచలం నాట్య గురువులు వరలక్ష్మి దగ్గర తను కూచిపూడి అభ్యసిస్తున్నానని తెలియజేసినారు. ఈ సందర్భంగా బాలికను త్రివేణి స్కూల్ యాజమాన్యం మరియు పలువురు పట్టణ ప్రముఖులు అభినందించారు. ఈ సందర్భంగా బాలిక తనను ప్రోత్సహించిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

## వేతనాలు చెల్లించేంతవరకు సమ్మె విరమించేది లేదు..

**కార్మికుల జీవితాలతో ఆటలాడుతున్న కాంట్రాక్టర్ ని బ్లాక్ లిస్టులో పెట్టాలి**

**కొనసాగుతున్న ఆసుపత్రి కార్మికుల సమ్మె**

**రెండవ రోజు సమ్మె శిబిరాన్ని ప్రారంభించిన సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు**



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ ఆగస్టు 14 /అక్షరం న్యూస్ : ఆస్పత్రి కార్మికుల వేతనాలను చెల్లించేంతవరకు సమ్మె విరమించేది లేదని కార్మికులు చేస్తున్న పోరాటానికి సిపిఐ ఎం సంపూర్ణ మద్దతు ఇచ్చి అండగా నిలుస్తుందని సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. బుధవారం భద్రాచలం ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికులు చేస్తున్న సమ్మె శిబిరాన్ని రెండవ రోజు సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా మచ్చ కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ గత మూడు నెలలుగా వేతనాలు పెండింగ్లో ఉండటం వలన కార్మికులకు ఆర్థిక ఇబ్బందులు ఎక్కువై, ఇంటి అద్దెలు కట్టలేక కిరాణా సరుకులు కొనలేక అప్పులు ఇచ్చేవారు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కార్మికులు అనివార్య పరిస్థితులలో సమ్మెకు దిగినారని కనీస వేతనం 26,000 ఇవ్వాలని చెప్పి అనేక సంవత్సరాలుగా పోరాటాలు చేస్తున్న పని భద్రత కల్పించాలని ఈఎస్ఐ సౌకర్యం పీఎఫ్ సౌకర్యం కల్పించాలని ఎన్నో సంవత్సరాలుగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తున్న గత ప్రభుత్వంగాని ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంగాని కార్మికుల సమస్యలను పెడచెవిన పెడుతున్నదని విమర్శించారు. ఏ ప్రభుత్వాలు వచ్చినా కార్మికులకు ఏమి ఒరిగేది లేదని ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు అధికారులు ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకొని వెంటనే మూడు నెలల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల వేతనాలు విడుదల చేసే వరకు నిరవధిక సమ్మె కొనసాగిస్తారని దీనికి సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని భవిష్యత్తులో కూడా వారి పోరాటాలకు పూర్తిస్థాయి మద్దతు ఇస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం బి నర్సారెడ్డి అధ్యక్షత వహించగా కార్యక్రమంలో సిపిఐ ఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి సిఐటియు పట్టణ నాయకులు బి శరత్ బాబు, వైవి రామారావు ,పి సంతోష్, నాగరాజు ,లక్ష్మణ్ మరియు కార్మిక సంఘం నాయకులు రమాదేవి, రమణమ్మ, గీత ,నిర్మల, కుమారి, మెహబూబ్, నాగరాజు, నరసింహారావు, నరేంద్ర, భాస్కర్, రమేష్ మరియు కార్మికులందరూ పాల్గొన్నారు

## కేరళ రాష్ట్ర వాయనాథ్ వరద బాధితుల సహాయ విరాళాల సేకరణ ...




ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 14 (అక్షరంన్యూస్)

తల్లాడ స్థానిక మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కేరళలో ఇటీవల సంభవించిన ప్రకృతి బీభత్సానికి వాయనాడు ప్రాంతం మొత్తం కాకావికులమై 300 మందికి పైగా లక్షలాదిమంది నిర్వాసితులైనారు వారి సహాయార్థం పార్టీ తల్లాడ మండల ఇన్చార్జ్ మాదినేని రమేష్ ఆధ్వర్యంలో తల్లాడ మండల కమిటీ తల్లాడ పట్టణంలో విరాళాలను సేకరించారు పట్టణంలోని చిరు వ్యాపారులు అందరూ సహకరించారు. ఈ సందర్భంగా 11093 రూపాయల సహాయం సేకరించి వరద బాధితుల సహాయనిధికి పంపించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు మాచర్ల భారతి, మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, సేలం సత్యనారాయణ రెడ్డి, నల్లమోతు మోహన్ రావు సేలం ఫకీర్ అమ్మ, కళ్యాణపు కృష్ణయ్య, షేక్ మస్తాన్ సత్తెనపల్లి నరేష్, పులి కృష్ణయ్య, చల్లా నాగేశ్వరరావు, రావూరి కృష్ణయ్య, పామర్తి సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## రేపటి నుంచి భద్రాద్రి ఆలయంలో జరగనున్న పవిత్రోత్సవాలు



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఆగస్టు 14 /అక్షరం న్యూస్ : భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో పవిత్రోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. పవిత్రమైన ఉత్సవాలు కనుక వీటికి పవిత్రోత్సవాలు అనే పేరు వచ్చింది. భక్త రామదాసు కాలం నుంచి ప్రతి శ్రావణమాసంలో భద్రాద్రి ఆలయంలో ఈ పవిత్ర ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారు.

శ్రీరంగం నుంచి ప్రత్యేకంగా పవిత్రాలను తీసుకువచ్చి భద్రాద్రి ఆలయంలో వారం రోజులపాటు పవిత్రాలకు ప్రత్యేక పూజలు నిర్వహిస్థారు. మొదటి రోజు పవిత్ర గోదావరి నుంచి పవిత్ర తీర్థ జలాన్ని తీసుకువచ్చి హెూమశాలలో దేవతారాధన నిరవహిస్తారు. అనంతరం హెూమశాలలో పవిత్రోత్సవాలకు అంకురార్పణ నిర్వహిస్తారు. గురువారం ఉదయం ఆలయ కార్యనిర్వహణ అధికారి అర్చకులకు దీక్ష వస్త్రాలు అందించనున్నారు. గురువారం ఉదయం నుంచి అగ్ని మధనం అగ్ని ప్రతిష్ట ప్రత్యేక హెూమాలు జరగనుతాయి. శుక్రవారం ఉదయం లక్ష్మణ సమేత సీతారాములకు 108 వెండి కలశాలతో విశేష అభిషేకం నిర్వహిస్థారు. అనంతరం స్వామివారికి పవిత్రాల ధారణ జరుగుతుంది. పవిత్ర ధారణ జరిగిన నాటి నుంచి ప్రతి రోజు ఉదయం సాయంత్రం వేద మంత్రాలు విశేష పూజలు నిర్వహిస్తారు. ఆలయంలోని అందరు దేవతామూర్తులకు పవిత్రాలను ధరింప చేస్తారు. గురువారం నుంచి ఈ నెల 19 వరకు పవిత్రోత్సవాలు జరుగుతాయి. పవిత్రోత్సవాలు జరిగే సమయంలో నిత్య కళ్యాణాలు, స్వామివారి ఏకాంత సేవను నిలిపివేస్తారు.

ఈనెల 19న చివరి రోజు అర్ధరాత్రి అన్ని దేవతామూర్తులకు ధరింపజేసిన పవిత్రాలను తీయనున్నారు. ఈ పవిత్ర ఉత్సవాలు పంచరాత్ర ఆగమ శాస్త్రం ప్రకారం ఈ పవిత్రోత్సవాలు జరుపుతారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఆహ్వానం.

బిఆర్ఎస్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా



శేరిలింగంపల్లి ఆగస్టు 14 అక్షరం ప్రతినిధి గచ్చిబౌలి డివిజన్ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు ఉదయం 08.30 గంటలకు శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా చే జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరుగును. కావున వార్డ్ మెంబర్లు, ఏరియా కమిటీ సభ్యులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు తప్పకుండ హాజరు కాగలరని మనవి

## ఆజాదీకా అమృత్ మహోత్సవ్ వేడుకల్లో అందరూ పాల్గొనాలి



కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

శేరిలింగంపల్లి ఆగస్టు 14 అక్షరం ప్రతినిధి గచ్చిబౌలి డివిజన్ ఆజాదీకా అమృత్ మహోత్సవ్ వేడుకల్లో భాగంగా గురువారం నాడు ఉ.09.00 గంటలకు గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గౌలిదొడ్డి గల గచ్చిబౌలి డివిజన్ వార్డ్ కార్యాలయం నందు 78 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి జాతీయ పతాకవిష్కరణ కార్యక్రమం కలదు. కావున గచ్చిబౌలి డివిజన్ పరిధి లోనీ రాష్ట్ర, జిల్లా, సీనియర్ నాయకులు, డివిజన్ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు ,కాలనీ వాసులకు, బస్తి వాసులు, తప్పకుండా హాజరై కార్యక్రమంను విజయవంతం చేయగలరని మనవి.

## ఘనంగా 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ




హనుమకొండ/భీమదేవరపల్లి/ఆగస్టు 14(అక్షరం న్యూస్):

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'హర్ ఘర్ తిరంగా' ప్రతి ఇంటికి జాతీయ జెండా చేరాలనే ఉద్దేశంతో చేపట్టిన జాతీయ జెండా ర్యాలీ బుధవారం మండలంలోని ముల్కనూరులో బిజెపి మండల అధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల జీవిత గాథలను గుర్తు చేసుకొని దేశ అభివృద్ధికి పునః అంకితం ఇవ్వాలని పిలుపునిచ్చారు. జాతీయ జెండా ర్యాలీతో ప్రజల్లో దేశభక్తిని పెంపొందించేందుకు ఉపయోగపడుతుందన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన ప్రతి ఒక్కరిని స్మరించుకోవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దొంగల కొమురయ్య, దుర్గ సింగ్, మాచర్ల కుమార్, గండు సారయ్య, ఊసకోయిల కిషన్, శ్రీరామోజు శ్రీనివాస్, మేకల రాజు, తీగల రాజు, పిల్లి రవీందర్, అయిత సాయి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టిపిసి చేతక్ షో రూమ్ లో కొత్త ఎలక్ట్రికల్ స్కూటర్ ఆవిష్కరణ



జ్యోతి నగర్ ఆగస్టు 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ఎన్టిపిసి లోని చేతక్ షో రూమ్ లో కొత్త ఎలక్ట్రికల్ స్కూటర్ను రామగుండం మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంతోష్ రెడ్డి బుధవారం ఆవిష్కరించారు. చేతక్ కంపెనీ కొత్త ఎలక్ట్రికల్ స్కూటర్ను మార్కెట్లో విడుదల చేసింది. ఈ మేరకు చేత క్ షోరూం డీలర్ ఈ కొత్త ఎలక్ట్రికల్ స్కూటర్ ల అమ్మకాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ ఉల్లాల రవికుమార్ వినియోగదారులు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంతోష్ రెడ్డి మాట్లాడుతూ వాహన కాలుష్యం రోజు రోజుకు పెరుగుతూ ఉండడం వల్ల ఎలక్ట్రికల్ వాహనాలు వాడాల్సిన అవసరమే ఏర్పడిందని అన్నారు. రాబోయే కాలంలో అన్ని ఎలక్ట్రికల్ వాహనాలు రోడ్లపై తిరుగుతాయని చెప్పారు. దీంతో వాహన కాలుష్యం పూర్తిగా తగ్గిపోతుందని ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం కూడా అనేక రాయితీలు ఇస్తుందని చెప్పారు. కాదా డీలర్ బ్రాంచ్ మేనేజర్ రవికుమార్ మాట్లాడుతూ బుకింగ్ ప్రారంభమైందని షోరూమ్ కు వచ్చి వివరాలు కనుక్కోవాలని కోరారు.

## అత్యవసర సమయంలో ప్లేట్లెట్స్ దానం



ఆదర్శంగా నిలిచిన జర్నలిస్ట్ రమాపతిరావు.......

రాయికల్, ఆగస్టు 14 అక్షరం ప్రతినిధి

జగిత్యాల లోని ప్రైవేటు హాస్పిటల్లో చికిత్స పొందుతున్న రాయికల్ మండలం రామాజీపేట గ్రామానికి చెందిన పేషెంట్ కి అత్యవసరంగా చికిత్స నిమిత్తం ప్లేట్ లెట్స్ అవసరమని వైద్యుడు సూచించగా ఈ సమాచారం తెలుసుకున్న రామాజీపేట గ్రామానికి చెందిన జర్నలిస్టు రమాపతిరావు స్పందించి జగిత్యాల లోని భారతి బ్లడ్ బ్యాంక్ కు వెళ్లి ప్లేట్లెట్స్ డొనేషన్ చేయడం చేశారు. అత్యవసర సమయంలో పేషెంట్ ని ఆదుకున్న జర్నలిస్టు దుగ్యాల రమాపతిరావు ను పేషెంట్ కుటుంబ సభ్యులు, పలువురు అభినందించారు

## ముల్కనూరులో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

**అంబేద్కర్ చౌరస్తాలో ర్యాలీ నిర్వహించిన బిజెపి నాయకులు స్థానిక ప్రజలు**

**ప్రజల్లో దేశ భక్తి నీ నింపడమే ఏకైక లక్ష్యం**

**బీజేపీ భీమదేవరపల్లి మండల అధ్యక్షులు పైడిపెల్లి పృథ్విరాజ్ గౌడ్**



అక్షరం ప్రతినిధి

హుస్నాబాద్ నియోజకవర్గం భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తా లో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించి ప్రజల్లో దేశ భక్తి నీ నింపడమే ఏకైక లక్ష్యం అని బీజేపీ భీమదేవరపల్లి మండల అధ్యక్షులు పైడిపెల్లి పృథ్విరాజ్ గౌడ్ అన్నారు.బుధవారం మండలంలోని ముల్కనూర్ లో ఎస్ ఆర్ టి జూనియర్ కాలేజ్. మోడల్ జూనియర్ కాలేజ్ స్టూడెంట్స్ తో జాతీయ వాదులు జాతీయ జెండాలను పట్టుకొని ప్రజా గ్రంథాలయం నుండి అంబేద్కర్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. అంబేద్కర్ కి పూల మాల వేసి న తదనంతరం జనగణ మన జాతీయ గీతం ఆలాపన తో ముగిసింది. ఈ కార్యక్రమం లో పైడిపెల్లి పృథ్విరాజ్ గౌడ్ మాట్లాడుతూ ఈ దేశ స్వతంత్రం కోసం ఎంతోమంది ప్రాణాలు అర్పించి ఈ దేశాన్ని కాపాడింద్రు. సర్దార్ వల్లభాయ్ పటేల్ . సుభాష్ చంద్రబోస్. భగత్ సింగ్ లాంటి మహోన్నతలు, స్వతంత్ర సమరయోధులు తమ ప్రాణాలకు తెగించి కొట్లాడిన వారిని స్మరించుకోవడం జరిగింది. భీమదేవరపల్లి మండలంలో జాతీయ వాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రజల్లో దేశభక్తిని పెంపొందించడానికి ఉపయోగపడతాయని సంతోషించారు. దేశ స్వాతంత్రం కోసం ఆనాటి బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాడి అశువులు బాసిన ప్రతి ఒక్కరిని స్మరించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని గుర్తు చేశారు. ఈరోజు మనం స్వేచ్ఛ వాయువులు పిలుస్తున్నామంటే దానికి ఆనాడు స్వాతంత్రం కోసం పోరాడి అమరులైన మహనీయులే కారణమని ఉద్ఘాటించారు. ప్రతి ఒక్కరూ స్వాతంత్రం కోసం అమరులైన మహనీయుల ఆశయాలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలని కోరడం జరిగింది. ఆగస్టు 15వ తేదీ రోజున ప్రతి ఒక్కరూ ఇంటి మీద జాతీయ జెండా ఎగురవేసి జాతీయ భావాన్ని వ్యక్త పరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య. దుర్గసింగ్. మాచర్ల కుమార్. గండు సారయ్య.ఊసకోయిల కిషన్. శ్రీరామోజు శ్రీనివాస్. మ్యాకల రాజు. తీగల రాజు. పిల్లి రవీందర్. అయిత సాయి. రాణా ప్రతాప్. శనిగరపు ఐలయ్య. మల్లారెడ్డి. సంపత్. గద్ద రాజేందర్. సింగం రాజేందర్. వికాస్. వీరన్న.సోప్పరి నవీన్. ఉదయ్. పొన్నం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రేగళ్లపాడు గ్రామ ప్రజలు మంచినీటి సమస్య తీర్చిన.ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్



అక్షరం ప్రతినిధి

సత్తుపల్లి మండలం - రేగళ్లపాడు గ్రామం - సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ రేగళ్లపాడు గ్రామ ప్రజలు నీళ్ల లేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితులు తెలుసుకొని, ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో " హెూప్ మినిస్ట్రీస్ " డైరెక్టర్ శామ్యూల్ జాషువా గద్దం వారి సంస్థ ద్వారా రేగళ్లపాడు గ్రామం లో ఈరోజు బోరు వేపించటం జరిగింది... రేగళ్లపాడు గ్రామ ప్రజలు ఎమ్మెల్యే కి హెూప్ మినిస్ట్రీస్ సంస్థ కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరైతుకు రుణమాఫీ అందాలి

**ప్రతి ఒక్కరైతుకు న్యాయం జరిగే విదంగా అధికారులు చొరవ చూపాలి**

**బిజెపి మండల అధ్యక్షుడు చిరంజీవి**



అక్షరం ప్రతినిధి

హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఎల్కతుర్తి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కుడుతాడి చిరంజీవి అధ్వర్యంలో మండలంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో మండల వ్యవసాయ శాఖ అధికారి రాజ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది, ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల ప్రతి ఒక్క రైతుకు సంబంధించి రుణం మాఫీ అయ్యే విధంగా చూడాలని కోరారు. అర్హత ఉన్న ఏ ఒక్క రైతుకు కూడా అన్యాయం జరగకుండా వ్యవసాయ శాఖ పక్షాన మీరే పూర్తిగా బాధ్యత వహించాలని కొరడం జరిగింది,, ఏ ఒక్క రైతు రుణం మాఫీ కాకపోయినా ఏ ఒక్క రైతుకు అన్యాయం జరిగినా వ్యవసాయ శాఖ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు పల్లెపాటీ మధుకర్, అరేపల్లీ వినోద్, మంతుర్తి శ్రీకాంత్, పెరుగు మధు , కొమ్మిడీ లచ్చిరెడ్డీ, హంబిరు శ్రీనివాస్, చిర్ర శ్రీను, రగోత్తం రెడ్డి, శ్యాం సింగ్, హింగే దెవరావు, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## సింగారం మాజీ సర్పంచ్ బాలలింగయ్య నివాళులర్పించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.

అక్షరం ప్రతినిధి రాజపేట మండలం సింగారం గ్రామ మాజీ సర్పంచ్ వంపు



బాలలింగయ్య అనారోగ్యంతో మృతిచెందగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య బాలలింగయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.వారి కుటుంబ సభ్యులకీ ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.

ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వెంట మండల కాంగ్రెస్ నాయకుల,కార్యకర్తలు,తదితరులు ఉన్నారు.

## మహిళా సంఘాలు రుణాలను సద్వినియోగం చేసుకోవాలి..

**తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలి.**

**మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రజిత**



సిద్దిపేట అక్షరం ప్రతినిధి

హుస్నాబాద్ పురపాలక సంఘంలో పట్టణ పేదరిక నిర్మూలనా సంస్థ మెప్మా ఆధ్వర్యంలోబుధవారం నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి ఆకుల రజిత ఆధ్వర్యంలో టౌన్ లెవెల్ బ్యాంకర్స్ బ్యాంకర్స్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో చైర్ పర్సన్ ఆకుల రజిత మాట్లాడుతూ మహిళా సంఘాలకు లక్ష రూపాయల నుంచి 20 లక్షలు రుణాలు మంజూరు చేయడం జరుగుతుంది. తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు .

అలాగే రికవరీ విషయంలో కూడా సిబ్బంది ముందుండి రికవరీ చేపించేందుకు ముందు ఉండాలని తెలిపారు .

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టబడిన మహిళా శక్తి కార్యక్రమాలలో పట్టణానికి మంజూరైనటువంటి వ్యక్తిగత రుణాలకు మరియు గ్రూపు రుణాలకు దరఖాస్తులు సమాఖ్య ల వారిగా సంఘాల వారిగా సంఘ సభ్యులు దరఖాస్తు చేసుకోవటం జరుగుతుందని తెలిపారు . ఇట్టి దరఖాస్తులను పరిశీలించి సంబంధించిన యూనిట్స్ కి ఆర్థిక సహాయాన్ని అందించాలని బ్యాంకు మేనేజర్ల ని కోరారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ టి మల్లికార్జున్, టౌన్ మిషన్ కో ఆర్డినేటర్ రాజు ,హుస్నాబాద్ లో ఉన్న అన్ని బ్యాంకర్ల మేనేజర్లు ఆర్పీలు మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# మంచి సమాజ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర కీలకం - ఎంజీఐటీ ప్రిన్సిపల్ జీ.చంద్రమోహన్‌రెడ్డి




రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 14/ అక్షరం న్యూస్ : మంచి సమాజ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర ఎంతో కీలకమని మహాత్మ గాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపల్ జి. చంద్రమోహన్ రెడ్డి అన్నారు. బుధవారం తంబాకుకు వ్యతిరేకంగా విద్యార్థులతో ఎన్ఎస్ఎస్ యూనిట్ శిభిరంలో ర్యాగింగ్ వ్యతిరేక, తంబాకు సంబంధిత పదార్థాలకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ.. చెడు వ్యసనాలు మొదట్లో సరదాగానే ప్రారంభమవుతాయన్నారు. పోను పోను అది వ్యసనంలా మారి జీవితాన్నే నాశనం చేస్తాయన్నారు. కావున విద్యార్థి దశలోనే ఇలాంటి అలవాట్లకు దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఫోగ్రాం అదికారి డాక్టర్ జి.బాల్ రెడ్డి, డీఎస్‌డబ్ల్యూ ఆసిసిల్ ప్రొఫెసర్ డి. వెంకర్ రెడ్డి, హెచ్‌ఓడీ హరిలీల, వర్మ, సిహెచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేట మండల నాయకుడు పైడి వ్యాఖ్యలపై టిఆర్ఎస్ నాయకుల ఖండన.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/దమ్మపేట మండలం/ఆగస్టు 14/అక్షరం న్యూస్:-

దమ్మపేట మండల పరిధిలోని టిఆర్ఎస్ గవర్నమెంట్లో జడ్పిటిసి కి కొనసాగిన పైడి వెంకటేశ్వరరావు నేడు టిఆర్ఎస్ నాయకుడు హరీష్ రావు పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరియైన పద్ధతి కాదని దమ్మపేట టిఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం పైడి వెంకటేశ్వరరావుచేసిన పత్రికా ప్రకటన చాలా దురదృష్టకరమని, ఇన్నేళ్లుగా టిఆర్ఎస్ లో కొనసాగుతూ నేడు టిఆర్ఎస్ నాయకులను చులకన చేయడం సరి కాదని , ఇది భవిష్యత్తులో పైడికి తీవ్ర వ్యతిరేకత వస్తుందని స్థానిక టిఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## సైబర్ నేరగాళ్లతో అప్రమత్తంగా ఉండాలి

**- బ్యాంక్ మేనేజర్ యార్లగడ్డ మధుబాబు**



ఓదెల /పెద్దపల్లి ఆగస్టు 14(అక్షరం న్యూస్) సైబర్ నేరగాళ్లు స్మార్ట్ ఫోన్లో అనేక యాప్లతో ప్రజల అకౌంట్లో డబ్బులు కాజేస్తున్నారు అందువల్ల కస్టమర్లు స్మార్ట్ ఫోన్ లో ఎలాంటి మెసేజ్లు వచ్చిన స్పందించకూడదని ఏదన్నా అనుమానం వస్తే బ్యాంకు మేనేజర్ తో సంప్రదించాలని లేనిపక్షంలో తమ అకౌంట్లో డబ్బులు కొట్టేసే ప్రమాదం ఉందని అన్నారు ఈ సందర్భంగా ఓదెల మండలం పోత్కపల్లి యూనియన్ బ్యాంక్ మేనేజర్ మధుబాబు ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించినారు ఆన్లైన్ మోసాల పై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ,, మొబైల్ కు ఓటిపి వస్తే ఎవరికి చెప్పకూడదని అపరిచితుని వల్ల ఫోన్ కాల్ వచ్చినా ఎలాంటి సమాచారం అందించవద్దని అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని అన్నారు.ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని,తెలిపారు ఈ కార్యక్రమంలో

మేనేజర్ మధుబాబు. మరియు సబ్ మేనేజర్ శివ, ఫిల్డ్ ఆఫీసర్ ఖేమ్ చంద్, మరియు బ్యాంక్ సిబ్బంది. బ్యాంకు ఖాతాదారులు పాల్గొన్నారు.

## శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ కి సన్మానం



పెద్దపల్లి టౌన్ ఆగస్టు 14 అక్షరం న్యూస్ ఆసిఫాబాద్ కలెక్టర్ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమానికి వెళుతున్న సందర్భంలో పెద్దపల్లి ఐబి గెస్ట్ హౌస్ కార్యాలయంలో శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు కౌన్సిలర్ భూతగడ్డ సంపత్ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు బల్ల సత్తయ్య కలవైన మహేందర్ నరసింహ రాజు దావల శ్రీను కారుపాకల సంపత్ తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు

# పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



జనగామ జిల్లా /రఘునాధపల్లి /(అక్షరం న్యూస్) ఆగస్టు 14 :

స్టేషన్ ఘనపూర్ మండలం సముద్రాల గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలను మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలు, వంటగది, తరగతి గదులు పరిశీలించారు. పాఠశాల విద్యార్థులు హాజరు పట్టిక, హాజరు శాతాన్ని ప్రధానోపాధ్యాయుడిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల నోటు పుస్తకాలను పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ మెనూ ప్రకారం విద్యార్థులకు రుచి అయిన పౌష్టిక ఆహారం అందించాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధుల కాలం అయినందున పరిసరాలు నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు

## గ్రామ గ్రామన మాజీ ఎమ్మెల్యే షిండే పుట్టిన వేడుకలు



మద్నూర్ / ఆగస్టు 14 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే పుట్టిన వేడుకలు గ్రామ గ్రామాన కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించుకోవడం జరిగింది. నియోజక వర్గం నుండి పార్టీ కార్యకర్తలు, అభిమానులు, శ్రేయభిరాషులు, తదితరులు సామజిక సేవాలు నిర్వహిస్తూ పుట్టిన వేడుకలు నిర్వహించడం జరిగింది. బిచ్కుంద కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే షిండే కు కలిసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతూ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున గుమి గుడటం జరిగింది. మాజీ ఎమ్మెల్యే షిండే పుట్టిన వేడుకలు తెలిపిన వారికి ప్రత్యక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో జుక్కల్ నియోజక వర్గం నలు మూలల నుండి కార్యకర్తలు వచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

## పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి



మద్నూర్ /ఆగస్టు 14 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

ఉమ్మడి మద్నూర్ డో%శీ%గ్లీ మండలాలకు చెందిన గ్రామ పంచాయతీ పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేసి ఆదుకోవాలని మాజీ సర్పంచులు ఎంపీడీఓ కు వినతి పత్రం అందించడం జరిగింది. మాజీ సర్పంచ్ లు దరస్వర్ సురేష్, గఫ్ఫార్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో గ్రామాలను పారిశు ధ్యంగా, పరిశుభ్రత, గ్రామ ప్రజలకు సదుపాయాలు, సౌకర్యాలు కల్పించడానికి చేసినటువంటి బిల్లులు ఇప్పటి వరకు రాకపోవడం వలన ఆర్థికంగా కష్టాలు అనుభవించడం జరుగుతుందని తెలిపారు. చేసినటువంటి పనులకు యం. బి. రికార్డులు పూర్తికావడం జరిగింది కానీ చేసిన పనులకు బిల్లులు అందాకా ఇబ్బందులకు, అప్పులకు గురవ్వడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే కాంతారావు ప్రభుత్వ దృష్టికి తీసుకోవెల్లి గ్రామ పంచాయతీ పెండింగ్ బిల్లులు విడుదల చేసి ఆదుకోవాలని మాజీ సర్పంచులు వినతి పత్రం ద్వారా వేడుకోవడం జరిగింది. వినతి పత్రం కార్యక్రమం లో మాజీ సర్పంచులు దరస్వర్ సురేష్ గఫ్ఫార్, యం. కె. పటేల్, రాజు పటేల్, మధుకర్, కాశినాథ్ పటేల్, భీమ్ రావు, హన్మాండ్లు, తదితరులు పాల్గొన్నారు.

## వరకట్న వేధింపులపై కేసు నమోదు

ఎల్లారెడ్డి పట్టణఎస్ఐ: బొజ్జ మహేష్



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఆగస్టు14/అక్ష రంన్యూస్: అదనపు వరకట్న వేధింపులపై కేసు నమోదు చేసినట్లు ఎల్లారెడ్డి పట్టణ ఎ స్సై బొజ్జ మహేష్ తెలిపారు ఆయన తెలి పిన వివరాల ప్రకారం ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన గడ్డం ప్రియాంక ఎల్లారెడ్డి మునిసిపల్ పరి ధిలోని బాలాజీ నగర్ తాండకు చెందిన ర త్నవత్ నటరాజ్ లు 7 నెలల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు కొన్నాళ్ల పాటు వీ రి కాపురం సవ్యంగా సాగింది కొన్ని రోజుల నుండి ప్రియాంకకు అత్తింటి నుంచి అదన పు వరకట్న వేధింపులు మొదలయ్యాయి పెళ్లి సమయంలో ఎలాంటి కట్నం తేలేదని కట్నం తీసుకురావాలని బూతు మాటలతో తిడుతూ మానసికంగా వేధిస్తూ కట్నం తేని యెడల ఇంట్లోంచి వెళ్లిపోవాలనిఅత్తమామ లతో కలిసి భర్త ఒత్తిడి తేవడంతో ఆమె వే ధింపులు భరించలేక బుధవారం ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది ఆమేర కు భర్త నటరాజ్ అత్త జున్ను మామ హరి లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ట్లు ఎస్సై బొజ్జ మహేష్ తెలిపారు..

# హట్స్ కిచెన్ రెస్టారెంట్ ను ప్రారంభించిన మాజీ జడ్పి చైర్మన్ :కంచర్ల



భద్రాద్రి జిల్లా/ చుంచుపల్లి /ఆగస్టు.14/ అక్షరం న్యూస్‌బీచుంచుపల్లి మండలంలోని విద్యానగర్ బైపాస్ రోడ్ వద్ద హట్స్ కిచెన్ ను జడ్పి మాజీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు ప్రారంభించారు. ఈ రెస్టారెంట్ ప్రత్యేకత ఫ్యామిలీ తో విచ్చేసిన కుటుంబీకులకు వెజ్ నాన్ వెజ్ మరియు సి ఫుడ్, పుల్కా బట్టర్ నాన్ లాంటి రుచికరమైన వంటకాలు సరసమైన ధరలకు లభించనున్నాయని, కొత్తగూడెం ప్రజానీకం హట్స్ కిచెన్ కు విచ్చేసి రుచులను ఆస్వాదించి ఆనందాన్ని పొందగలరని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రా నాయకులు ఆళ్ల మురళి, ఐ ఎన్ టీ యు సి కేజీఎం వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్, టీ బి జి కె ఎస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసన వీరభద్రం, సకినాల సమ్మయ్య, బోయపాటి నాగేశ్వరావు, సియద్రి నాగేశ్వరావు, బూటుక రాజేశ్వర్ రావు, చిలక రాజయ్య,అంతోటి నాగేశ్వరావు, ప్రభాకర్, నవీన్, రమాకాంత్, బండి భాస్కర్, నర్సింహా, రాజేష్, ఎలక చందర్, వై. శ్రీనివాస్, రవి, హమీద్, రవీందర్ చంటి,చిలక హరీష్, చేతన్, జనార్దన్, శివ, శ్రీనివాస్, పోశం శ్రీనివాస్, రమేష్, జాడి ప్రసాద్ తదితరులు

## పోలీసు అధికారులు బాధ్యతగా విధులు నిర్వర్తించాలి



ముఖ్యమంత్రి పర్యటన భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఆగస్టు.14/ అక్షరం న్యూస్‌బీ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎవరు కేటాయించిన ప్రదేశాలలో వారు బాధ్యతగా విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా పూసుగూడెం వద్ద హెలిప్యాడ్, పంప్ హౌస్, డెలివరీ పాయింట్ మరియు ఇతర పరిసర ప్రాంతాలలో భద్రత ఏర్పాట్లను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ పరిశీలించారు. అనంతరం బందోబస్తు నిమిత్తం విధులకు హాజరవుతున్న పోలీస్ అధికారులతో సమావేశమయ్యి వారికి సూచనలను చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ పరితోష్ పంకజ్ , పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్, ఇల్లందు డిఎస్పి చంద్రభాను మరియు సీఐలు, ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## హేమచంద్రాపురం రోడ్డు మరమత్తులు పనులు త్వరలోనే ప్రారంభం

- **తక్షణమే రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టేందుకు సింగరేణి ఉన్నతాధికారులు హామీ**
- **సమస్యను ముందే గుర్తించి సింగరేణి సిఎండీ కి లేక అందించిన ఎమ్మెల్యే కూనంనేని**
- **సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా హామీతో ధర్నా విరమించిన శేషగిరినగర్ వాసులు**



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఆగస్టు.14/ అక్షరం న్యూస్: గుంటలు మాయంగా మారిన ఆర్సిఎమ్ చర్చి నుంచి హేమచంద్రపురం వరకు ఉన్న సింగరేణి బైపాస్ రోడ్డు మరమ్మత్తు పనులు త్వరలో ప్రారంభం అవుతాయని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా తెలిపారు. రోడ్డుపై నిరసన తెలుపుతున్న స్థానికులను కలుసుకొని మాట్లాడారు. సంబంధిత సింగరేణి సివిల్ విభాగం జిఎం తో ఫోన్లో మాట్లాడారు. రోడ్డు సమస్యను ముందే గుర్తించి రెండు వారాల క్రితమే శాసన సభ్యులు కూనంనేని సంబశివరావు హైద్రాబాదులో సిఎండి ని స్వయంగా కలిసి రోడ్డు సమస్యను వివరించడం తోపాటు లేక అందించారని తెలిపారు. కొద్ది రోజుల్లోనే పనులు ప్రారంభమై సమస్యకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. హామీతో స్థానికులు ఆందోళనను విరమించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, స్థానికులు కె.రత్నకుమారి, కిషన్, కన్న, ధర్మ, రమేష్, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ఎన్టిపిసి చేతక్ షో రూమ్ లో కొత్త ఎలక్ట్రికల్ స్కూటర్ ఆవిష్కరణ

జ్యోతి నగర్ ఆగస్టు 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ఎన్టిపిసి లోని చేతక్ షో రూమ్ లో కొత్త ఎలక్ట్రికల్ స్కూటర్ను రామగుండం మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంతోష్ రెడ్డి బుధవారం ఆవిష్కరించారు. చేతక్ కంపెనీ కొత్త ఎలక్ట్రికల్ స్కూటర్ను మార్కెట్లో విడుదల చేసింది. ఈ మేరకు చేత క్ షోరూం డీలర్ ఈ కొత్త ఎలక్ట్రికల్ స్కూటర్ ల అమ్మకాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ ఉల్లాల రవికుమార్ వినియోగదారులు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంతోష్ రెడ్డి మాట్లాడుతూ వాహన కాలుష్యం రోజు రోజుకు పెరుగుతూ ఉండడం వల్ల ఎలక్ట్రికల్ వాహనాలు వాడాల్సిన అవసరమే ఏర్పడిందని అన్నారు. రాబోయే కాలంలో అన్ని ఎలక్ట్రికల్ వాహనాలు రోడ్లపై తిరుగుతాయని చెప్పారు. దీంతో వాహన కాలుష్యం పూర్తిగా తగ్గిపోతుందని ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం కూడా అనేక రాయితీలు ఇస్తుందని చెప్పారు. కాదా డీలర్ బ్రాంచ్ మేనేజర్ రవికుమార్ మాట్లాడుతూ బుకింగ్ ప్రారంభమైందని షోరూమ్ కు వచ్చి వివరాలు కనుక్కోవాలని కోరారు.

# చిత్రోదయం

## ప్రభాస్ సినిమాలో నేను లేను

### అభిమానులకు షాకిచ్చిన మృణాల్ ఠాకూర్



వరుస విజయాలతో జోష్ మీదున్నారు ప్రభాస్. ఆయన హీరోగా హను రాఘవపూడి దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కనున్న విషయం తెలిసిందే. ఈ చిత్రంలో ప్రభాస్ సరసన 'సీతారామం' బ్యూటీ మృణాల్ నటించనున్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వినిపిస్తున్నాయి. తాజాగా వీటిపై ఆమె స్పందించారు. ప్రభాస్‌తో మృణాల్ ఉన్న ఫొటోను ఇన్‌స్టాలో ఓ నెటిజన్ పోస్ట్ చేశారు. 'ఇది హను రాఘవపూడి చిత్రం ఫస్ట్‌లుక్' అని ఆ ఫొటోకు క్యాప్షన్ పెట్టారు. ఈ పోస్ట్‌పై మృణాల్ స్పందించారు. 'మీ ఊహాగానాలకు ఫుల్‌స్టాప్ పెడుతున్నందుకు క్షమించండి. నేను ఈ ప్రాజెక్ట్‌లో లేను' అని కామెంట్ చేశారు. దీంతో రూమర్‌కు చెక్ పడింది. మరి ఇందులో ప్రభాస్ సరసన ఎవరు కనిపిస్తారో అనే చర్చ మరోసారి మొదలైంది. హను రాఘవపూడి దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా ఓ పీరియాడికల్ డ్రామాగా ఈ చిత్రం రానుంది. దీనికి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. పాన్ ఇండియా స్థాయిలో ఇది తెరకెక్కనుంది. తాజాగా దీనికి సంబంధించిన టైటిల్ కూడా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ చిత్రానికి 'ఫౌజీ' అనే పేరును పరిశీలిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన ఆగస్టు 17న రానున్నట్లు తెలుస్తోంది.

## ఎన్టీఆర్‌కు గాయాలంటూ..ప్రచారం

### క్షేమంగానే ఉన్నారంటూ స్పష్టీకరణ



ప్రముఖ హీరో ఎన్టీఆర్ కు తీవ్ర గాయాలయ్యాలంటూ బుధవారం ఉదయం వార్తలొచ్చాయి. దీనిపై నటుడి టీమ్ స్పందించి ఆ వార్తలను ఖండించింది. ఆయన సురక్షితంగా ఉన్నారని స్పష్టం చేసింది. 'జిమ్ చేస్తుండగా ఎన్టీఆర్ ఎడమ చేతికి రెండు రోజుల క్రితం స్వల్ప గాయమైంది. అయినప్పటికీ ఆయన 'దేవర' షూటింగ్‌లో మంగళవారం పాల్గొన్నారు. ప్రస్తుతం కోలుకుంటున్నారు. ఆయకు పెద్ద ప్రమాదం జరిగినట్టు వస్తున్న వార్తలు అవాస్తవం. దయచేసి ఆ ప్రచారాన్ని నమ్మకండి' అని విజ్ఞప్తి చేసింది. ఎన్టీఆర్ హీరోగా దర్శకుడు కొరటాల శివ తెరకెక్కిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'దేవర'. ఈ సినిమా షూటింగ్‌లోనే ప్రమాదం చోటుచేసుకుందని, నటుడికి గాయాలయ్యాయని ప్రచారం జరుగుతోంది. మరోవైపు, ఆయన రోడ్డు ప్రమాదానికి గురయ్యారని, ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారంటూ ప్రచారం జరగ్గా టీమ్ రియాక్ట్ అయింది.

## యశ్ టాక్సిస్ చిత్రంలో అక్షయ్ ఒబెరాయ్




యశ్ హీరోగా మలయాళ దర్శకురాలు గీతూమోహన్ దాస్ 'టాక్సిక్' తెరకెక్కిస్తున్న సినిమా షూటింగ్ ఇటీవలే ప్రారంభమైంది. ఇందులో బాలీవుడ్ నటుడు అక్షయ్ ఒబెరాయ్ భాగమయ్యారు. ఈ విషయాన్ని తెలుపుతూ అక్షయ్ పోస్ట్ పెట్టారు. ఆయన్ని టీమ్‌లోకి ఆహ్వానిస్తూ మూవీ యూనిట్ పంపిన లెటర్‌ను షేర్ చేశారు. 'మీలాంటి ప్రతిభావంతులైన నటులతో కలిసి పనిచేసేందుకు 'టాక్సిక్' టీమ్ ఆసక్తిగా ఉంది' అంటూ అక్షయ్‌ను ప్రాజెక్ట్‌లోకి ఆహ్వానించింది మూవీ యూనిట్. ఈ చిత్రం ప్రకటించిన తర్వాత ఇప్పటివరకు ఇందులోని నటీనటులు గురించి వెల్లడించలేదు. మొదటిసారి అక్షయ్ భాగమైనట్లు తెలుపుతూ పోస్ట్ చేయడంతో అభిమానులు సంబరపడుతున్నారు. ఈ ఏడాదిలో '÷టైర్'తో పలకరించిన అక్షయ్.. 'టాక్సిక్'తో కన్నడ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇవ్వనున్నారు. యశ్ నటిస్తోన్న 19వ చిత్రమిది. ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్.. అన్నది ఉపశీర్షిక. వచ్చే ఏడాది ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకురానుంది. 'కేజీఎఫ్' సిరీస్ విజయాల తర్వాత యశ్ నుంచి వస్తున్న సినిమా కావడంతో దీనిపై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

# డబుల్ ఇస్మార్ట్ కోసం రామ్ ఫీట్లు







థియేటర్లలో మాస్ ప్రేక్షకులను ఇంప్రెస్ చేయాలంటే హీరో ఏదో ఒక రిస్కీ ఫీట్ చేయాల్సిందే. మూవీ లవర్స్ కోసం అలాంటి రిస్క్ చేసే యాక్టర్లలో ఒకడు రామ్ పోతినేని. పూరీజగన్నాథ్ దర్శకత్వంలో రామ్ నటించిన చిత్రం డబుల్ ఇస్మార్ట్ (ఆనీబీశ్వి ÷ తాపజీసబి). బ్లాక్ బస్టర్ హిట్ ఇస్మార్ట్ శంకర్ సీక్వెల్ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ చిత్రంలో కావ్య థాపర్ హీరోయిన్‌గా నటిస్తోంది. డబుల్ ఇస్మార్ట్ ఆగస్టు 15న ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో భాగంగా పూరీ టీం ఏదో ఒక అప్‌డేట్‌తో అభిమానులు, సినీ జనాల్లో క్యూరియాసిటీ పెంచుతోంది. కాగా ఈ సినిమా కోసం బాలీ (ఇండోనేషియా)కి వెళ్లి తక్కువ టైంలో తప్పనిసరి పరిస్థితుల్లో 18 కిలోలు బరువు తగ్గానని చెప్పాడు రామ్. కాగా ఈ మూవీలో గన్స్, రౌడీలతో స్టైలిష్ యాక్షన్ పార్టు ఉండబోతున్నట్టు ఇప్పటివరకు వచ్చిన రషెస్ చెప్పకనే చెబుతున్నాయి. దీని కోసం రామ్ ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొన్నాడు. డబుల్ ఇస్మార్ట్ బీటీఎస్ స్టిల్స్ చూస్తే ఈ విషయం మీకే అర్థమవుతుంది. ఈ మూవీని నైజాంలో ప్రైమ్ షో ఫిలిమ్స్ విడుదల చేస్తుండగా.. తమిళనాడులో పాపులర్ ఫిలిం డిస్ట్రిబ్యూషన్ కంపెనీ శక్తి ఫిలిం ఫ్యాక్టరీ విడుదల చేస్తోంది. ఇప్పటికే ధిమాక్కిరికిరి డబుల్ ఇస్మార్ట్ టీజర్, ట్రైలర్ నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తూ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాయి. ఈ మూవీలో బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ విలన్‌గా నటిస్తున్నాడు. పూరీ కనెక్ట్స్ బ్యానర్ తెరకెక్కిస్తోన్న ఈ మూవీ ఆడియో హక్కులను పాపులర్ మ్యూజిక్ లేబుల్ ఆదిత్య మ్యూజిక్ సొంతం చేసుకుంది.

# స్నేహానికి ప్రాణమిచ్చే వ్యక్తి అల్లు అర్జున్

### ఆయ్' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో బన్నీ వాసు భావోద్వేగం



స్నేహితుడికి అవసరం ఉందంటే ఎలాంటి పరిస్థితుల్లోనైనా అల్లు అర్జున్ అండగా ఉంటారని నిర్మాత బన్నీ వాసు అన్నారు. 'ఆయ్' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో ఆయన మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యారు. అల్లు అర్జున్‌తో తనకున్న స్నేహాన్ని గుర్తుచేసుకున్నారు. 'నాకు కష్టం వచ్చిందంటే ఇద్దరు వ్యక్తులు ఎప్పుడూ మందుంటారు. వాళ్లలో ఒకరు మా అమ్మ అయితే.. రెండో వ్యక్తి నా స్నేహితుడు అల్లు అర్జున్. 'ఆయ్' సినిమా ప్రచారం సరిగ్గా జరగడంలేదని.. బన్నీని పోస్ట్ పెట్టమని అడగాలని మా టీమ్ వాళ్లు కోరారు. కానీ, నేను ఆయన్ను అడగలేదు. నేను సమాచారం ఇవ్వకుండానే ఆయనే తన ఎక్స్‌లో ఈ చిత్రం గురించి పోస్ట్ చేశారు. నాకు అవసరం ఉన్న ప్రతిసారి ఆయన ముందుండి నడిపిస్తారు. ఒక స్నేహితుడికి కష్టమొస్తే.. తనకు ఎలా సపోర్ట్ చేయాలని తెలిసిన ఏకైక వ్యక్తి నా దృష్టిలో అల్లు అర్జునే. 20 ఏళ్ల క్రితం నేను గీతా ఆర్ట్స్ నుంచి వెళ్లిపోవాల్సిన సంఘటన ఎదురైంది. ఆరోజు బన్నీ నాకు సపోర్ట్ చేయడం కోసం వాళ్ల నాన్నను కూడా ఎదిరించారు. అప్పుడు ఆయన సపోర్ట్ చేయకపోతే ఈరోజు నేను ఈ స్థానంలో ఉండేవాడిని కాదు. తన స్నేహితుల్లో ఎవరికి అవసరం వచ్చినా ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నా బన్నీ సపోర్ట్ చేస్తాడు. మంచి వ్యక్తి' అంటూ తమ స్నేహాన్ని గుర్తుచేసుకున్నారు. 'సినిమాలకు సంబంధించిన విషయాలను సినిమా వరకు మాత్రమే ఆలోచించగల హీరో ఎన్టీఆర్. 'ఆయ్' ట్రైలర్‌ను పిఠాపురంలో చేయాలని నాకు అనిపించినప్పుడు ఎన్టీఆర్‌కు ఈ సమాచారాన్ని అందించాం. నిర్మాతకు ఉపయోగ పడుతుందంటే మిగతా విషయాలేవీ పట్టించుకోవద్దు అని చెప్పారు. ఈ విషయంలో ఆయనకు కృతజ్ఞతలు చెప్పాలి. నేను మొదటి నుంచి పవన్ కల్యాణ్ అభిమానిని. ఈరోజు ఆయనతో పాటు పొలిటికల్ జర్నీలో ఉంటున్నానంటే నా అదృష్టమని చెప్పాలి' అంటూ బన్నీ వాసు భావోద్వేగానికి గురయ్యారు. ఎన్టీఆర్ బావ మరిది నార్నే నితిన్ హీరోగా తెరకెక్కిన చిత్రం 'ఆయ్' ... మేం ఫ్రెండ్సండి అనేది ఉపశీర్షిక. నయన్ సారిక హీరోయిన్. అంజి కె.మణిపుత్ర దర్శకత్వం వహించిన ఈ సినిమా ఈ నెల 15న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# ఎర్రకోట హామీలకు రెక్కలు రావాలి !



**హైదరాబాద్, ఆగస్టు 14** అక్షరం ప్రతినిధి

ఏటా స్వాతంత్ర్య దినోత్సవాన నేతలు గత స్మృతులను తలచుకుని....తమ ప్రభుత్వం బ్రహ్మాండంగా చేస్తున్నదని అందమైన మాటలు చెప్పడం చూస్తున్నాం. స్వాతంత్ర్య వేడుకల్లో ఆనాటి నేతలను స్మరించు కుంటున్నామే తప్ప వారి ఆశయాలను అమలు చేయడం లేదు. ఎర్రకోట వేదికగా ఏటా అందమైన అబద్దాల తో ప్రజలను వంచిస్తున్నారు. అందుకే దాదాపు 77 ఏళ్లు కావస్తున్నా సామాన్యుల జీవితాల్లో మార్పు గురించి మాత్రం ఆలోచించడం లేదు. తమ అధికారం నిలుపుకోవడమెలా అన్న కోణంలోనే పథకాలు, పందేరాలు సాగిస్తూ పాలన చేస్తున్నారు. అందుకే దేశం అధిక జనాభాకు తోడు అనేకానేక సమస్యలను మోయాల్సి వస్తోంది. ప్రజలు పన్నుల రూపంలో కడుతున్న డబ్బులతో నేతలు జల్సాలు చేస్తున్నారు. పేదవారి పేరు చెప్పి పథకాల పేరుతో పందేరాలు చేస్తున్నారు. ఇంతకుమించిన అభివృద్ధి జరగడం లేదు. పేదలు ఇంకా పేదలుగానే మగ్గుతున్నారు. పేదల పేరు చెప్పి ఇంకెన్నాళ్లు రాజకీయం చేస్తారన్నది చూడాలి. ప్రజలు గుడ్డిగా నమ్మిన నేతలు సైతం వారి గొంతు కోసేందుకు వెనకాడడం లేదు. అప్పులు చేసి దివాళా తీయిస్తున్నా..పరిష్కారం చూడడం లేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో గత పాలకులు కెసిఆర్, జగన్‌లు రాష్ట్రాలను దివాళా తీయించారు. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడితే ఓ కుటుంబం రాజభోగా లు అనుభవించింది. ఎపిలో జగన్ కుటుంబం రాజకీయ భోగాలు అనుభవించింది. రాష్ట్ర విభజన పాపం కారణంగా రెండు రాష్ట్రాలు అప్పుల్లో కూరుకుని పోయి ఒకటి రెండు కుటుంబాలు బాగుపడ్డాయి. పదేళ్లుగా కేంద్రంలో మోడీ, అతని అనుయాయులు రాజ్యాధికారం అనుభవిస్తున్నారు. కరోనా తరవాత ప్రజల ఆర్థిక స్థితిగతులు అధ్వాన్నంగా మారినా పట్టింపు లేదు. తిండిగింజలు కొనడం గగనంగా మారింది. పప్పులు, ఉప్పుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. చమురు ధరలు ప్రజల చమురు వదిలిస్తున్నాయి. వివిధ రూపాల్లో పన్నులు పేద, మధ్య తరగతి ప్రజల నడ్డి విరుస్తున్నాయి. సామాన్యులు ఇల్లు కట్టుకునే లేదా కొనుక్కునే పరిస్థితులు లేకుండా చేశారు. ఇన్సూరెన్స్ చేసుకుందామనుకున్నా జిఎస్టీ కొరడాలు ఝులిపిస్తున్నారు. ఇవన్నీ చర్చించడంలో విపక్షాలు విఫలం అవుతున్నాయి. డబ్బులు రాబట్టడమే లక్ష్యంగా కాబూలీవాలాను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తలపిస్తోంది. స్వాతంత్ర్యం వచ్చి వందేళ్ళు పూర్తయ్యే 2047 నాటికి మన దేశాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసి ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాల జాబితాలో చేరుస్తామని మోడీ ప్రభుత్వం చేస్తున్న ప్రకటనల్లో డొల్లతనం తప్ప మరోటి కాదు. గత పదేళ్లుగా చేసిన, చేస్తున్న నిర్వాకంతో ప్రజలు బతికి బట్ట కట్టడమే భారంగా మారుతోంది. వికసిత భారత్ పేరుతో ప్రజలను బురిడీ కొట్టించే ప్రయత్నాలు సాగుతున్నాయి. అభివృద్ధి చెందిన దేశం అంటే ప్రజలు తమంత తాముగా బతకగలగాలి. అందుకు అనువైన పరిస్థితులు కల్పించాలి. స్వయం ఉపాధి రంగాలు బలపడాలి. వ్యవసాయం బలోపేతం కావాలి. రైతులు ధీమాగా బతకగలగాలి. కానీ అలా జరగడం లేదు. దేశంలోని ప్రజల సగటు తలసరి ఆదాయాన్ని బట్టి అభివృద్ధి చెందిన, చెందుతున్న లేదా వెనుకబడిన దేశాలుగా అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు లెక్కగడుతాయి. 15 వేల కోట్లు ఖర్చు పెట్టి పెళ్ళి చేసిన అంబానీ ఆస్తి, కనీసం పెళ్ళి చేసే ఆర్థిక స్థోమత లేక దాతలు ఇచ్చే ఉచిత తాళి కోసం ఎదురుచూసే పేదవాని ఆస్తి కలిపి సగటు ఆదాయాన్ని లెక్కిస్తారు. అంబానీ ఆస్తి నుండి పేదవానికి నయా పైసా రాకపోయినా, సగటు లెక్కల్లో మాత్రం ఇద్దరి ఆస్తి సమానమౌతుంది. ఇదే ఇంతకాలం మనం చేస్తున్న జిమ్మిక్కు లెక్కలు. పేదవాడికి ఇంకా ఉచిత బియ్యం సరఫరా చేయడమంటేనే పేదలు పేదలుగానే ఉన్నారని అర్థం చేసుకోవాలి. ఇళ్లు కొనుక్కోలేక పోతున్నారంటేనే దేశం అభివృద్ది చెందడం లేదని అర్థం. మూడు కోట్ల ఇళ్లు కట్టిస్తామని మోడీ

చేసిన ప్రకటన దేశ దౌర్భాగ్య పరిస్తితులను సూచిస్తోంది. ఉపాధి కోసం విదేశాలకు వెళుతున్నారంటేనే దేశంలో అవకాశాలు లేవని అర్థం. జిఎస్టీపై పార్లమెంటులో ప్రస్తావన వస్తే చర్చించలేని పెద్దలు పేదల గురించి, దేశం పురోగతి గురించి ఆలోచిస్తారంటే ఎలా నమ్మడం. వీరి చేతుల్లో ఉన్న పనులనే చేయడం లేదు. జిఎస్టీ ట్యాక్సులను తగ్గించలేని వారు, ఉపాధి కల్పనకు ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోలేని వారు వ్యవసాయాన్ని అభివృద్ధి చేయాలనే ఆలోచన లేని వారు, నదీ జలాలలను సద్వినియోగం చేయాలనే పట్టుదల లేని వారు..దేశాన్ని అబివృద్ది చేస్తామంటే నమ్మగలమా? దేశం అభివృద్ధి చెందాలంటే మానవ వనరులను ఉపయోగించుకోవాలి. వ్యవసాయిక దేశంగా ఉన్న మన దేశంలోని భూములను వినియోగంలోకి తీసుకుని రావాలి. నీరు సముద్రం పాలు కాకుండా వాడుకోగలగాలి. వ్యవసాయాధారిత పరిశ్రమలను ప్రోత్సహించాలి. రాజకీయ నాయకుల జీతభత్యాలు తొలుత తగ్గించాలి. పెట్టుబడులు పెరగాలి. తయారీ, సేవలు, ఎగుమతుల తయారీ రంగాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. కొత్త సాంకేతిక పరిజ్ఞానం కోసం పరిశోధనలు చేయాలి. దేశ యువతకు ఉపాధి చూపించడానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. ఈ దిశగా మన ఆర్థిక విధానాలు వుండాలి. అప్పుడే తయారీ రంగంతో పాటు, మౌళిక రంగాలు అంటే రైల్వే, రోడ్లు, గృహ వసతి, నీటి పారుదల, విద్యుత్, విద్య, వైద్య రంగాలతో పాటు వ్యవసాయాభివృద్ధికి పెట్టుబడులుగా పెరుగుతాయి. ఈ రంగాల్లో పెట్టుబడి ఖర్చులు ఎక్కువ,ఆదాయం తక్కువ. కావున, ప్రైవేట్ పెట్టుబడులు రావు. ప్రభుత్వ మే ఈ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలి. కానీ 1991 తర్వాత అమలవుతున్న ప్రపంచీకరణ విధానాలు సరిగ్గా ఇందుకు విరుద్ధంగా వున్నాయి. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం, రైల్వే, రోడ్లు, విమానాశ్ర యాలు, ఓడరేవులు, బ్యాంకులు, ఇన్సూరెన్స్, టెలికం, విద్య, వైద్య రంగాలతో పాటు కీలకమైన వ్యవసా యాన్ని కార్పొరేట్ కంపెనీలకు అప్పగించే విధానాలను గత 25 సంవత్సరాలుగా పాలకులు అమలు చేస్తున్నారు. దీని ఫలితంగా దేశ ఆర్థిక పరిస్థితి దిగజారిపోయింది. మోడీ పాలనలో కేంద్ర ప్రభుత్వ అప్పు రూ.82 లక్షల కోట్లకు పెరిగింది. ఈ ఆర్థిక సంవత్సరానికి మరో రూ.12 లక్షల కోట్లు అప్పు చేయడానికి బడ్జెట్‌లో ప్రతిపాదనలు పెట్టారు. ఇలాంటి విధానాలు అవలంబించినంత కాలం దేశం వికసితం కాదు. అది సాధ్యంకాదు. ఇవన్నీ పాలకులకు తెలుసు. అందుకే అందమైన తీయటి మాటలతో ప్రజలను ఇంకా భ్రమల్లో ముంచుతున్నారు. ఏటా ఎర్రకోట సాక్షిగా అబద్దాలు చెబుతున్నారు. అభూత కల్పనలు సృష్టిస్తున్నారు. చిత్తశుద్దితో, నిజాయితీగా, దీక్షతో పనిచేస్తే భారత్ లాంటి దేశం అభివృద్ధికి ఓ ఐదు, పదేళ్ల సమయం చాలు. ఈ లక్ష్యం ఉన్న నేతలు వచ్చినప్పుడే దేశం పురోగమిస్తుంది. మాటల గారడీలు చేసేవారితో ఇది సాధ్యం కాదు.

# ఇంకెన్నాళ్లీ ఆర్థిక అసమానతలు

**వ్యవసాయరంగం పురోగమిస్తేనే అభివృద్ధి సాధ్యం**

**వ్యయసాయాధారిత పరిశ్రమల స్థాపన లక్ష్యం కావాలి**

న్యూఢిల్లీ,ఆగస్ట్14అక్షరం ప్రతినిధి

దేశంలో వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలను అభివృద్ధి చేయలేనంత కాలం ఈ దేశం ఆర్థికంగా పురోగమించదని నిపుణులు పదేపదే సూచిస్తున్నా..అందుకు అనుగుణంగా అడుగులు వేయడం లేదు. దేశ జనాభాకు అనుగుణంగా అవసరమైన పంటలను ప్రోత్సహించాలి. వ్యవసాయ దిగుబడులను తగ్గించి, ఎగుమతులను పెంచుకోవాలి. వ్యవసాయాధారిత పరిశ్రమలను ప్రోత్సహించాలన్న సూచనలు పెడచెవిన పెడుతున్నారు. నదుల అనుసంధానం జరగడం

లేదు. పూర్తి విద్యుత్ ఉత్పత్తి దిశగా పెట్టబడులు రావడం లేదు. మన దేశం అభివృద్ధి సాధించాలంటే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉండాలని గత ఫిబ్రవరి 27న మహారాష్ట్రలోని యవత్మాల్‌లో మోడీ ప్రకటించారు. అధికారంలోకి వచ్చిన కొత్తలో వ్యవసాయాన్ని అభివృద్ధి చేసి, రైతుల ఆదాయాన్ని రెండింత

లు చేస్తానన్న మోడీ హామీ పదేళ్లయినా అమలు కావడం లేదు. దేశ జనాభాలో 60 శాతం మందికి పైగా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. అయినా ఈ రంగాన్ని పైకి తీసుకుని రావడం, వ్యవసాయాధారిత పరిశ్రమలను ప్రోత్సహించడం జరగడం లేదు. పప్పుల ధరలు పెరుగుతున్నా, మనదేశంలో పప్పు పంటలను ప్రోత్సహించడం లేదు. నూనె ధరలు పెరుగుతున్నా, నూనెగింజల పంటలకు ప్రోత్సాహం దక్కడం లేదు. 2018-19 నాడు 7.8 శాతం అభివృద్ధితో వున్న వ్యవసాయరంగం 2024 మార్చి నాటికి 0.6 శాతానికి పడిపోయింది. వేగంగా దిగజారిపోతున్న వ్యవసాయ రంగాన్ని ఆదుకోవలసి వుంది. కానీ అలాంటి ప్రయత్నాలు జరగడం లేదు. అంతెందుకు ఇటీవల నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో ఎరువుల సబ్సిడీకి గత సంవత్సరం కంటే రూ.24,894 కోట్లు, ఆహార సబ్సిడీకి రూ.7,082 కోట్లు తగ్గించేశారు. రానున్న రోజుల్లో ఎరువులు, పురుగు మందుల ధరలు మరింతగా పెరుగుతాయి. పంటల పెట్టుబడి సహాయం పెంచకుండా, కనీస మద్దతు ధర, ఉచిత బీమా అమలు చేయకుండా వ్యవసాయ సంక్షోభాన్ని బిజెపి ప్రభుత్వం మరింత తీవ్రం చేస్తున్నది. ఆహార సబ్సిడీ తగ్గించడంతో పేదలకు అందుతున్న రేషన్ సరుకుల కోటా తగ్గిపోతుంది. ఆకలి కేకలు పెరుగుతాయి. వ్యవసాయ కూలీలకు, పేద రైతులకు కొంత ఊరటనిస్తున్న గ్రామీణ ఉపాధి హామీ పథకానికి ఈ బడ్జెట్‌లో కేటాయించిన రూ.86 వేల కోట్లలో, ఇప్పటికే చేసిన పనులకు చెల్లించాల్సిన బకాయిలు రూ.41,500 కోట్లు పోను, మిగిలింది కేవలం రూ. 44,500 కోట్లు. ఇంత తక్కువ డబ్బుతో కోట్ల మంది పేదలకు పనులు ఎలా కల్పిస్తారన్నది అర్థం కావడం లేదు. అన్నింటికి మించి ఉపాధి పనులను వ్యవసాయానికి అనుబంధించాలన్న డిమాండ్ పట్టించుకోవడం లేదు. దేశంలో వ్యవసాయ కూలీలు దొరకడం లేదు. పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు దక్కడం లేదు. అలాగే సామాన్యులకు తిండిగింజలు దొరకడం లేదు. అధిక ధరలతో సామాన్యులు ఉప్పులు, పప్పులు కొనుక్కోలేక పోతున్నారు. ఈ సమస్యలను పార్లమెంటు చర్చించదు. బయటా చర్చించం లేదు. దేశంలో నిరుద్యోగ తీవ్రత చాలా ఎక్కువగా వుంది. దేశంలో పని చేయగలిగిన శ్రామికుల సంఖ్య 64 శాతానికి పెరిగిందని, కేవలం 37 శాతం మందికి మాత్రమే పనులు దొరికాయని ఓ నివేదిక తెలిపింది. యువతకు ఉపాధి కల్పించడం దేశం ఎదుర్కొంటున్న అతి పెద్ద సవాల్‌గా మారింది. సాంకేతిక పరిజ్ఞానం, కృత్రిమ మేధ ప్రభావంతో నిరుద్యోగం మరింత తీవ్రం కానుంది. ఐటి సేవల రంగాలలో తక్కువ నైపుణ్యం ఉంటే చాలన్న రీతిలో సాగుతోంది. ఐటి కంపెనీలు కూడా ఉద్యోగులను ఉన్న పళంగా తీసేస్తున్నాయి. ఈ క్రమంలో వ్యవసాయానుబంధ రంగాలను బలోపేతం చేయడం మినహా మరో గత్యంతరం లేదు. అయినా ఇటువైపు పాలకులు దృష్టి సారించడం లేదు. ప్రధాని మోడీ చెబుతున్నట్లుగా 2047 నాటికి దేశం సమగ్రంగా అభివృద్ధి చెందాలంటే విద్యారంగం, వ్యవసాయరంగం కీలకమని నిపుణులు సూచిస్తున్నారు. అత్యధిక అక్షరాస్యత వున్న కేరళ తలసరి ఆదాయం దేశంలో మొదటి స్థానంలో వుంది. తర్వాత స్థానాల్లో తమిళనాడు, తెలంగాణ వున్నాయి. బీహార్ తలసరి ఆదాయం అతి తక్కువగా వుండడానికి అక్షరాస్యత కూడా ముఖ్య కారణమన్నారు. ఆరోగ్యం, సాంఘిక సంక్షేమం, గ్రామీణాభివృద్ధి రంగాలన్నింటికి నిధుల కేటాయింపులు తగ్గిపోతున్నాయి. మేక్ ఇన్ ఇండియా, మేడ్ ఇన్ ఇండియా నినాదాలను రాజకీయ ప్రచారం కోసం వాడుకుంటున్నారు. ప్రపంచీకరణ ఆర్థిక విధానాల వల్ల ప్రభుత్వ సేవలు కుదించుకుపోయాయి. పేద, మధ్య తరగతి వారికి వచ్చే అరకొర

ఆదాయం నుండి విద్య, వైద్యానికి చేసే ఖర్చులు పెరిగిపోయాయి. ఉపాధి అవకాశాలు తగ్గిపోవడంతో పాటు పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలు ప్రజల జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి.

ఆర్థిక అంతరాలను తగ్గించడానికి సంపన్నుల మీద పన్నులు వేయడానికి మోడీ ప్రభుత్వం సిద్ధంగా లేదు.

పేదరికం లేని సమాజం కోసం ప్రణాళికలు అమలు చేయడం లేదు. వ్యవసాయ రంగం నిర్లక్ష్యానికి గురి కావడంతో ఆహారభద్రత కూడా లేకుండా పోతున్నది. ఈ క్రమంలో వ్యవసాయాన్ని బలోపేతం చేస్తు తప్ప దేశం ఆర్థికంగా అభివృద్ధి సాధించలేదు.

# వరలక్ష్మీవ్రతం ఆచరణ..సకల సంపదల హేతువు





**హైదరాబాద్, ఆగస్టు 14** అక్షరం ప్రతినిధి

భారతీయ సంప్రదాయంలో వరలక్ష్మి వ్రతానికి చాలా ప్రాముఖ్యత ఉంది. ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో వరలక్ష్మి వ్రతం ఆచరించి లక్ష్మీదేవిని పూర్తి ఆచార వ్యవహారాలతో పూజిస్తారు. వరలక్ష్మీ వ్రతం శ్రావణ మాసంలో పౌర్ణమికి మందు వచ్చే శుక్రవారం రోజున ఆచరిస్తారు. మహిళలు ప్రత్యేకంగా ఈ వ్రతాన్ని ఆచరిస్తారు. తమ మాంగల్యం పటిష్టంగా ఉండాలి, అష్టయిష్వర్యాలు దక్కాలని కోరుకుంటూ లక్ష్మీదేవిని పూజిస్తారు. ఇలా శుక్రవారం రోజున లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు చేస్తారు. అలాగే ఆనందం, శాంతి ఉండాలంటూ ఉపవాసం పాటిస్తారు. దక్షిణ భారతదేశంలో ఈ పండుగను ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారు. మహిళలు తమ కుటుంబ జీవితం సంతోషంగా ఉండాలంటూ చేసే ఈ వరలక్ష్మి వ్రతం రోజున ఈ చర్యలను అనుసరించండి. వీటిని చేయడం వలన ఇంట్లో ఎప్పుడూ ఐశ్వయర్యం తాండవిస్తుందని నమ్మిక. పంచాంగం ప్రకారం శ్రావణ శుక్రవారం ఆగస్టు 16వ తేదీన వస్తోంది. ఈ రోజున వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరిస్తారు. ఐశ్వర్యానికి దేవత అయిన లక్ష్మీ దేవి పసుపు కొమ్ములను ఇష్టపడుతుందని నమ్ముతారు. అటువంటి పరిస్థితిలో వరలక్ష్మీ వ్రతం రోజున ఉదయం స్నానం చేసి లక్ష్మీ దేవిని పూజించి, లక్ష్మీ దేవి పాదాల వద్ద 11 పసుపు కొమ్ములను సమర్పిస్తారు. కలశం స్థాపించిపూజ నిర్వహిస్తారు. కొంత సమయం తరువాత గవ్వలను ఎర్రటి గుడ్డలో కట్టి, వాటిని అల్మారాలో లేదా భద్రంగా ఉంచండి. ఈ పరిహారాన్ని చేయడం వల్ల సంతోషం, ఐశ్వర్యం, సంపదలు పెరుగుతాయని నమ్ముతారు. ఎవరైనా జీవితంలో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లయితే వరలక్ష్మీ వ్రతం రోజున లక్ష్మీదేవిని పూజించండని సలహా ఇస్తారు. ఈ సమయంలో, జీవితంలో ఆనందం, శాంతి కోసం ప్రార్థించడం వల్ల ఆర్థిక సమస్యలు దూరమై ఆర్థికంగా లాభపడే అవకాశాలు ఉన్నాయని నమ్ముతారు.

అప్పుల బాధ నుంచి బయటపడేందుకు వరలక్ష్మీ వ్రతం రోజున తీసుకునే చర్యలు మేలు చేస్తాయి. ఈ రోజున లక్ష్మీదేవిని, విష్ణుమూర్తిని నియమ నిష్టలతో పూజించి, లక్ష్మీ దేవికి బియ్యం, బెల్లంతో చేసిన పాయసాన్ని నైవేద్యంగా పెడతారు. ఇలా పూజించడం ద్వారా సాధకుడు రుణ విముక్తి పొందుతాడని నమ్ముతారు. వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించి లక్ష్మీదేవిని పూజించడం ద్వారా సంతానం, ఐశ్వర్యం కోరిన కోరికలు నెరవేరుతాయని విశ్వాసం. వరలక్ష్మి ఉపవాసం ఉండాలంటే ఉదయాన్నే శుభ సమయంలో ఇంట్లో శ్రీ యంత్రాన్ని ప్రతిష్టించి పూజలో పాల్గొంటారు.వరలక్ష్మీ వ్రతం రోజున ముత్తయిదువులకు తాంబూలాలు ఇస్తారు. దీంతో ఆ ఇంట్లో ప్రజల కోరికలన్నీ నెరవేరి సుఖ సంతోషాలు నెలకొంటాయని విశ్వసిస్తారు.

# ఒకే యాప్ ద్వారా పౌరసేవలు

**ఐటి అధికారులకు సిఎం చంద్రబాబు సూచన**

అమరావతి,ఆగస్ట్14 అక్షరం ప్రతినిధి

రాష్ట్రంలో పౌరసేవలన్నీ ఒకే యాప్‌లో అందించేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఐటీ శాఖను ఆదేశించారు. పౌరులకు అవసరమైన వివిధ రకాల సేవలు ఒక యాప్ ద్వారా అందుబాటులోకి తెచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే టాటా సంస్థ ప్రత్యేక యాప్ రూపొందించి కొంత వరకూ మెరుగైన రీతిలో సేవలందిస్తోందని చెప్పారు. ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ, ఆర్టీజీఎస్‌లపై సచివాలయంలో సీఎం సమీక్ష నిర్వహించారు. రాష్ట్రాన్ని స్టార్టప్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు వీలుగా సమగ్ర నివేదిక రూపొందించాలని సూచనలు చేశారు. ప్రస్తుతం ఐటీ కంపెనీలు ద్వితీయశ్రేణి నగరాలకు విస్తరించేందుకు ఆసక్తి కనబరుస్తున్న దృష్ట్యా వాటిని రాష్ట్రానికి తెచ్చేలా ప్రయత్నాలు చేయాలన్నారు. విశాఖపట్నం ఐఐఎం, తిరుపతి ఐఐటి సహకారంతో దేశవ్యాప్తంగా ఉత్తమ విధానాలను అనుసరిస్తున్న స్టార్టప్‌లను గుర్తించి వాటిని రాష్ట్రానికి తీసుకువచ్చేలా ప్రయత్నించాలన్నారు. మరోవైపు ఇప్పటికే ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం.. ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసే ఆలోచనలో ఉందని, రిలయన్స్ సంస్థ కూడా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ డేటా సెంటర్లను ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తోందని సీఎం చంద్రబాబు వెల్లడించారు. రాష్ట్రంలో సైబర్ సెక్యూరిటీకి సంబంధించి ప్రత్యేక శాఖను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న అన్ని సీసీ కెమెరాలు పూర్తి స్థాయిలో పనిచేసేలా చూడాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఐటీ అభివృద్ధికి కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్టు మంత్రి నారా లోకేష్ సీఎంకు వివరించారు.

## గాండ్ల తిలకుల సంఘం కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 14 అక్షరం న్యూస్ :** పెద్దపల్లి పట్టణ కేంద్రంలో బుధవారం రోజున అఖిల గాండ్ల తిలకుల సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా నూతనంగా ఏర్పాటు చేసిన కార్యాలయ ప్రారంభోత్సవం జరుపుకుంది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు హాజరై కార్యాలయాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా అఖిల గాండ్ల తిలకుల సంఘం సభ్యులు ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావును శాలువాతో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు అఖిల గాండ్ల తిలకుల సంక్షేమ సంఘం సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లిలో రోడ్డు ప్రమాదం

**- దంపతులకు తీవ్ర గాయాలు**





**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 14 అక్షరం న్యూస్:** పెద్దపల్లి మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన లక్ష్మి రామచంద్రం పెద్దపల్లి రాజీవ్ర హదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో తీవ్ర గాయాల పాలయ్యారు. మండలంలోని బొంపల్లి గ్రామంలో జరిగిన ఒక ఫంక్షన్కు హాజరై వస్తున్న క్రమంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. స్వగ్రామం అయినటువంటి రంగాపూర్ వెళ్లే క్రమంలో బంధంపల్లి రాజీవ్ రహదారి పైన స్కూటీ నీ గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో ఇరువురికి తీవ్ర గాయాల పాలయ్యారు. ప్రమాదం లో గాయపడిన వారిని 108 లో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## కాందిశీకుల సమస్యల పరిష్కారానికి కృషి

**- అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్**



**పెద్దపల్లి ప్రతినిధి , ఆగస్టు-14 అక్షరం న్యూస్:** బర్మా , శ్రీలంక కాందిశీకుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో బర్మా , శ్రీలంక కాందిశీకుల సమస్యల పరిష్కారం పై రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ ఇందులో గత 30 సంవత్సరముల నుండి అంతర్గాం స్పిన్నింగ్ మిల్లు, వీవింగ్ మిల్లు మూత పడ్డాక వారి యొక్క సమస్యలు, వారికి రావాల్సిన బకాయిల గురించి చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఆర్. డి. ఓ. పెద్దపల్లి గంగయ్య , తహసీల్దార్ అంతర్గాం రమేష్, సహాయ సంచాలకులు చేనేత జౌళి శాఖ కరీంనగర్ ఎస్ చరణ్, డివిజనల్ పంచాయతీ అధికారి వేణుగోపాల్ , సహాయ సంచాలకులు చేనేత మరియు జౌళి శాఖ ఎస్.చరణ్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ హేమలత, చేనేత జోలి శాఖ అభివృద్ధి అధికారి సంతోష్ కుమార్ , ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ తానయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నస్తీపూర్‌లో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ...



**మెదక్, బ్యూరో, హత్నూర,ఆగస్టు, 14( అక్షరం న్యూస్ ):** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని నస్తీపూర్ గ్రామంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వరిగుంతం కృష్ణ ఆధ్వర్యంలో ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు 78 వ ఇండిపెండెన్స్ డే శుభాకాంక్షలు తెలుపుతూ విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు చేసి మాట్లాడుతూ విద్యార్థులకు టై బెల్టు కూడా తొందరలోనే అందజేస్తాను నా వంతు సహకారాన్ని గ్రామంలో ప్రజలకు ఏ సహకారాన్ని అయినా అందజేస్తాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోట ప్రవీణ్ పంచాయతీ సెక్రెటరీ ఉపాధ్యాయులు లోకానంద్ ఫీల్డ్ అసిస్టెంట్ సాయిలు వాలంటరీ టీచర్ లావణ్య ప్రైమరీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి సభ ఏర్పాట్లలో తల్లాడ తహశీల్దార్ రవికుమార్..



**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 14( అక్షరంన్యూస్):** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 15వ తేదీన వైరాలో రెండు లక్షల రైతుల రుణమాఫీ చేసే కార్యక్రమంలో భాగంగా వైరాలో నిర్వహించే ముఖ్యమంత్రి సభ ఏర్పాట్లలో తల్లాడ తాహశీల్దార్ రవికుమార్ బుధవారం విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయనకు కేటాయించిన ఏర్పాట్లను పనులను పర్యవేక్షిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉండే గ్రీన్ రూమ్ ఏర్పాట్లను ఆయన పరిశీలిస్తున్నారు. ఆయనతోపాటు జిల్లా టూరిజం అధికారి సుమన్ చక్రవర్తిలకు ఈ బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా వారు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.

# గ్రామ ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన

**మద్నూర్ / ఆగస్టు 14 (అక్షరం న్యూస్ - కామారెడ్డి ):** గ్రామ ప్రజలకు సౌకర్యాలు సదుపాయాలు కల్పించడనికి ఎమ్మెల్యే కాంతారావు శ్రీకారం చేపట్టారు. బుధవారం రోజున డో%శీ%గ్లీ మండలం ఏనుబురా గ్రామానికి మొరం కంకర రోడ్డు పనులకు భూమి పూజ నిర్వహించడం జరిగిందని గ్రామ సీనియర్ నాయకుడు యునుస్ పటేల్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కాంతారావు పాల్గొని మొరం రోడ్డు పనులు పూజలు నిర్వహించి ప్రారంభించడం జరిగింది. గ్రామ ప్రజలతో ఎమ్మెల్యే వారి యొక్క సమస్యలు, గ్రామ అభివృద్ధి సదుపాయాలు, సౌకర్యాలు గురించి గ్రామ ప్రజల ద్వారా తెలుసుకోవడం జరిగింది. ఎనబురా గ్రామం నుండి రాచన్న గుడి రోడ్డు వరకు గల బురదమయంగా ఉన్నటువంటి రహదారి కొరకు నిధులు మంజూరు చేసి తక్షణమే మొరం రోడ్డు పనులు ప్రారంభించడం జరిగింది. గ్రామస్థులు ఎమ్మెల్యే కాంతారావు కు ప్రత్యక ధన్యవాదములు తెలిపారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు యునుస్ పటేల్ మాట్లాడుతూ రాచన్న గుడి నుండి గ్రామ వరకు ఉన్నటువంటి రహదారి మంచి కొరకు ప్రజలకు సౌకర్యాలు సదుపాయాలు కల్పించడానికి ఎమ్మెల్యే కాంతారావు గ్రామస్థుల యొక్క విన్నపానికి తక్షణమే నిధులు మంజూరు చేసి రహదారి బాగు కోసం కృషి చేయడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో 10 సంవత్సరాలలో గ్రామ అభివృద్ధి లేక ప్రజలకు సౌకర్యాలు కల్పించకపోవడం తో గ్రామస్థులు అనేక ఇబ్బందులకు లోను కావడం



జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చినటువంటి హామీలను అమలు పర్చి రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర వ్యవసాయా రైతన్నలు పంటలు సాగు కొరకు చేసినటువంటి అప్పులను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం 2 లక్షల రూపాయలను ఒకే దపాలో మాఫీ చేసి రైతన్నలలో ఆనందోత్సవం లో నిమగ్నమయ్యే విధంగా కార్యక్రపాలను పూర్తి స్థాయి నిర్వహించడం జరిగిందని తెలిపారు. అప్పటి ముఖ్యమంత్రి చంద్రశేఖర్ కేవలం రైతుల యొక్క ఓట్ల కోసం లక్ష రూపాయలు మాఫీ చేస్తా అని ఇప్పటి వరకు రైతు రుణాలను మాఫీ చేయకుండా రైతులకు మోసం చేయడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతుల యొక్క 2 లక్షల రూపాయలు మాఫీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం యొక్క నిదర్శనం అని తెలిపారు. జుక్కల్ నియోజక వర్గంలో ఎమ్మెల్యే కాంతారావు ప్రజలకు నేను ఉన్న అని భరోసా కల్పించి గ్రామ అభివృద్ధుల కొరకు పనులు ప్రారంభించి శ్రీకారం చేపట్టడం జరిగిందని తెలిపారు ఎమ్మెల్యే కాంతారావు రావు విద్యా, వైద్యం, గ్రామ ప్రజలకు సదుపాయాలు, సౌకర్యాలు, గ్రామల అభివృద్ధి కోసం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఏనుబురా గ్రామస్థులు ఎమ్మెల్యే కాంతారావు మంజూరు చేసిన మొరం రోడ్డు పట్ల హర్షం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే కాంతారావు, యునుస్ పటేల్, సమీ పటేల్, ఇబ్రహీం పటేల్, యాసిన్ పటేల్, మాజీ ఎంపీపీ ప్రజ్ఞ కుమార్, మాజీ వైస్ ఎంపీపీ జైపాల్ రెడ్డి, చౌలవార్ హన్మాండ్లు, విట్టల్ గురూజీ, చాంద్ పటేల్, రైస్ ఖాన్, సురేష్ జూబ్రే , ధీన్ దయాల్, విలాస్ గైక్వాడ్, బాలు షిండే, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన భద్రత ఏర్పాట్ల పరిశీలన...









**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 14 (అక్షరంన్యూస్):** గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ శ్రీ రేవంత్‌రెడ్డి గారు ఖమ్మం జిల్లాలోని వైరా మండలంలో రుణమాఫీ రైతుసదస్సు కార్యక్రమంలో పాల్గొననున్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ భద్రత, బందోబస్తు ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గారితో కలసి పరిశీలించారు. వైరాలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ గ్రౌండ్, సభ వేదికను సందర్శించి భద్రత పరమైన ఏర్పాట్లను పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలలో పూర్తిస్థాయిలో నిఘా, పటిష్ట మైన బందోబస్తు ఏర్పాట్లకు అవసరమైన చర్యలపై పోలీస్ అధికారులు, సిబ్బందితో వైరాలోని ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో దిశానిర్దేశం చేశారు. ఎటువంటి సమస్యలు తలెత్తకుండా భద్రత చర్యలను తీసుకుంటున్నట్లు తెలిపారు. పలు ప్రాంతాల నుండి బహిరంగ సభకు వాహనాలకు, ప్రజలకు ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా, నగర పర్యటన సజావుగా సాగేలా 950 మంది పోలీస్ సిబ్బందితో కట్టుదిట్టమైన బందోబస్తు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సభ ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్, సభకు వచ్చే మార్గాలపై అధికారులతో పోలీస్ కమిషనర్ చర్చించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ నరేష్ కుమార్, అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు, ఏసీపీలు సిఐలు పాల్గొన్నారు.

# రైతన్నకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం...

**- బయ్యారం సొసైటీలో కోటి తొంబై తొమ్మిది లక్షల రుణమాఫీ**
**- ఎమ్మెల్యే కోరం, మంత్రి తుమ్మల చొరవతో పోడు రైతులకు తిరిగి రుణమాఫీ పొందే అవకాశం**
**- పోడు రైతులకు రుణమాఫీ ఇవ్వాలని సర్క్యులర్ జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం**
**- ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క పోడు రైతులు సద్వినియోగం చేసుకోవాలి**
**- సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి**

**మహబూబాబాద్ /గార్ల /ఆగస్టు 14/అక్షరం న్యూస్:** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు హామీ ఇచ్చిన ప్రకారం 2 లక్షల రైతు రుణమాఫీ రెండు దఫాలుగా మాఫీ చేశారని అన్నారు. అయితే బయ్యారం స్థానిక సహకార సంఘంలో దాదాపు 778 మంది రైతులకు ఒక కోటి తొంబై ఎనిమిది లక్షల నలభై రెండు వేల ఆరు వందల డెబ్బై ఏడు రూపాయలు రైతులకు రుణ మాఫీ కావడం జరిగిందని తెలియజేశారు. ఇదిలా ఉండగా ప్రభుత్వం జారీ చేసిన రుణమాఫీ 2024 పథకం సర్క్యులర్ ఏదైతే ఉందో ఆ నిబంధనల ప్రకారం డీసీసీబీ వారు మొదట పోడు భూముల మీద రుణ మాఫీ పొందిన పోడు రైతులకు తిరిగి రుణం మంజూరు చేసే అవకాశం కల్పించరాదని జిల్లాలో అన్ని సొసైటీలకు ఆదేశాలు జారీ చేశారు. ఇదే విషయంపై సంఘ చైర్మన్



మూల మధుకర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్యతో మాట్లాడుతూ బయ్యారం మండలం పూర్తిగా ఏజెన్సీ ప్రాంతం అయినందున ఈ ప్రాంతంలో ఎక్కువ మంది రైతులు పోడు భూములు సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని,వారిలో పోడు పట్టాలు కలిగి ఉండి రుణమాఫీ వచ్చిన పోడుదారులకు రుణ మాఫీ మొత్తాన్ని తిరిగే ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరాడంతో ఎమ్మెల్యే కోరం వెంటనే స్పందించి ఆ సమస్యపై సంబంధిత వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు తెలియపరచడంతో సానుకూలంగా స్పందించి ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మాట్లాడగా వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం పోడు భూమి పట్టాలున్న రైతులందరికీ ఎంత రుణ మాఫీ అయితే వచ్చిందో ఆ రుణమాఫీ ని పోడు రైతులకు వారి పాస్ పుస్తకాలను సంఘ ఆధీనంలో ఉంచుకొని పూర్తిస్థాయిలో పోడు రైతులకు రుణ సౌకర్యం కల్పించుటకు సర్క్యులర్ జారీ చేశారని తెలియజేశారు. ఈ అవకాశాన్ని పోడు రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే ఈ విషయాన్ని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మీయొక్క గ్రామాల్లో పోడుదారులందరికీ తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం డైరెక్టర్లు వేల్పుల శ్రీనివాస్, జులకంటి సీతారాం రెడ్డి, కాంగ్రెస్ నాయకులు రాసమల్ల నాగేశ్వరరావు, మండలంలోని వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# మోదీ పాలనలో మహిళల మాన..ప్రాణాలకు రక్షణ లేదు..

**- ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బుగ్గ వీటి సరళ**
**- మహిళా రక్షణ చట్టాలు కాగితాలకే పరిమితం**
**- ఐద్వా జిల్లా కార్యదర్శి ఎం జ్యోతి**
**- అట్టహాసంగా ప్రారంభమైన ఐద్వా భద్రాచలం పట్టణ 12వ మహాసభలు**

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఆగస్టు 13/ అక్షరం న్యూస్ :** నరేంద్ర మోడీ నేతృత్వంలోని ఎన్డీఏ పాలనలో దేశంలో మహిళల మానప్రాణాలకు రక్షణ లేకుండా పోతుందని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బుగ్గవిట్టి సరళ ఆరోపించారు. బుధవారం పట్టణంలోని చామర కామర్స్ భవనంలో మహిళా సంఘం జిల్లా కమిటీ సభ్యులు నాదెండ్ల లీలావతి జీవనజ్యోతి ల అధ్యక్షతన జరిగిన 12వ పట్టణ మహాసభకు ముఖ్య అతిథిగా బుగ్గ వీటి సరళ పాల్గొని మాట్లాడుతూ.. పశ్చిమ బెంగాల్లో అత్యంత పాసవికంగా మహిళా జూనియర్ డాక్టర్ పై అత్యాచారం చేసి హత్య చేసిన మోడీ నోరు విప్పటం లేదని విమర్శించారు. ప్రతిరోజు ఎక్కడో ఒకచోట మూడు నెలల పాప నుండి 60 ఏళ్ల ముసలమ్మల వరకు ఎక్కడో ఒకచోట అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు చిన్నారులపై అగత్యాలు జరుగుతున్న కేంద్ర ప్రభుత్వం స్పందించడం లేదని ఆరోపించారు. దేశ సంపాదన మొత్తం అదాని అంబానీ లకే దారపోస్తూ దేశంలో రోజురోజుకీ నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తున్నారని అన్నారు. మోదీ మూడోసారి అధికారం చేపట్టాక మైనార్టీ హక్కులపై మరింతగా దాడులు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఐక్య పోరాటాలు నిర్మించేందుకు ఐద్వాసిద్ధంగా ఉందని అందులో భాగంగానే




గ్రామస్థాయి నుండి ఆలిండియా స్థాయి వరకు మహాసభలు ప్రారంభిస్తున్నామని ఈ మహాసభలలో రానున్న రోజులలో మహిళా సమస్యల పరిష్కారానికి కావలసిన కార్యరూపాన్ని రూపొందిస్తున్నామని సరళ స్పష్టం చేశారు.

**మహిళా చట్టాలు కాగితాలకే పరిమితం..**

మహిళల రక్షణ కోసం రూపొందించిన చట్టాలు కేవలం కాగితాలకే పరిమితం అవుతున్నాయని మహిళా సంఘం జిల్లా కార్యదర్శి జ్యోతి ఆరోపించారు. రెండు తెలుగు రాష్ట్రాలలో ఏర్పడ్డ నూతన ప్రభుత్వాలు మహిళల రక్షణ కోసం ప్రత్యేక కార్యచరణ అంటూ ఏది రూపొందించలేదని ఆ ఫలితంగా రెండు రాష్ట్రాలలో కూడా మహిళలపై దాడులు రోజురోజుకీ అంతకంతకు పెరుగుతూనే ఉన్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశానికి అంటుతుంటే సంపాదన మాత్రం అంతకంతకు తగ్గిపోతుందని గృహినీలపై ఆర్థిక భారం అంతకంతకు పెరుగుతుందని అన్నారు. మహిళలకు విద్య ఉపాధి రాజకీయాలలో సమాన అవకాశాలు కల్పిస్తామని ప్రభుత్వాలు అధికారంలోకి చేపట్టాక హామీలు విస్మరిస్తున్నారని అన్నారు. అనేక మహిళా ఉద్యమాలకు కేంద్రమైన భద్రాచలం పట్టణ 12వ మహాసభ రెండు రోజులపాటు అట్టహాసంగా నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకోబోతున్నామని జ్యోతి తెలిపారు. ఈ మహాసభ కి సీనియర్ నాయకురాలు నాటిన లీలావతి సంఘం జెండాను ఆవిష్కరించగా మహిళా సంఘం పట్టణ కార్యదర్శి డి సీతాలక్ష్మి మూడు సంవత్సరాల కార్యక్రమాల నివేదికను

## స్వాతంత్ర్యం... ఎంతో మంది త్యాగ ఫలితమే

**- మాజీ ఎంపీ నామ**



**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 14 (అక్షరంన్యూస్):** భారతదేశానికి స్వాతంత్ర్యం ఎంతో మంది మహనీయుల త్యాగాల ఫలితమని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. బ్రిటిష్ పాలకుల చేతుల్లో బందీ అయిన మన దేశాన్ని విముక్తి చేయడానికి స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలు మరువలేనివని, బ్రిటిష్ సామ్రాజ్యాన్ని తరిమికొట్టడానికి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన ఆ పోరాట వీరులు, జాతీయ ఉద్యమ నాయకుల దేశభక్తి వల్లే మనకు స్వాతంత్ర్యం లభించిందని నామ పేర్కొన్నారు. తెల్లదొరల బానిసత్వపు సంకెళ్ల నుంచి యావత్తు భారతజాతికి స్వేచ్ఛను అందించిన ఈ శుభదినం మన అందరికీ గర్వకారణమని అన్నారు. కేసీఆర్ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం చేసిన పోరాటానికి నాటి స్వాతంత్ర్య పోరాటమే స్ఫూర్తి అని ఆయన అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను, బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాడి ప్రాణాలు కోల్పోయిన మహనీయుల ఆత్మబలిదానాలను స్మరించుకోవడం, వారి జీవిత గాథలను మనందరం ఆదర్శంగా తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని నామ తెలిపారు.

## 78వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు



శేరిలింగంపల్లి ఆగస్టు 14 అక్షరం ప్రతినిధి మియాపూర్ డివిజన్ బికే ఎన్క్లేవ్ అసోసియేషన్ అధ్యక్షులు జి. నరేందర్ రెడ్డి 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కాలనీవాసులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు మనకు అధికారిక జాతీయ గీతం లేదు. 1911వ సంవత్సరంలో రవీంద్రనాథ్ ఠాగూర్ స్వరపరిచిన 'భరోతో భాగ్యయో బిధాతా' పాటను 'జన గణ మణ'గా నామకరణం చేశారు. దీనిని భారత రాజ్యాంగ సభ 1950 జనవరి 24వ తేదీన జాతీయ గీతంగా ఆమోదించింది అని అసోసియేషన్ అధ్యక్షులు జి నరేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ క్యాంప్ ఆఫీస్ లో జాతీయ జెండాను లేఖను అందజేసిన తపాలా సిబ్బంది



**జ్యోతి నగర్ ఆగస్టు 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ క్యాంప్ ఆఫీస్ కి వెళ్లి ఇన్స్పెక్టర్ ఆఫ్ పోస్ట్ గోదావరిఖని శ్రీనాథ్ రెడ్డి, గోదావరిఖని పోస్టుమాస్టర్ వేణుగోపాల్ మరియు ఇతర తపాలా సిబ్బంది కలిసి జాతీయ జెండాను అందజేశారు. కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి శ్రీ గజేంద్ర సింగ్ షేకవత్ ఉత్తరాన్ని బట్వాడా చేయడం జరిగింది.

## 78వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్



**శేరిలింగంపల్లి ఆగస్టు 14 అక్షరం ప్రతినిధి:** మియాపూర్ డివిజన్ ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, కాలనీ అసోసియేషన్ సభ్యులకు, కాలనీ వాసులకు, నాయకులకు, మహిళా నాయకురాళ్లకు, కార్యకర్తలకు, పాత్రికేయ మిత్రులకు, తెలియచేయునది ఏమనగా 78 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 15-08-2024 గురువారం రోజున ఉదయం 08:30 గంటలకు మియాపూర్ డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొందురు. కావున మియాపూర్ డివిజన్ ప్రజలు, ప్రజాప్రతినిధులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు, నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరారు.

## చిన్న బోనాలలో హార్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించిన బిజెపి కౌన్సిలర్

**-పదవ వార్డులో ఆరువందల కుటుంబాలకు జాతీయ జెండాల పంపిణీ**
**-ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేసి దేశభక్తిని చాటుకోవాలి**
**-జాతీయ జెండా పండుగను దసరా దీపావళి పండగలాగా జరుపుకోవాలి**
**-బిజెపి కౌన్సిలర్ బొల్గం నాగరాజ్ గౌడ్**




**రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ ఆగస్టు 14 (అక్షరం న్యూస్):** సిరిసిల్ల పట్టణ పరిధిలోని 10వ వార్డు చిన్నబోనాలలో భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని స్థానిక పదవ వార్డు చిన్న బోనాల బిజెపి కౌన్సిలర్ బొల్గం నాగరాజు గౌడ్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజుగౌడ్ మాట్లాడుతూ నాటి ఎందరో మహానుభావుల అమరుల త్యాగఫలమే నేటి స్వాతంత్ర భారత దేశమని వారి అమరత్వాన్ని గుర్తు చేసుకుని స్మరించుకోవాలని అన్నారు. 15 ఆగస్టు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేసి దేశభక్తిని చాటుకోవాలని అన్నారు. చిన్న బోనాలలో ప్రతి ఇంటింటికి ఆరువందల కుటుంబాలకు జాతీయ జెండాలను పంపిణీ చేశామని అదేవిధంగా ఈ జాతీయజెండ పండుగను దీపావళీ, దసరా పండుగ లగా జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘ సభ్యులు, మరియు వార్డు యువకులు ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు.

## 78వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా



**శేరిలింగంపల్లి ఆగస్టు 14 అక్షరం ప్రతినిధి:** 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కొండాపూర్ డివిజన్ ప్రజలకు, శ్రీ రామ్ నగర్ కాలనీవాసులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది భరతమాత బిడ్డలు తమ ఆయువును త్యాగం చేసి, భరతమాతకు స్వేచ్ఛను అందించారు. ప్రతి ఏడాది ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించుకున్న ప్రతిసారీ ఆ త్యాగధనులను అందరం ఒకసారి గుర్తు చేసుకోవాల్సిందే అని కాంగ్రెస్ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా అన్నారు.

# సీతారామ ప్రాజెక్టు కేసీఆర్ మానసపుత్రిక ...

**- ఈ ప్రాజెక్టుకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదు...**
**- విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు ఫైర్...**
**- గోబెల్స్ ప్రచారంతో బీఆర్ఎస్‌ను దెబ్బకొట్టలేరు జిల్లాకు ముగ్గురు మంత్రులున్నా ఒరిగిందేమీ లేదని ఎద్దేవా.....**




**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 14( అక్షరంన్యూస్):** సీతారామ ప్రాజెక్టు ముమ్మాటికీ తెలంగాణ రాష్ట్ర ఉద్యమ రథసారధి, స్వరాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మానసపుత్రిక.. ఉమ్మడి ఖమ్మం జిల్లా సమగ్రాభివృద్ధికిగాను కేసీఆర్ స్వయంగా రూపకల్పన చేసి నిధులు కేటాయించి రూపొందించిన ఖమ్మం జిల్లా ప్రజల కలల ప్రాజెక్టు శ్రీ సీతారామ ఎత్తిపోతల పథకం, కానీ ఈ ప్రాజెక్టుకు ఎలాంటి నిధుల కేటాయింపులు ఇవ్వకుండా కేసీఆర్ నిర్మాణం చేసిన ప్రాజెక్టును తాము చేసినట్టుగా జిల్లాలోని ముగ్గురు మంత్రులు చెప్పుకుంటున్నారని బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ విమర్శించారు. బుధవారం ఖమ్మం బీఆర్ఎస్ భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు, మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషయ్య, తదితరులతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు పూర్తవుతున్నా ఒరగబెట్టిందేమీ లేదని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన సీతారామ ప్రాజెక్టును కాంగ్రెస్ పూర్తిచేసినట్టుగా చెప్పుకుంటూ బీఆర్ఎస్‌పై తప్పుడు పద్దతుల్లో గోబెల్స్ ప్రచారం చేస్తూ వారి తప్పును కప్పి పుచ్చుకుంటన్నారని తాతా మధుసూదన్ విమర్శించారు. గురువారం వైరాలో జరిగే సభలో పాల్గొంటున్న సీఎం రేవంత్‌రెడ్డి సీతారామ ప్రాజెక్టుపై వాస్తవాలను ప్రజలకు వివరించాలని తాతా మధుసూదన్ డిమాండ్ చేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావు తప్పు మాట్లాడినట్టుగా కాంగ్రెస్ మంత్రులు ప్రగల్భాలు పగుతున్నారనీ, ఆయన మాటల్లో తప్పేముందని ప్రశ్నించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటుగా మహబూబాబాద్ మరియు నల్లగొండ జిల్లాలకు సాగునీరు అందించేందుకు గాను సీతారామను డిజైన్ చేసిందెవరు..? బీఆర్ఎస్ ప్రభుత్వం కేటాయించిన నిధులెన్ని..? కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించిన నిధులెన్ని..? ప్రాజెక్టు నిర్మాణంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పాత్ర ఎంత..? కాంగ్రెస్ ప్రభుత్వం పాత్ర ఎంత..? బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిచేసిన కాలువలు ఎన్ని..? కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిచేసిన కాలువలు ఎన్ని, సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తున్న మూడు మోటార్లు బిగించింది బీఆర్ఎస్ ప్రభుత్వమా..? కాంగ్రెస్ ప్రభుత్వమా..? ఇలాంటి అనేక విషయాలపై సీఎం ఉమ్మడి జిల్లా ప్రజలకు సీతారామ ప్రజెక్టుపై వాస్తవాలు వెల్లడిచేయాల్సిన బాధ్యత ఉందని ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ సూటిగా ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని తాము చేసినట్టుగా చెప్పుకుంటూ ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని విమర్శించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8నెలలు పూర్తవుతున్నా.. ఇచ్చిన హామీలకు దిక్కులేదన్నారు. పక్క రాష్ట్రంలో పెంచిన రూ.4వేల పించన్‌ను పాత బకాయిలు కలిపి ఒకే సారి రూ.7వేల పించన్లు అందిస్తే తెలంగాణలో 8నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం పెంచిన పించన్లు అందించేందుకు తాత్సారం చేస్తూ బడుగులను నిలువునా మోసం చేశారని మండిపడ్డారు. రైతుబంధు, దళితబంధు, బీసీ బంధు, మైనారిటీ బంధు తదితర బృహత్తర పథకాలను అటకెక్కించారని తాతా మధు ఎద్దేవా చేశారు. ఒకే విడతలో రెండు లక్షల రుణమాఫీ అంటూ ఊదరగొడుతూ.. కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా నేటికీ 40శాతం మంది రైతులకు రుణమాఫీ కూడా అందలేదన్నారు. ఫీజు రీఎంబర్స్ మెంటుపై నోరెత్తడం లేదనీ, కేవలం బీఆర్ఎస్‌పై తప్పుడు ప్రచారాలు చేస్తూ కాలం వెళ్లదీస్తున్నారని ఎమ్మెల్సీ తాతా మధు ఆరోపించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు కెసిఆర్ సంకల్ప సిద్ధితో పూర్తిచేసిన కాళేశ్వరం ప్రాజెక్టు అనేక రిజర్వాయర్లకు సాగునీరు మరియు రాజధాని హైదరాబాదు నగరానికి మంచినీరు అందించే వరప్రదాయని అయినది. కాళేశ్వరం విఫల ప్రయోగం అని రాష్ట్ర ప్రజలను నమ్మించే ప్రయత్నం విఫలం కావడంతో ముఖం చాటేసిన రాష్ట్ర ప్రభుత్వం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి రాష్ట్రంలో 45లక్షల మెట్రిక్ టన్నుల ధాన్య ఉత్పత్తి ఉంటే, బీఆర్ఎస్ ప్రభుత్వం సాగునీటి రంగానికి ప్రాధాన్యం ఇచ్చి ధాన్యం దిగుబడిని మూడు కోట్ల మెట్రిక్ టన్నులు పెంచి యావత్ దేశంలోనే ధాన్యం ఉప్పత్తిలో తెలంగాణ నంబర్ వన్ స్థానాన్ని దక్కించుకుందని బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ గుర్తుచేశారు. కేసీఆర్ పాలన ఓ స్వర్ణయుగమని అన్నారు.

కరువు ప్రాంతం పాలేరులోని వివిధ మండలాల్లో పడావుపడిన బీడు భూములను సాగులోకి తెచ్చేందుకు గాను కేవలం తొమ్మిది నెలల్లోనే ప్రతిష్టాత్మకంగా భక్తరామదాసు ప్రాజెక్టును పూర్తిచేసి 70వేల ఎకరాలకుపైగా ఆయకట్టును స్థిరీకరించిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని స్పష్టం చేశారు.

**తప్పుడు ప్రచారంలో గోబెల్స్‌నే మించి పోయారు...జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు**

బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని తాము చేసిందని చెప్పుకుంటూ బీఆర్ఎస్‌పై తప్పుడు ప్రచారం చెయ్యడంలో కాంగ్రెస్ మంత్రులు, నాయకులు ఏకంగా గోబెల్స్‌నే మించిపోయారని జడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజు ఎద్దేవా చేశారు. సీతారామ ప్రాజెక్టు పూర్తిగా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే పూర్తయిందనీ, చివరి పనులు పూర్తిచేసి తామే సాధించినట్టు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. గడిచిన ఎనిమిది నెలలుగా బీఆర్ఎస్‌ను విమర్శించడమే తప్ప చేసిన అభివృద్ధి ఏమీ లేదని కమల్‌రాజు మండిపడ్డారు. ఒక పక్క ప్రజలు విషజ్వరాలతో హాస్పిటళ్లలో చేరుతున్నారనీ, బెడ్లు కాళీ లేక ఇబ్బందులు పడుతున్నారనీ, ఒక్క మంత్రి కూడా ప్రజల ఆరోగ్యంపై దృష్టిపెట్టడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషయ్య, బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఆర్జేసీ కృష్ణ, బెల్లం వేణు, ఉప్పల వెంకటరమణ, బిఆర్ఎస్ ఖమ్మం నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, జిల్లా మైనారిటీ అధ్యక్షులు తాజుద్దీన్, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పనులకు మోక్షం ఎప్పుడో..?






**- నిధులు మంజూరైన.. మొదలుకాని పనులు**
**- ఇబ్బందులు పడుతున్న తండావాసులు**

**హనుమకొండ/భీమదేవరపల్లి/ఆగస్టు 14(అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం రత్నగిరి గ్రామ పంచాయతీ పరిధిలోని పెద్ద తండాకు రోడ్డు సౌకర్యం లేక తండావాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితులు నెలకొన్నాయి. అసలే వర్షాకాలం కావడంతో మట్టి రోడ్డు పూర్తిగా ధ్వంసమై రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడడంతో, తండావాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి వేళల్లో మట్టి రోడ్డుపై వెళ్లాలంటే నరకప్రాయంగా ఉందని తండావాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో గిరిజన సంక్షేమ శాఖ గ్రామాల నుండి మారుమూల గిరిజన తండాలను కలిపే రోడ్లకు నిధులు మంజూరు చేశారు. అందులో భాగంగా రత్నగిరి గ్రామం నుండి పెద్ద తండా వరకు రూ.1 కోటి 23 లక్షల అంచనా తో రోడ్డు నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేశారు. 2023 సెప్టెంబర్ నెలలో రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయగా, నేటికీ పనులు మొదలు పెట్టలేదని తండావాసులు వాపోతున్నారు. రత్నగిరి గ్రామం నుండి పెద్ద తండా వరకు 1.20 కిలోమీటర్లు మంజూరైన రహదారి నిర్మాణం కోసం మంజూరు చేసిన బీడీ రోడ్డు పనులను అధికారులు త్వరగా ప్రారంభించాలని తండావాసులు కోరుతున్నారు. రోడ్డు నిర్మాణ పనుల ఆలస్యంపై రోడ్ల భవనాల శాఖ అధికారి సురేందర్ రెడ్డిని వివరణ కోరగా టెండర్ ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. మట్టి రోడ్డు పక్కన పంట పొలాలు ఉన్నాయని, రైతులు అభ్యంతరం తెలపకపోతే రోడ్డు నిర్మాణ పనులు ఇప్పటికిప్పుడు ప్రారంభిస్తామని చెప్పారు.

### రోడ్డుపనులు త్వరగా ప్రారంభించాలి



మా తండాకు రోడ్డు కోసం సంవత్సరం క్రితం నిధులు మంజూరైన అధికారులు పనులు మొదలు పెట్టడం లేదు. రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్నాము. అయినా అధికారులు పట్టించుకోవడం లేదు. రోడ్డు పనులను వెంటనే ప్రారంభించి, రోడ్డు నిర్మాణం చేపట్టాలి.

– బానోతు దేవ్ సింగ్ నాయక్, పెద్ద తండా వాసి

# బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఆర్జీ వన్ జిఎం కార్యాలయం ముందు ధర్నా

**-జనరల్ మేనేజర్ కు వినతిపత్రం సమర్పణ**

**జ్యోతి నగర్ ఆగస్టు 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం గోదావరిఖనిలోని ఆర్జీ వన్ జనరల్ మేనేజర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. బొగ్గు బ్లాకుల వేలం పేరుతో సింగరేణి తో పెట్టుకుంటే పుట్టగతులుండవని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు హెచ్ఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి రియాజ్ అహ్మద్, ఐఎఫ్టియు సాలిగామ మల్లేష్, టిఎస్యు కామెర గట్టయ్య, ఏఐఎఫ్టియు, జి రాములు, ఐఎఫ్టియు ఈ రాజేందర్, టిఎన్టియుసి ఏడుకొండలు హెచ్చరించారు. సింగరేణి పట్ల బూర్జువా పార్టీల ద్వంద వైఖరినీ వారు ఎండగట్టారు. తెలంగాణలో కేంద్రానికి 8 పార్లమెంట్ సీట్లు, రాష్ట్ర ప్రభుత్వానికి ఎనిమిది పార్లమెంటు సీట్లు ఇస్తే కృతజ్ఞతతో ఉండవలసింది పోయి , తెలంగాణ కొంగుబంగారమైన సింగరేణినీ అంతం చేయడానికి కంకణం కట్టుకున్నారని వారు మండిపడ్డారు. ఇప్పటికైనా కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి బాధ్యత తీసుకొని సింగరేణి పరిరక్షణకు సహకరించాలని వారూ కోరారు. సింగరేణి ప్రైవేటుపరం కాదని ఒకవైపు ప్రకటనలు ఇస్తూనే మరోవైపు బ్లాగులను బడా కార్పొరేట్ సంస్థలకు అప్పగించడానికి వేగిరంగ పావులు కదుపుతున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణి పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం సైతం చిత్తశుద్ధితో కూడిన పోరాట పటిమను ప్రదర్శించాలని వారు కోరారు. లేని యెడల భవిష్యత్తులో సింగరేణి కార్మిక వర్గం చేపట్టబోయే ఆందోళన కార్యక్రమాలకు పూర్తి బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే వహించాల్సి ఉంటుందని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ నుండి ఎండి ఖయ్యూం, కొమరయ్య, రామచందర్, ఐఎఫ్టియు ఈ నరేష్,ఎం దుర్గయ్య, ఎడ్ల రవికుమార్, తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం నీరటి రాజన్న, దేవి సత్యం, కుమారస్వామి, ఇఫ్టు (%ంజ%) నుండి ఈ రామకృష్ణ, గుండేటి మల్లేష్, ఏ ఐ ఎఫ్ టి య నుండి పోచమల్లు,రాజమల్లు,రత్న కుమార్. తో పాటు తదితరులు పాల్గొన్నారు.






Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609